RNI NO.TELTEL/2010/33275

https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

15 ANNIVERSARY

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

శనివారం | 22-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 324 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తల

# దమ్ము చూపండి

### నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి నిలిచిన వీరులు

ప్రాణాలను లెక్కచేయని దేశభక్తులు
ఎమ్మెల్సీ ఎన్నికల్లో అదే స్ఫూర్తితో పనిచేయాలి
తెలంగాణలో అధికారంలోకి వస్తాం
-కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

పెద్దపల్లి,ఫిబ్రవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వేలన్నీ బీజేపీ బలపర్చిన అభ్యర్థుల విజయాన్ని స్పష్టం చేశాయని,మూడు ఎమ్మెల్సీ స్థానాలని కైవసం చేసుకోవడం ఖాయమని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు.ఫిబ్రవరి 27న జరగబోయే ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా తమ పౌరుషాన్ని,దమ్ము చూపాలని ఆయన పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని సంజయ్ పునరుద్ఘాటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని

తరువాయి 2వ పేజీలో...

# మాది పేదల ప్రభుత్వం

## ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు కనిపించడం లేదా?

### స్థానిక ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లున్న గ్రామాల్లో మేం పోటీ చేస్తాం
### మీరు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించిన గ్రామాల్లోనే పోటీ చేస్తారా?
### నారాయణపేట జిల్లాలో ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం రేవంత్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21 (ప్రజాకలం ప్రతినిధి):**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన నిర్వాకం వల్లే ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణకు పంచాయితీ వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తిచేసి ఉంటే ప్రస్తుతం చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదన్నారు. నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే... నిధులు కేసీఆర్ తీసుకుపోయి పాలమూరుకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో జూరాల నుంచి రూ.16 వేల కోట్లతో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును మంజూరు చేసి రూ.35 వేల కోట్లకు టెండర్లు పిలిస్తే.. ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో శ్రీశైలం నుంచి తీసుకున్నారని, ఇప్పుడు అదే పాలమూరుకు శాపంగా మారిందని తెలిపారు. రూ.35 వేల కోట్ల ప్రాజెక్టును రూ.55 వేల కోట్లకు పెంచారని అన్నారు. పాలమూరుకు కేసీఆర్‌ను ఎంపీ చేయడం, గత ఎన్నికల్లో పాలమూరులో 13 సీట్లు గెలిపించడమే తాము చేసిన పాపమా? అని ప్రశ్నించారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, మెడికల్, పారా మెడికల్, నర్సింగ్ కాలేజీలకు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి సభలో సీఎం మాట్లాడుతూ.. పదేళ్లు అధికారంలో ఉండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలై, పార్లమెంట్ ఎన్నికల్లో



డిపాజిట్లు కోల్పోయి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు లేని దిక్కుమాలిన పార్టీని నడుపుతున్న కేసీఆర్ కళ్లకు పసిరికలు వచ్చాయని విమర్శించారు. అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 12 నెలల్లోనే చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## రెండో ఫోన్‌ట్యాపింగ్ కేసుపై

# ముందుగానే విచారణ

### మార్చి 3 బదులు ఈ నెల 27నే వాదనలు..
### హైకోర్టు నిర్ణయం
### దర్యాప్తుపై స్టే ఎత్తివేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 21: మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రధాన నిందితుడిగా ఉన్న చక్రధర్ గౌడ్ ఫోన్‌ట్యాపింగ్ (రెండో ఫోన్‌ట్యాపింగ్ కేసు) కేసు విచారణ ముందుకు జరిగింది. మార్చి మూడో తేదీ బదులు ఈ నెల 27వ తేదీనే వాదనలు జరగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం హైకోర్టు నిర్ణయం తీసుకొంది. పంజాగుట్ట పోలీసస్టేషన్‌లో నమోదైన ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు నిలిపేయాలంటూ ఈనెల 19న ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వం చేసిన దరఖాస్తు జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదిస్తూ..ఈనెల 27న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా అందుబాటులో ఉంటారని, ఆ రోజున పూర్తిస్థాయి వాదనలు వినిపిస్తామని చెప్పారు. దాంతో ధర్మాసనం విచారణ తేదీని 27కు మార్చింది.

**కేటీఆర్ క్వాష్ పిటిషన్లపై నోటీసులు**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కాంట్రాక్టర్ల నుంచి రూ. 2500 కోట్లు వసూలు చేసి ఢిల్లీ కాంగ్రెసకు కప్పం కట్టారని, ఎన్నికల తర్వాత బీజేపీలో చేరిపోతారన్న వ్యాఖ్యలపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం.. పోలీసులు, ఫిర్యాదుదారుకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణ మార్చి 18కి వాయిదాపడింది. మరోవైపు ఎన్నికల సందర్భంగా నమోదైన ఓ ఎన్నికల కేసును కొట్టేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో సైతం వివరణ ఇవ్వాలని హైకోర్టు పోలీసులకు నోటీసులు జారీచేసింది.

# అప్పులకుప్పగా తెలంగాణ

### కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి




మెదక్ ఫిబ్రవరి 21(ప్రజాకలం ప్రతినిధి)ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మెదక్ పట్టణంలో నిర్వహించిన ఓటర్ల సమావేశంలో కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి , మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు , టీచర్స్ ఎంఎల్సీ అభ్యర్థి కొమరయ్యలు కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని, రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమబాటలో పయనిస్తామన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కులాల జాబితాను సవరించేది

# పార్లమెంటే..

### - హైకోర్టును ఆశ్రయించినా నిరుపయోగమే
### - ఈ విషయమై పార్లమెంట్‌నే ఆశ్రయించండి:సుప్రీం కోర్టు
### - ఆరె కటికలను ఎస్సీ జాబితాలో చేర్చాలన్న పిటిషన్‌పై వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : దేశవ్యాప్తంగా ఆరె కటిక (ఖాతిక్) కులస్తులను షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) జాబితాలో చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ సందర్భంగా మణిపూర్‌లో అల్లర్ల అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానం గుర్తు చేసింది. కులాల జాబితాలో సవరణలు చేసే అధికారం పార్లమెంట్‌కు ఉంటుందని, ఈ విషయమై పార్లమెంట్‌నే ఆశ్రయించాలని సూచించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక (ఖాతిక్) కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ తెలంగాణ ఆరె కటిక సంఘం జనవరి 8న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్ శుక్రవారం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది రహీమ్, రాజు సోంకర్ వాదనలు వినిపిచేందుకు సిద్ధమవుతుండగా.. ఈ పిటిషన్ విచారణకు ఎలా సమర్థనీయం? అని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు



కదా? అక్కడ మైతేయి కులానికి సంబంధించిన కేసులో హైకోర్టు నిర్ణయం తర్వాత ఎన్ని అల్లర్లు జరిగాయో చూశారు కదా? అని వ్యాఖ్యానించారు. ఈ రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని, హైకోర్టుకు వెళ్లడానికి అవకాశం కల్పించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరగా... దానికి ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. కులాల జాబితాను సవరించడం, కొత్త చట్టాలను రూపొందించడం పార్లమెంట్ మాత్రమే చేయగలదని, వెంటనే పార్లమెంట్‌ను ఆశ్రయించాలని సూచించింది. చివరకు పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్టు రహీమ్ తెలపగా.. ధర్మాసనం అంగీకరించింది.



## రూ.3 వేల కోట్లతో..
## ఎస్సీ, ఎస్టీలకు
## స్వయం ఉపాధి పథకాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ యువతకు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ.3 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలను అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల బడ్జెట్ ముందస్తు సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను భట్టి సమీక్షించారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలకు ఎన్ని నిధులైనా వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేయలేదన్నారు. ఈ దృష్ట్యా కాంగ్రెస్ సర్కారు హయాంలో ఈ పథకాలను తేవాల్సి ఉందని.. వాటికి సంబంధించిన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు.

తరువాయి 2వ పేజీలో...

# పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు

### - కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమంటూ సీఎంకు హరీశ్ కౌంటర్

హైదరాబాద్/సిద్దిపేట, ఫిబ్రవరి 21: పాలమూరు ప్రగతిపై సీఎం రేవంత్‌రెడ్డి తనకు అలవాటైన పైశాచిక భాషలో పచ్చి అబద్ధాలాడారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఆయనకు నీటి విలువ, నోటి విలువ తెలియదని.. తెలిసిందల్లా అవినీతి నోట్ల విలువేనని ఆరోపించారు. దవడలు పగల గొట్టాల్సి వస్తే అన్నింటా దగా చేసి ఏపీ కృష్ణా జలాల దోపిడీని నిలువరించలేకపోతున్న మీ దవడనే పగలగొట్టాల్సి ఉంటుందని సీఎంనుద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'అరుపులు, పెడబొబ్బలతో రాష్ట్ర సాగు, తాగు నీటి కష్టాలు తీర్చలేవ్.. నిందలు వేయడం మాని నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకోవాలని హెచ్చరించా.. పాలమూరులో ఒక్క ఎకరానికి నీళ్లివ్వని అర్భకుడివి.. నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా..? ఆయన్ను విమర్శిస్తే సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. ఉత్త వాగుడే తప్ప ఒక్కవాగు, చెక్‌డ్యాంపై ఒక్క ఇటుక పెట్టని వదరుబోతువు నువ్వు' అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నోరుంది కదా అని అడ్డగోలుగా మాట్లాడొద్దని.. బాధ్యతగల ముఖ్యమంత్రివనే విషయం మరచిపోవద్దన్నారు. పాలమూరును ఎడారిగా మార్చిన తెలుగుదేశం, కాంగ్రెసలతో అనునిత్యం అంటకాగి ఆ జిల్లాకు



తీరని ద్రోహం చేసింది రేవంతేనని శుక్రవారం ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. 'నీ దరిద్రపు కాంగ్రెస్ రాకుంటే పాలమూరు ఎత్తిపోతల పూర్తిచేసి నారాయణపేట కొడంగల్ రైతుల కాళ్లు కడిగేవాళ్లం.. నిన్ను ఎన్నుకున్న ఖర్మానికి పాలమూరు ప్రజలకు నీటి కటకట మొదలైందని గుర్తుంచుకో' అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనపై చర్చకు సిద్ధమా అంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. 'నీ పనికిమాలిన 14 నెలల పాలనపై చర్చకు నేను సిద్ధం. నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా.. ఏ రోజు ఎక్కడికి రావాలో.. చెప్పు.. నీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో పాటు అన్నింటిపై చర్చిస్తా' అంటూ హరీశ్ కౌంటర్ ఇచ్చారు.

## అవసరానికి తగిన విధంగా
# ఎరువుల సరఫరా

### - రైతులెవరూ ఆందోళన చెందొద్దు: తుమ్మల



హైదరాబాద్, ఫిబ్రవరి 21 : రాష్ట్రంలో రైతుల అవసరానికి తగిన విధంగానే ఎరువుల సరఫరా ఉందని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం సచివాలయంలో యాసంగి సీజన్ ఎరువుల లభ్యత, సరఫరాపై శాఖ డైరక్టర్ బి.గోపితో చర్చించారు. గడిచిన ఐదేండ్లలో 2022–23 యాసింగి సీజన్‌లో 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉందని, దానిని ప్రామాణికంగా తీసుకుని ఈ సీజన్‌లో అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేసినట్టు మంత్రికి ఈ సందర్భంగా డైరక్టర్ తెలిపారు. గతేడాది అక్టోబరు 1 నుంచి ఇప్పటివరకు కేంద్రం నుంచి 6.73లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయిందని వివరించారు. ఈ ఫిబ్రవరి నెలలోనే 45వేల మెట్రిక్ టన్నులు తక్కువగా వచ్చిందన్నారు. అయినప్పటికీ ఎరువులను జాగ్రత్తగా సరఫరా చేస్తున్నామని వివరించారు.

# మాది పేదల ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ.21 వేల కోట్ల రుణమాఫీ.. ఇవన్నీ కనిపించడం లేదన్నారు.

**ఆ గ్రామాల్లో పోటీ చేసే దమ్ముందా?**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే కాంగ్రెస్ అభ్యర్థులను పోటీలో ఉంచుతుందని, దమ్ముంటే బీఆర్ఎస్ కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే అభ్యర్థులను పోటీలో నిలపాలని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని తెలిపారు. కానీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి డబుల్ బెడ్‌రూంల పేరుతో ఆశ చూపి మోసం చేసిందని, ఇందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేసుకున్నామని, ఏటా ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు అందజేస్తామని చెప్పారు. అవసరమైతే నియోజకవర్గానికి 5వేల ఇళ్లు కేటాయిస్తామన్నారు. అభివృద్ధిపై చెబుతామంటే అసెంబ్లీకి రాని కేసీఆర్.. గట్టిగా కొడతానంటున్నారని, కానీ.. కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోవని సీఎం రేవంత్ హెచ్చరించారు. 'గట్టిగా కొట్టాలంటే ఫుల్ లేదా హాఫ్ కొట్టాలి' అని వ్యాఖ్యానించారు. ఫామ్‌హౌసలలో డ్రగ్స్ పార్టీలు నడుపుతున్న కేటీఆర్‌ను, ఢిల్లీలో లిక్కర్ దందా చేసి తెలంగాణ పరువు తీసిన కవితను, కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డ హరీశ్‌రావును గట్టిగా కొట్టాలని, అప్పుడైనా వారికి బుద్ధి వస్తుందని అన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణానది ప్రవహిస్తున్నా ఇక్కడి ప్రజలకు కష్టాలు, వలసలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు ఆశీర్వదిస్తే పదేళ్లు సీఎంగా ఉండి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని విమర్శించారు. 70 ఏళ్ల తర్వాత ఈ ప్రాంత వ్యక్తిగా తనకు సీఎం పదవి వస్తే.. చేసే ప్రతి పనికీ కేసీఆర్ అడ్డుపడుతూ పాలమూరుపై పగబట్టారని ఆరోపించారు. పరిశ్రమలు రాకుండా, ప్రాజెక్టులు కట్టకుండా అడ్డుపుల్లలు వేస్తున్నారన్నారు.

**అప్పుడు తండ్రికి, తర్వాత కొడుక్కి సహకారం..**

ఆనాడు వైఎస్ఆర్ ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడును 4వేల క్యూసెక్కుల నుంచి 40 వేల క్యూసెక్కులకు పెంచుతుంటే హరీశ్‌రావు మంత్రిగా ఉండి రాజశేఖర్‌రెడ్డికి ఊడిగం చేశారని, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించడానికి కేసీఆర్ అనుమతించారని ఆరోపించారు. తర్వాత ఆయన కొడుకు జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అధికారిక ప్రగతి భవన్‌కు పిలిచి రాయలసీమ లిఫ్టునకు పథకం రచించింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు హారతి పట్టించి, ముచ్చుమర్రి నిర్మిస్తే ఒక్కరోజు అడ్డుకోకుండా వీరతిలకం దిద్ది పంచభక్షాలు పెట్టింది కేసీఆర్ అని ధ్వజమెత్తారు. తొందర్లోనే రాయలసీమ లిఫ్టు పూర్తయితే రోజుకు 10 టీఎంసీల చొప్పున నెలరోజుల్లోనే 300 టీఎంసీలు తరలించుకుపోయేందుకు పునాదులు వేసింది కేసీఆరేనన్నారు. దీనివల్ల పాలమూరు ఎడారిగా మారిందని, ఇక్కడి ప్రాజెక్టులను పడావు పెట్టి అన్యాయం చేశారని మండిపడ్డారు. లగచర్లలో పరిశ్రమలు పెడతామంటే కలెక్టర్‌ను చంపే ప్రయత్నం చేశారని తెలిపారు. పదేళ్లు తనపై కక్షతో నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టకుండా.. ఇప్పుడు తాము పనులు చేపడితే సర్వేను అడ్డుకుంటున్నారని, సొంత పేపర్‌లో, టీవీలో రాసుకుంటున్నారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో పెట్టి టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు ఇచ్చి కమీషన్లు మింగారని ఆరోపించారు. లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే కుప్పకూలిన దిక్కుమాలిన నిర్మాణం అదేనని అన్నారు.

**పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధం..**

కేసీఆర్ పదేళ్ల పాలనపై, నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనపై, ప్రజా ప్రభుత్వ 14 నెలల పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానని, ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని మోదీ చెప్పారని, కానీ.. ఆయన దోస్తులు బ్యాంకులను రూ.16 లక్షల కోట్లకు కొల్లగొట్టి విదేశాలకు వెళ్లారని అన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రకటన ప్రకారం తెలంగాణలోనే కోటి ఉద్యోగాలు రావాలని, మరి ఎక్కడ వచ్చాయని ప్రశ్నించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెస్తే 16 నెలలు రైతులు ఢిల్లీని దిగ్బంధించడంతో జాతికి క్షమాపణ చెప్పుకోవాల్సి వచ్చిందన్నారు. వందేళ్ల నుంచి కులగణన జరగలేదని, తాను సీఎం అయ్యాక కులగణన చేసి ఎవరి వాటా ఎంతో తేల్చామని, 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ పీటముడిని పరిష్కరించామని చెప్పారు. కాగా, మెడికల్ కళాశాలకు దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారికి సూచించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలవుతోందని, చెప్పిన మాటను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఈ నాలుగేళ్లే కాదు.. వచ్చే ఐదేళ్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని చెప్పారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెసదేనని అన్నారు. కులాల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడానికి కులగణన చేశామన్నారు.

**ఎల్లమ్మను దర్శించుకున్న సీఎం**

కొడంగల్: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని పోలెపల్లిలో ఎల్లమ్మ తల్లిని సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి జాతర జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి శుక్రవారం నారాయణపేట పర్యటనకు వెళ్తూ అమ్మవారిని దర్శించుకొని, పట్టువస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, మల్టీ జోన్–2 ఐజీపీ సత్యనారాయణ, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ సత్యనారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తదితరులు సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి, సీతక్క, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, శ్రీహరి, వీర్లపల్లి శంకర్, వంశీకృష్ణ, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

**నేడు బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ**

స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పన కోసం బిల్లులను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యలో శనివారం పార్టీ బీసీ నేతలతో సీఎం రేవంత్ భేటీ కానున్నారు. ఉదయం 11గంటలకు ప్రజాభవన్‌లో జరిగే సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తో పాటు బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నేతలు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్‌ను 42శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం లభించాక 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా, ఆదివారం జరగాల్సిన టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడింది.

**మహిళలతోనే ఆరోగ్య సమాజం**

మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మితమవుతుందని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పనిచేస్తోందని చెప్పారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ప్రారంభించిన అనంతరం మహిళలతో ముఖాముఖిలో సీఎం మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను పెట్టుకున్నామన్నారు. త్వరలో మొదటి దశలో జిల్లాకో పెట్రోల్ బంకు, తర్వాత నియోజకవర్గానికి ఒకటి నిర్మించాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పావలా వడ్డీ, జీరో వడ్డీ రుణాలు, వ్యాపార నైపుణ్యాలు పెంపొందిస్తున్నామని చెప్పారు. గతంలో పెద్ద సంస్థలు బస్సులు కొని ఆర్టీసీకి కిరాయికి ఇచ్చేవని, ఇప్పుడు మహిళా సంఘాలు 600 బస్సులను ఆర్టీసీలో నడిపిస్తున్నాయని వెల్లడించారు. మహిళా సంఘాలకు ఏడాదికి రెండు నాణ్యమైన చీరలు రూ.వెయ్యి కోట్లతో అందిస్తామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు నిధులు ఇస్తానని, నిర్వహణ చూసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తల

# దమ్ము చూపండి

మొదటి పేజీ తరువాయి...

నందన గార్డెనులో బీజేపీ పచ్చీస్ ప్రభారీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, కాశీపేట లింగయ్య, టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలనేది లక్షలాది మంది కార్యకర్తల ఆశయమని అన్నారు. ఎంతోమంది కార్యకర్తలు ఆ కల నెరవేరకుండానే చనిపోయారని నిరాశను వ్యక్తం చేశారు.

**నక్సలైట్లను ఎదురించిన వీరులు**

నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ నాయకులకే ఉందని, పెద్దపల్లి జిల్లాలోనూ గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, కాశీపేట లింగయ్య, కోమల అంజనేయులు వంటి నేతలను చంపాలని నక్సలైట్లు పెద్దపెద్ద పోస్టర్లు సైతం అంటించారని గుర్తు చేశారు. అయినా భయపడకుండా నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడి కాషాయ జెండాను రెపరెపలాడించిన చరిత్ర తమదని చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు.

**ముస్లీం రిజర్వేషన్లకు వ్యతిరేకం**

రిజర్వేషన్ల పేరుతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మనకు గోత్రం, జన్మ నామం, జన్మ నక్షత్రం ఉంటుందని, మొలదారం కట్టుకుంటామని, మన సంప్రదాయాలు వేరని అలాంటి సందర్భంలో హిందువుల జాబితాలో ముస్లింలను ఎలా కలుపుతారని ప్రశ్నించారు. ఒకవైపు బీసీ జనాభాను తగ్గించి చూపుతున్నారని, ఇంకోవైపు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అందులో 10శాతం ముస్లింలకు కేటాయించడం కాంగ్రెస్ పార్టీ కుటిలనీతికి నిదర్శనమన్నారు. బీసీలకు ద్రోహం చేస్తుంటే ఎట్లా ఊరుకుంటామని, బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బిల్లు పంపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**భారీగా తరలివచ్చిన కాషాయశ్రేణులు**

పచ్చీస్ ప్రభారీ కార్యక్రమానికి జిల్లలోని కాషాయశ్రేణులు భారీగా తరలివచ్చారు. దీంతో నందనగార్డెను కిక్కిరిసిపోఇంది. సమావేశానంతరం గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులతోపాటు స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ భోజనం చేశారు. ఈ సమావేశంలో దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, సిలివేరి ఓదెలు, పర్స సమ్మయ్య, రామగిరి అఖిల్, జంగ చక్రధర్ రెడ్డి, అక్కపల్లి క్రాంతి కుమార్, గనబోఇన రాజేందర్, తూడి రవీందర్, సందీప్, గాదె రంజిత్ రెడ్డి, నారాయనస్వామి, కదారి అశోక్ రావు, తోపాటు పెద్ద సంఖ్యలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రూ.3 వేల కోట్లతో..

# ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు

మొదటి పేజీ తరువాయి...

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అద్దెలు, డైట్ చార్జీలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను అధికారులు ఆర్థికశాఖ నుంచి ఎప్పటికప్పుడు క్లియర్ చేయించుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలను మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు నిరంతరం తనిఖీ చేసేలా సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్ర పథకాల యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించి, నిధులు రాబట్టడంలో వేగం పెంచాలని పేర్కొన్నారు.

**జర్నలిస్టులకు ఆరోగ్య, జీవిత బీమా: భట్టి**

జర్నలిస్టులకు ఆరోగ్య బీమా కల్పించడంతోపాటు జీవిత బీమా కల్పించే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తామని చెప్పారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున.. దానిపై ఎలా ముందుకు వెళ్లాలన్నదీ ఆలోచిస్తున్నామని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు(హెచ్‌యూజే)–2025 డైరీని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను యూనియన్ ప్రతినిధులు భట్టి దృష్టికి తీసుకెళ్లారు.

పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని జర్నలిస్టులకు భట్టి హామీ ఇచ్చారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.అరుణ్, జగదీష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నేతలు దండా రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

# అప్పులకుప్పగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందో చూస్తున్నారని వారన్నారు. కర్ణాటక, హిమాచల్, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు.
బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పలు చేశారని అంతేకాకుండా నిరుద్యోగ భృతి రూ. 4వేలు, మహిళలకు రూ. 2500, ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు, రైతులు, రైతు కూలీలను ఆదుకుంటామని హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని వారి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని, తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు డీఏలపై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చిందని అదే దిశలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలు, అహంకారపూరిత చర్యలు, అధికార దుర్వినియోగం తప్ప ఇరు ప్రభుత్వాల పాలనలో ఏమీ మార్పు రాలేదన్నారు . మార్పు వచ్చిందంటే కేవలం కేసీఆర్, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కుటుంబాల్లోనే వచ్చిందని వారు విమర్శించారు. ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైఫల్యానికి వ్యతిరేకంగా రానుందని బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మార్పులో విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావుల కీలక పాత్ర పోషించి మోదీ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకొని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంతో ప్రభుత్వాల మెడలు వంచే ఉద్యమబాటలో పయనిస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, మెదక్ బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ,మెదక్ జిల్లా ఇంచార్జ్ మురళి గౌడ్ , సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి , బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ , జిల్లా నాయకులు, మోర్చా నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎంఎల్సీ ఓటర్లు పాల్గొన్నారు.


# ఎల్ఆర్ఎస్ పేరుతో కాంగ్రెస్ దోపిడి

**ప్రజలపై రూ.50 వేల కోట్లు భారం - తెలంగాణకు లక్షా 8వేల కోట్లు ఇచ్చిన కేంద్రం**

**ముస్లీములను బీసీ జాబితా నుండి తొలగించాలి - ఉద్యోగుల కోసం జైళ్ళకు వెళ్ళింది బిజెపి కార్యకర్తలే**

**ధర్మానికి-అవినీతికి మధ్య జరుగుతున్న ఎన్నికలు - బిజెపికి బ్రహ్మరథం పడుతున్న ఎమ్మెల్సీ ఓటర్లు**

**మూడు స్థానాలను కైవసం చేసుకుంటాం - కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్**



పెద్దపల్లి,ఫిబ్రవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుర్భర పరిస్థితిలోకి తెలంగాణాలోని కాంగ్రెస్ సర్కారు దిగజారిందని బీజేపీ కేంద్ర హెూం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లిలో తలపెట్టిన పచ్చీస్ ప్రభారి సమావేశంలో పాల్గొన్న ఆయన రంగంపల్లి వద్ద గల ఎంకెఆర్ బంకెట్ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ఎల్ఆర్ఎస్ పథకంపై విమర్శలు గుప్పించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా భూముల క్రమబద్ధీకరణ చేస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందన్నారు. దీంతో తెలంగాణా ప్రజలపై రూ. 50వేల కోట్ల భారం పడనుందని ఆగ్రహం వ్యక్తం చేశారు

**తెలంగాణకు లక్షా 8వేకోట్లు ఇచ్చిన కేంద్రం**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్న బండి సంజయ్, అందుకోసం రూ.లక్ష 8వేల కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులపై లెక్కల చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు. కేంద్రంపై విమర్శలు మాని, ఇచ్చిన నిధులను ఎక్కడెక్కడ ఖర్చు చేసారో లెక్కలు చెప్పాలని నిలదీశారు. అబద్దాలకు, అవినీతికి కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని ఆ పార్టీని బొందపెట్టడానికి మేధావులు, పట్టాభద్రులు సిద్దంగా ఉన్నరని పేర్కొన్నారు.

**ఉద్యోగుల కోసం జైళ్ళకు వెళ్ళింది బీజేపీ కార్యకర్తలే**

పదవి విరమణ పొందిన వారికి వచ్చే బెనిఫిట్స్ ఇవ్వడానికి, ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి, ఫీజు రీ ఎంబర్సుమెంటు మంజూరు చేయడానికి కాంగ్రెస్ నేతలు 15శాతం కమీషన్లు గుంజుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ఉద్యోగుల కోసం ఉద్యమించింది, లాఠీదెబ్బలు తిన్నది, కేసులపాలై జైళ్ళకు వెళ్ళింది బీజేపీ కార్యకర్తలేనని, వారి త్యాగాలను గుర్తుపెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు.

**ముస్లీం లను బీసీ జాబితా నుండి తొలగించాలి**

20వేల నోటిఫికేషన్లు ఇచ్చి 50వేల ఉద్యోగులు కల్పించినట్లు కాంగ్రెస్ పార్టీ అబద్దాలు ప్రచారం చేస్తున్నదని బండి సంజయ్ మండిపడ్డారు. ముస్లీములను బీసీల్లో చేర్చి హిందువులకు అన్యాయం చేసే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. రాష్టంలో జరగబోయే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మల్క కొమురయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బండి సంజయ్ కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, కాశిపేట లింగయ్య, గోమాస శ్రీనివాస్, సునిల్ రెడ్డి, కందుల సంధ్యారాణి, శిలారపు పర్వతాలు, కోమల్ల మహేష్, బెజ్జంకి దిలిప్ కుమార్, అమరగాని ప్రదీప్, శివంగారి సతీష్, తోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా

## - ప్రజల ప్రాణాలతో చెలగాటం!

మెదక్ ఫిబ్రవరి 21(ప్రజాకలం ప్రతినిధి) కొల్చారం మండలం పరిధిలోని అప్పాజిపల్లి గ్రామ చెర్వు సమీపంలో అక్రమ మైనింగ్ ఉద్ధృతంగా సాగుతోంది. ప్రభుత్వ అనుమతుల పేరు చెప్పుకుంటూ కొందరు వ్యక్తులు పరిమితికి మించి స్టోన్ మిషన్‌లను అమర్చి భారీ పేలుళ్లతో ప్రజల జీవితాలను దుర్భరం చేస్తున్నారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు నెలలుగా రోజుకో పేలుడు ప్రకంపనలు సృష్టిస్తూ, ఇళ్ల గోడలు పగులగొడుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపిస్తున్నారు. స్థానిక తహశీల్దార్, పోలీసు అధికారుల ప్రమేయం? లేకుండా ఇంత పెద్ద ఎత్తున మైనింగ్ జరగకుండా ఉండదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ మైనింగ్ వెనుక అధికారులు , ప్రజా ప్రతినిధుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లా అధికారులకు గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తహశీల్దార్, పోలీసులు మౌనం పాటిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు అక్రమ మైనింగ్ మాఫియాకు రక్షణ కల్పిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లక్షల్లో డబ్బులు చేతులు మారుతున్నాయని, అధికారుల సహకారంతో మాఫియా రెచ్చిపోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.





అప్పాజిపల్లి చెర్వు సమీపంలో తెల్లరాయి తవ్వకాలు నివ. ఇండ్లకు పగుళ్లు

గ్రామంలోని ఇళ్లకు భారీ పగుళ్లు ఏర్పడినా, ప్రజల భద్రతకు సంబంధించి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నిరంతరం పేలుళ్ల వల్ల భూకంపం వచ్చినట్లు అనిపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. తెల్లారాయి తవ్వకాల కారణంగా భూగర్భ నీటి వనరులు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది ప్రజలు ఆరోపిస్తున్నారు.

అక్రమ మైనింగ్ వల్ల తలెత్తుతున్న అనర్థాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే అనుమతులు రద్దు చేయాలని, స్థానిక జిల్లా కలెక్టర్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకొని ఎడల రోడ్డెక్కి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం



రుద్రంగి, పిబ్రవరి 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్స్ లతికా, హరినాథ్ రాజ్ లు మాట్లాడుతూ.. మన భాష తెలుగు అని, ఎన్ని ఖండాలు దాటిన మన మాతృ భాషని మర్చిపోవద్దని, పర భాష మోజులో పడి మన మాతృ భాషను చులకన చేయద్దని అన్నారు. పర భాష వ్యక్తి ఎదుగుదలకు ఉపయోగపడుతుంది కాని మన మాతృ భాష వ్యక్తి ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ బాబు నంబీయర్, ఏలిగేటి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడికి 6 నెలల జైలు

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజా కలం) పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ ఆలయంలో గత ఏడాది10 నెల 28 రోజున జరిగిన దొంగతనం కేసులో మెట్ పల్లి కి చెందిన బొల్లవేని మహేశ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచగా నిందితుడు సదరు దొంగతనాన్ని చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ కేసును విచారణ జరిపిన మెట్ పల్లి జడ్జి అరుణ్ కుమార్ నిందితుడు అయిన బొల్లవేని మహేశ్ కు 6 నెలల జైలు శిక్ష, 200 రూపాయల జరిమాన విధించినట్లు కోర్టు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 21 (ప్రజా కలం)కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎన్నికల మేనిఫెస్టో కరపత్రం విడుదల చేశారు . అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్కూరి నరేంద్ర రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అని పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి పట్టుదలతో కృషి చేస్తారని వారికి పట్టభద్రుల సమస్యలు అవగాహన ఉన్నదన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల తరపున గెలిపించాలని కోరారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా పట్టభద్రులకు అభివృద్ధి ఫలాలు అందుతాయని కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ మనుగడ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు అల్లూరి మహేందర్, రెడ్డి ఎర్రోళ్ల హనుమాన్లు, యామ రాజయ్య ,ప్రణయ్, గాజ రాజారెడ్డి ,సంతోష్ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, సూర్య ,పాటిల్ జాకీర్ ,పుల్లూరు వెంకటేశ్, అజీమ్, నాయిని సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





జగిత్యాల ఫిబ్రవరి 21(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లా గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రచారం నిర్వహించినారు అయన మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా విద్యరంగంలో సేవలు చేస్తున్న నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టపద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి , కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, పడితపల్లి కిషన్,కొల ప్రభాకర్, చందు,చిప్ప చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని ఆహారపదార్థాలు

**ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులు**

**'మామూలు' గా తీసుకుంటున్న అధికారులు**




జగిత్యాల ఫిబ్రవరి 21(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) : జగిత్యాల పలు వ్యాపార సంస్థల యాజమానులు ధనార్జనే ధ్యేయంగా భావిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. హెూటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాల్లో విచ్చలవిడిగా నాణ్యతలేని ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బేకరీలు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాలకు వెళుతుండటాన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు ఆహార పదార్థాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా విక్రయిస్తున్నారు. ముఖ్యంగా బేకరీల్లో విక్రయించే ఎగ్‌పఫ్, కరీపఫ్, తదితర పదార్థాల్లో పాచిపోయినవి పెట్టి వాటిని వేడి చేసి విక్రయిస్తున్నారు. ఇక ఫాస్ట్‌పుడ్ కేంద్రాల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రోజులతరబడి నుంచి మరిగిపోయిన నూనెతో నూడిల్స్??, ఫ్రైడ్‌రైస్, మంచూరియా, తదితర పదార్థాలను తయారు చేస్తున్నారు. ఇక్కడున్న కళాశాలలకు రోజుకు వేలాది మంది విద్యార్థులు వస్తుండగా, దూరప్రాంతాల నుంచి వచ్చే వారు ఇక్కడే హాస్టళ్లలో, గదులను అద్దెకు తీసుకుని చదువుకుంటున్నారు. వీరు ఎక్కువగా హెూటళ్లు, మెస్లు, ఫాస్ట్‌పుడ్ కేంద్రాలకు భోజనం కోసం వెళుతుండటంతో ధనార్జనే ధ్యేయంగా భావిస్తున్న వ్యాపారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వడ్డీస్తున్నారు. పలుహాస్టళ్లు, హెూటళ్లలో విచ్చలవిడిగా కల్తీ నూనెను కూడా ఉపయోగిస్తూ, ఆహారపదార్థాలను తయారుచేస్తున్నారు. ఇటీవల కాలంలో ఓ బేకరీలోకి వెళ్లిన విద్యార్థులకు తినేసమయంలో పాచిపోయిన పదార్థాలు వచ్చాయని బేకరీ యాజమానిని ప్రశ్నిస్తే ఇంతచిన్న విషయాన్ని రాద్ధాంతం అవసరమా అని సమాధానమిచ్చాడు. భోజనం విషయంలో ప్రమాణాలను పాటించనిపక్షంలో ప్రజల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశముంది.

## గాయత్రి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభం

గొల్లపెల్లి ఫిబ్రవరి 21 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలో గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క 57 వ శాఖను బ్యాంకు చైర్మన్ శ్రీ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించి గాయత్రి బ్యాంకు నిరంతర కృషితో నేడు మల్టీస్టేట్ బ్యాంకుగా రూ 3062.50 కోట్ల వ్యాపారాన్ని సాధించి తెలంగాణలోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో అతి పెద్ద బ్యాంకుగా అవతరించి కో-ఆపరేటివ్ వ్యవస్థలో అగ్రగామిగ పనిచేస్తున్నామని అన్నారు. గొల్లపెల్లి ప్రాంత ప్రజలు బ్యాంకు యొక్క సేవలను వినియోగించుకుని బ్యాంకును ఆదరించాలని కోరారు. సహకార వ్యవస్థలో, కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా పనిచేస్తూ, 24 సంవత్సరాల కాలంలోనే 1741.15 కోట్ల డిపాజిట్లతో, 1321.35 కోట్ల ఋణాలను కలిగి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 56 బ్రాంచీలతో, 7 లక్షల 62 వేల మంది వినియోగదారులను కలిగి అన్ని విధాలుగా మంచి అభివృద్ధిని సాధించామని అన్నారు. బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎఇపిఎస్, యు.పి.ఐ. ఎ.టి.ఎమ్ సర్వీసులు, ఆర్.టి.జి.ఎస్ వంటి టెక్నాలాజికల్ సేవలతో పాటుగా, నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేశామని, ఉదయం 10 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు పనిచేస్తుందని, ఖాతాదారులకు అవసరమైన ఫోటో మరియు జిరాక్స్ లను బ్యాంకు లోనే ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు. ముఖ్య కార్యనిర్వహణా ధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు ముఖ్య ఉద్దేశ్యం సామాన్య మధ్యతరగతి, వర్తక వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమేనని, ఆన్లైన్ సేవలతో పాటుగా ఎటిఎం, ఏ ఈ పి ఎస్ , యు పి ఐ, ఆర్ టి జి ఎస్ /నెఫ్ట్ వంటి సేవలను అందిస్తున్నా మని, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా ఒక లక్ష రూపాయల ప్రమాదభీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని, వర్తక, వ్యాపార, ఉద్యోగులకు కావలసిన అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను సత్వరంగా అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. బ్యాంకును మరింత అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తామని అన్నారు ఆధార్ నంబరు ద్వారా నగదు బదిలీ పథకం క్రింద వచ్చు సబ్సిడీ బదలాయింపులను, ప్రభుత్వ ఆసరా పెన్షన్లను పొందవచ్చని, బంగారు ఆభరణాలపై ఋణాలను అందజేస్తామని రైతులకు వ్యాపారులకు ఆస్థి తనఖాపై ఋణ సౌకర్యం కల్పిస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం బింగి తిరుపతి,బ్రాంచి హెడ్ నేరెళ్ళ మహేందర్ సహకార అధికారులు, బ్యాంకు పాలక వర్గ సభ్యులు ఎమ్. సౌజన్య, ఎ. రాజిరెడ్డి, ఎ.సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి. విజయ్, జి.గంగాధర్, వి. మాధవి, ఆర్. సతీష్, ఎస్. రవి కుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్ నేరస్తుడి అరెస్ట్

**వివరాలు వెల్లడించిన మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 21 (ప్రజా కలం)గత ఏడాది మే నెలలో మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన విద్యార్థి మామిడాల నితీష్ కుమార్ ఉన్నత చదువుల కొరకు లండన్ లోని యూనివర్సిటీలో సీటు గురించి ప్రయత్నం తాను సహకరిస్తానని మోసగించిన కేసులో సైబర్ నేరస్తుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం టెలిగ్రామ్ యాప్ సెల్ ఫోన్ లో లండన్ లో ఉన్న ఒక వ్యక్తి తనకు తానుగా షణ్ముఖ కృష్ణ యాదవ్ అను వ్యక్తి తిరుపతి నివాసం అని ఫోన్ లో పరిచయం చేసుకొని నితీష్ కుమార్ తో ఏర్పడకుండా తాను లండన్ లో చదివి, ఉద్యోగం చేస్తున్నానని చెప్పి మాయమాటలతో నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి ఇక్కడికి వచ్చి ఇండియా డబ్బులతో ఫీజు కడితే ఎక్కువ ఖర్చు అవుతుందని నా బ్యాంక్ అకౌంట్ తిరుపతిలో ఉన్నదని (బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి టౌన్) అని వ్రాసి ఉన్న బ్యాంకు పాస్ బుక్ వాట్సప్ లో పెట్టి అట్టి దాంట్లో నీవు డబ్బులు వేస్తే, ఇక్కడికి వచ్చిన తర్వాత నేను లండన్ కరెన్సీ తో యూనివర్సిటీ డబ్బులు కడతానని చెప్పగా, కృష్ణా యాదవ్ పాస్ పోర్ట్ కూడా వాట్సాప్ లో పెట్టగా, నితీష్ కుమార్ తన తల్లిదండ్రులకు చెప్పి, డబ్బులు అప్పు తీసుకొని వచ్చి కృష్ణ యాదవ్ తిరుపతి లో ఉన్న బ్యాంక్ ఎకౌంటు కి ముత్యంపేట గ్రామంలో ఉన్న ఇండియన్ బ్యాంకు నుండి నితీష్ కుమార్ తల్లి మామిడాల లత తన అకౌంట్లో నుండి 5,75,000 ఒకసారి, నితీష్ కుమార్ అకౌంట్ నుండి 25,000/- ఒకసారి ఇలా మొత్తం 6,00,000/- ఆరు లక్ష రూపాయలు పంపించారన్నారు.తర్వాత నితీష్ కుమార్ లండన్ లో ఉన్న కృష్ణ యాదవ్ ని సీట్ కోసం డబ్బులు కట్టినట్లు రసీదు పంపుతానని చెప్పి, ఇంతవరకు పంపలేదని, అడగగా, అతడు పంపుతానని కొన్ని రోజులు చెప్పి, తర్వాత సెల్ ఫోన్ ఆఫ్ చేశాడన్నారు.ఎన్నిసార్లు ప్రయత్నించినా మాట్లాడనందున మోసం చేసినట్లు గ్రహించి మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా, అప్పటి ఎస్ ఐ కేసు నమోదు చేసి కృష్ణ యాదవ్ పై కోర్టు నుండి పర్మిషన్ తీసుకుని జిల్లా ఎస్పీ ద్వారా ఎల్ ఓ సి పంపించారన్నారు. తర్వాత కొద్ది రోజులకు నితీష్ కుమార్ తల్లిదండ్రులు డబ్బులు జమ చేసి ఇవ్వగా లండన్ వెళ్లిపోయి చదువుకుంటూ, అక్కడ కూడా కృష్ణ యాదవ్ గురించి వెతకగా ఎక్కడ దొరకలేదన్నారు.గురువారం 20-02-2025 ఉదయం కృష్ణ యాదవ్ లండన్ నుండి విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి రాగా ఎయిర్ పోర్ట్ లో కృష్ణ యాదవ్ ని గుర్తించి పట్టుకొని ఇమిగ్రేషన్ డిపార్ట్మెంట్ వారు సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి కి తెలుపగా, వెంటనే హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి మల్లాపూర్ ఎస్సై రాజుని పంపగా సాయంత్రం నాలుగు గంటలకు ఎయిర్ పోర్ట్ లో ఇమిగ్రేషన్ అధికారుల అనుమతితో కృష్ణ యాదవ్ ని అదుపులోనికి తీసుకొని మెట్ పల్లి కి రాగా సి ఐ అతనిని పూర్తిగా విచారించగా, తాను ఆరు లక్షల రూపాయలు నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి తన అకౌంట్లో డబ్బులు వేయించుకొని డబ్బులు తండ్రి జయరామయ్య ద్వారా నేను లండన్ కు తెప్పించుకొని వాడుకున్నట్లు పేర్కొన్నాడన్నారు. తండ్రి కూడా నేరంలో సహకరించినాడని తన నేరం ఒప్పుకొనగా, అతనిని వివిధ సెక్షన్ల ప్రకారం శిక్షించాలని కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుతున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో నిరంజన్ రెడ్డితో పాటు ఎస్సై రాజులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇకనుండి ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడి అమాయకులను మోసం చేసి డబ్బులు తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మరియు సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ లు చేసి ఏదైనా మోసపూరిత విషయాలు చెప్పి నమ్మించినట్లయితే ప్రజలు గమనించి ఎవరికీ ఓటిపి లు గాని చెప్పకూడదని, ఏ అనుమానం ఉన్న వెంటనే 1930 కి ఫోన్ చేయాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సిఐ నిరంజన్ రెడ్డి సూచించాడు




## బుట్టలు ఇలా... చెత్త పోసేది ఎలా..?!

**పలుచోట్ల బలగిపోయి నిరుపయోగంగా ఉన్న బుట్టలు**

**ప్రజాధనం వృధా - పట్టించుకోని అధికారులు**

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 21 (ప్రజా కలం) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, పట్టణం పరిశుభ్రంగా ఉండాలని స్వచ్ఛ పట్టణాలుగా ఉంచాలనే ఉద్దేశంతో ఎంతో ఖర్చు పెట్టి పట్టణ వ్యాప్తంగా బుట్టలు పెట్టడం జరిగింది అధికారుల పర్యవేక్షణ లోపించి చెత్త వేయడానికి బుట్టలు పగిలిపోయి ఉండగా ఆ బుట్టలో చెత్తను ఏ విధంగా వేయాలని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు ప్రజాధనం వృధా చేస్తూ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఎందుకు వీటిని పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.



## మాతృభాషల పరిరక్షణ అందరి బాధ్యత

**- గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్**



రాయికల్ ఫిబ్రవరి 21 (ప్రజా కలం) మాతృభాష ల తోనే విద్యార్థులకు సంపూర్ణ వికాసం లభిస్తుందని ఇటిక్యాల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాతృభాష తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేశారు.ఏ భాష అయిన వారి వారి సంస్కృతి సంప్రదాయాలు నాగరికతలకు అద్దం లాంటిదని, ఎన్ని భాషలు తెలిసిన భావోద్వేగాలు, ఆలోచనలు మొదటగా మెదిలేది మాతృభాష లోనేనని, మన మనసులో ఉద్భవించే ఆలోచనలను అత్యంత సహజంగా, స్పష్టంగా మాతృభాషలో వ్యక్తికరించగలిగినట్లు ఇతర భాషల్లో వ్యక్తి కరిగించలేమని, మాతృభాష లోనే విద్యాబోధన శ్రేయస్కరమని అన్నారు. మాతృభాషలలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజంగి రాజేశం, ముక్కెర శేఖర్, ఎద్దండి రమేష్ రెడ్డి, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, నాగలక్ష్మి, స్వర్ణలత, శ్రీలత, నీరజ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి గ్రామంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఎండపల్లి, ఫిబ్రవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి కి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్ ఇంటింటికి వెల్లి ప్రచారం చేస్తున్న చర్లపల్లి బిజెపి గ్రామశాఖ నాయకులు ఈ సందర్భంగా బిజెపి గ్రామశాఖ అద్యక్షు లు జెల్ల శ్రీనివాస్ మాట్లడుతు బిజెపి అభ్యర్థి అయిన చిన్నమైల్ అంజిరెడ్డి ఎస్,అర్ ట్రస్ట్ ఎర్పాటు చేసి తన సొంత ఖర్చుల తో అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నాడని విద్యార్థుల కు పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాం, స్కాలర్షిప్ లు ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు 60 లక్షల విలువైన ల్యాబ్స్ సౌకర్యం కల్పించారు ఎస్అర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు ప్రభుత్వ కార్యా లయాలలో, పాఠశాలలో, దవాఖానల్లో ఉచిత మంచినీటి సరఫరా చేస్తున్నారు రైతుల విషయంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు 40లక్షల నష్ట పరిహారం అందించారు పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఉచిత బీమా పాలసీ లు చేపిస్తున్నారు చిన్నమైల్ అంజిరెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రుల ను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు శీగిరి ఆనంద్, ముల్కాల రవికిరణ్, బండి రవి, దండిగం రవి, అగండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పభుత్వ భూముల్లో కట్టుకున్న ఇండ్లను తొలగించాలి

**- ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చూడాలి**

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



జగిత్యాల ఫిబ్రవరి 21(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లా గోలపెల్లి మండల కేంద్రంలో నీ ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శుక్రవారం రోజున గొల్లపెల్లి మండల కేంద్రంలోని రామాలయం గుట్టని సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. గుట్ట ప్రాంతాల్లోని సర్వేనెంబర్ 735,544 లో 125.23 ఎకరాలలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గుట్ట వెనకాల గృహాలు నిర్మించుకొని ఉన్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో ఇండ్ల నిర్మాణం చేసుకున్న గృహాలను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గొల్లపల్లి మండల అబ్బాపూర్ గ్రామంలో నర్సరీ ఆయిల్ ఫామ్ తోటను అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సరీ ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలను కలెక్టర్ అధికారులు తెలిపారు.రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో, డిఆర్డిఓ రఘు వరుణ్, ఎమ్మార్వో హార్టికల్చర్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకలం
శనివారం, ఫిబ్రవరి 22, 2025

# మిశ్రమ స్పందన

విశ్వవిద్యాలయాల ఉపకులపతులను ఎంపిక చేయడానికి గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జనవరి 7న కొత్త నియమాలను విడుదల చేసింది. ఇకపైన దేశం మొత్తంలో వీసీల ఎంపిక ఈ నియమాల ప్రకారమే జరగాలని, లేకుంటే ఆ విశ్వవిద్యాలయాలకు గుర్తింపు ఉండదని, అంతేగాక యూజీసీ నుంచి నిధులు ఉండవని, అసలు ఉన్నత విద్యాసంస్థల జాబితా నుంచే ఆ విశ్వవిద్యాలయాలను తొలగిస్తామని యూజీసీ స్పష్టంగా చెప్పింది. ఈ కొత్త నియమాల ప్రకారం వీసీలను ఎంపిక చేసే సెర్చ్ కమ్ సెలెక్షన్ కమిటీని ఆయా రాష్ట్రాల గవర్నర్లు నియమిస్తారు. ఇందులో ముగ్గురు నుండి ఐదుగురు సభ్యులు ఉండవచ్చు. వీసీల ఎంపికకు దేశవ్యాప్త నోటిఫికేషన్ వస్తుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పది సంవత్సరాల అనుభవం ఉండాలి. కేవలం ప్రొఫెసర్లు మాత్రమే కాకుండా పరిశ్రమల రంగంలో కాని ఇతర విద్యా కళా శాస్త్ర రంగాలలోని సంస్థలలో పది సంవత్సరాలపాటు పనిచేసిన ప్రతిభావంతులైనవారు, అనుభవజ్ఞులు దరఖాస్తు చేసుకోవచ్చు. వయోపరిమితి 65 సంవత్సరాల లోపున ఉండాలి లేదా 70 సంవత్సరాల లోపున పదవి ముగియాలి. రెండోసారి కూడా ఎంపిక కావచ్చు. ఇవి వీసీల నియామకానికి నిర్ణయించిన నియమాలు, అర్హతలు. ఈ కొత్త నియమాలపైన మిశ్రమ స్పందన వచ్చింది. ఇది రాష్ట్రాలకు ఉన్న అధికారాలను తీసివేసి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చేతిలోనికి తీసుకోవడమని, ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని వేరు వేరు రంగాల ప్రముఖులు విమర్శించారు. ప్రొఫెసర్ల నుండి కూడా ఒక పక్షం నుండి విమర్శలు వచ్చాయి. ముఖ్యమంత్రులు కొందరు వ్యతిరేకించారు. కాని ఒక రకంగా చూస్తే ఈ నియమాలు ఇంతకుముందు వాటికన్నా మంచివేనని చెప్పడానికి వీలుంది. ప్రధానంగా రాష్ట్రాలలో ఉన్న మితిమీరిన రాజకీయ జోక్యాన్ని ఇది తగ్గిస్తుందని గట్టిగా చెప్పవచ్చు. ఇప్పటిదాకా ఉన్న నియమాల ప్రకారం వీసీల ఎంపిక నోటిఫికేషన్‌కు స్పందించి దరఖాస్తు చేసుకున్నవారి నుంచి ఎంపిక చేస్తున్నారు. సెర్చ్ కమ్ సెలెక్షన్ కమిటీ ముగ్గురు సభ్యులతో ఉంటుంది. ఒక సభ్యుడు ఆ యూనివర్సిటీకి చెందిన ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థి, మరొకరు యూజీసీ నామినీ, ఇంకొకరు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సభ్యుడు ఉంటారు. ఈ సభ్యుడు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి కానీ లేదా మరొక తుల్యమైన అధికారి కాని కావచ్చు. వీరు వచ్చిన దరఖాస్తుల నుండి ముగ్గురు అభ్యర్థుల జాబితాను ఎంపిక చేసి గవర్నర్‌కి పంపిస్తే అందులో ఒక పేరును గవర్నర్ ఎంపిక చేస్తే, ఆ వ్యక్తి వీసీగా నియమితుడు అవుతాడు. ఇది జరగవలసిన పద్ధతి. కానీ ఈ జరగవలసిన పద్ధతిలో ఎప్పుడూ జరగలేదు. పోలీస్ విచారణ ద్వారా అభ్యర్థుల ఉద్యోగ వ్యక్తిగత నేపథ్యాలను, అతని కార్యనిర్వహణ దక్షత, నిజాయితీ వగైరా వివరాలను సేకరించి దాని ఆధారంగా జాబితాను కుదిస్తారు. వారిలో నుండి ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేస్తారు. సెర్చ్ కమిటీ అనే పేరు వచ్చిన కారణం ఒకటి ఉంది. గొప్ప వ్యక్తులు లేదా ఆయా రంగాలలో గొప్ప సేవలు చేసినవారు కాని దరఖాస్తు చేసుకోకపోయినా కూడా అటువంటి నిపుణులను సెర్చ్ కమిటీ ఎంపిక చేసి గవర్నర్‌కి పంపించవచ్చు. అందుకే దీన్ని 'సెలెక్షన్' కమిటీ అని మాత్రమే అనకుండా 'సెర్చ్ కమ్ సెలెక్షన్ కమిటీ' అన్నారు. కానీ ఇలాంటి అవకాశాన్ని ఏ కమిటీ కూడా ఉపయోగించుకున్న దాఖలాలు తెలుగు రాష్ట్రాలలో కాని ఇతర రాష్ట్రాలలో కాని కనిపించవు. ఈ దరఖాస్తు పద్ధతి లేని పూర్వపు రోజులలో ప్రభుత్వం రాజకీయ జోక్యం లేకుండా ఇలాంటి గొప్పవారిని, నిపుణులను వీసీలుగా ఎంపిక చేశాయి. జడ్జీలు, గొప్ప శాస్త్రవేత్తలు అలా వీసీలుగా ఎంపికైనారు. ఆ మంచి రోజులను నేడు ఊహించలేము. నేడు జరుగుతున్న ఎంపిక ఈ నియమ నిబంధనలు అన్నింటినీ తుంగలో తొక్కి పూర్తిగా రాజకీయమయంగా సాగుతున్నది. ముఖ్యమంత్రులే నేరుగా జోక్యం చేసుకొని వారికి నచ్చిన అభ్యర్థి పేరును ప్రభుత్వ నామినీ ద్వారా సెర్చ్ కమిటీలోకి తెచ్చి తక్కిన రెండూ డమ్మీ పేర్లు పెట్టించి ఆ ముగ్గురు అభ్యర్థుల జాబితాని గవర్నర్‌కి పంపించడం, ప్రభుత్వం విషయంలో నేనెందుకు జోక్యం చేసుకోవడం అని గవర్నర్లు ప్రభుత్వ ప్రతినిధి సూచించిన వ్యక్తినే వీసీగా ఎంపిక చేసి పంపించడం అనే ప్రహసనం దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ జరుగుతున్నది. ఈ రాజకీయ జోక్యం అన్నిటికన్నా తమిళనాడులోనే ఎక్కువ ఉందని వార్తలు వచ్చాయి. అందుకే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ కొత్త నియమాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రకటన చేశారు. ఈ రాజకీయ తంతు వేర్వేరు రాష్ట్రాలలో ఎన్ని రకాలుగా ఉందో ఇక్కడ ఒకసారి గమనించవచ్చు. ఒక కులసంఘం నాయకుడు తమ ప్రాపకంలోని ఒక ఆచార్యుని తమ కులానికే చెందిన లేదా తన జిల్లాకే చెందిన మంత్రివర్యుని వద్దకు తీసుకుపోయి మన అభ్యర్థిని వీసీని చేయాలని కోరడం, సదరు మంత్రి ముఖ్యమంత్రితో ఆ పని చేయించడం ఒక పద్ధతి. లేదా ఒక మంత్రే తమ అభ్యర్థిని ఏ విధమైన ప్రభావంతోనైనా, ప్రాధాన్యంతోనైనా సరే ఎంపిక చేసుకొని ముఖ్యమంత్రితో ఎంపిక చేయించడం ఇంకో పద్ధతి. ముఖ్యమంత్రి ఆశీస్సులే ఒక అభ్యర్థికి నేరుగా ఉండి ఎంపిక కావడం మరో పద్ధతి. ఈ క్రమంలోనే వీసీలుగా అగ్రకులాలవారు కొందరు, బీసీలు కొందరు, మైనారిటీలు కొందరు, ఎస్సీ ఎస్టీలు కొందరు ఎంపిక అవుతారు. మేము సామాజిక న్యాయాన్ని పాటించి అభ్యర్థులను ఎంపిక చేశాం అని ప్రభుత్వాలు గర్వంగా చెప్పుకుంటాయి. కానీ అసలు పాటించింది తమకు కావలసిన రాజకీయ న్యాయాన్ని. ఒక మంత్రిగారు "నా జిల్లాలో వీసీ పదవిని నాకు తెలియకుండా, నేను చెప్పిన వారికి కాకుండా ఎలా ఎంపిక చేస్తారు" అన్నారట! ఈ క్రమంలో నిపుణులైనవారు, పరిపాలన అనుభవం ఉన్నవారు, విజ్ఞులైనవారు కాకుండా, అయోగ్యులైన వారు ఎంపిక కావడం చాలాసార్లు జరిగింది. ఈ పద్ధతితో పోలిస్తే వీసీల సెర్చ్ కమిటీ ఎంపిక గవర్నర్ ద్వారా జరిగితేనే రాజకీయ జోక్యం బాగా తగ్గే వీలుంది అని స్పష్టంగా చెప్పవచ్చు. ఎన్నో గ్రంథాలు రాసి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, నిజాయితీ కలిగిన అభ్యర్థులు ఎంపిక కాకుండా, ఒక్క పుస్తకం కూడా రాయనివారు, కొద్ది నెలలు కూడా పరిపాలన అనుభవం లేనివారు వీసీలుగా ఎంపికైన దుర్మార్గపు పరిస్థితులు ఇప్పటిదాకా చాలా జరిగాయి. వీసీలను ముఖ్యమంత్రి, మంత్రులు ఎంపిక చేసే ఈ దుష్ట రాజకీయ సంప్రదాయం కన్నా గవర్నర్ ద్వారా చేసే పద్ధతిలోనే రాజకీయ జోక్యం దూరంగా ఉండే అవకాశం ఉంటుంది. అంతే కాదు, కొత్త నియమాల ద్వారా శాస్త్ర కళా రంగాలకు, పరిశ్రమల రంగానికి కూడా చెందిన నిపుణులు అనుభవజ్ఞులు కూడా వీసీలు అయ్యే అవకాశం ఉంది. కనుక ఈ యూజీసీ కొత్త నియమాలను, కనీసం ఒక ప్రయోగ స్థాయికైనా అంగీకరించి అమలు చేస్తే మంచిది. రాజకీయ జోక్యం రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రుల స్థాయిలో జరిగే దానికీ దీనికీ ఉన్న తేడాని గమనించి ఏది ఉత్తమమైనదో నిర్ణయించుకునే అవకాశమైనా దీనివల్ల దొరుకుతుంది. కనుక కొత్త యూజీసీ నియమాలకు స్వాగతం చెబుదాం.

## వివాహ శుభకార్యానికి హాజరైన బీజేపీ పార్టీ నాయకులు



మంగపేట ఫిబ్రవరి 21 (ప్రజాకలం ప్రతినిధి) మండలంలో చెరుపెల్లి (కొత్తపేట)గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ మండల ఉపాధ్యక్షులు దిడ్డి రమేష్ కుమారుని వివాహ రిసెప్షన్ కు శుక్రవారం మండల బిజెపి పార్టీ నాయకులు హాజరై నూతన వదు వరులను ఆశీర్వాదించారు ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శి లింగంపెల్లి శ్రీనివాసరావు మండల పార్టీ మాజీ అధ్యక్షులు పల్నాటి సతీష్ మండల ప్రధాన కార్యదర్శి చల్ల రాంకీ బీజేవైఎం మండల అధ్యక్షులు గుండు రాజేష్ కట్టుకోజు ప్రశాంత్ మల్లారెడ్డి కర్రీ శ్రీను వద్ది కార్తీక్ మీడియా ఇంచార్జి నవీన్ పాల్గొన్నారు.

ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
శనివారం, ఫిబ్రవరి 22, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



# పట్టభద్రుల కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



ఎండపల్లి, ధర్మపురి ఫిబ్రవరి 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం రోజున ధర్మపురి పట్టణం లోని స్థానిక బ్రాహ్మణ సంఘం లో పట్టభద్రులు పార్టీ నాయకులు కార్యకర్తల తో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేంద ర్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర లోపే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందు తుందని నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంచే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రారంభించా మని గత ప్రభుత్వ హయంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని ఓటమి భయంతోనే నరేందర్ రెడ్డి పైన దుష్ప్రచారం చేయడం జరుగుతుందని 317 జీవో నడలింపు పై న్యాయ నిపుణులతో సంప్రదిస్తున్నమని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా డిఎస్సీ నిర్వహించి నియామకాలు చేపట్టడం జరిగిందని ధర్మపురి ప్రాంతం లోని సంస్కృతాంధ్ర కలశాలను ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పట్టు పట్టి తిరిగి పునః ప్రారంభించడం జరిగిందని నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కాంగ్రెస్ కార్య కర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ధర్మపురిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారికి ధన్యవాదాలు తెలుపు తున్నామని గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల గురించి కనీసం పాలకులు పట్టించుకోలేదని కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని ధర్మపురిలో పునః ప్రారంభించడానికి సాధ్యం కాదు అన్న సంస్కృతాంధ్ర కలశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి కొండ సురేఖ వారి సహకారంతో తిరిగి పునః ప్రారంబించడం జరిగిందని సుమారు 100 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ధర్మపురికి మంజూరు చేయడం జరిగిందని బీజేపీ నాయకులు వచ్చి తమ అభ్యర్థిని ఓటు వేయాలని అడిగితే మా ధర్మపురి లోని నేరెల్ల లో ఏర్పాటు చేయాలనుకున్న నవోదయ విద్యాలయాన్ని మీ పార్టీ ఎంపి వేరే ప్రాంతానికి తీసుకెళ్లాలని చూసా రని మా ప్రాంతం విద్య పరంగా అభివృద్ధి కావడం మీకు ఇష్టం లేదా అని బీజేపీ నాయకులను పట్టభద్రులు ప్రశ్నించాలని పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి కట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని పట్టభద్రులు నరేందర్ రెడ్డి 2 నెంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టభద్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న యువకుడు అరెస్ట్

మేడిపల్లి ఫిబ్రవరి 21 (ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం శుక్రవారం రోజున మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మోహన్ రావు పేట గ్రామానికి చెందిన బాణాల రాజు అను వ్యక్తి గత కొంతకాలంగా గంజాయి తాగడానికి అలవాటు పడి గంజాయి కొనడానికి డబ్బులు లేక అట్టి గంజాయి ద్వారానే వ్యాపారం చేస్తే అధిక మొత్తంలో లాభం పొందవచ్చు అని నిర్ణయించుకొని గత రెండు నెలల నుండి మెట్పల్లి ప్రాంతానికి చెందిన గోల్కొండ హరీష్ అతని వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి మేడిపల్లి,మరియు భీమారం పరిసర గ్రామాలలో గంజాయి తాగే అలవాటు ఉన్న యువకులకు అమ్ముతున్నాడని అదేవిధంగా శుక్రవారం రోజున మేడిపల్లి శివారులోని ఎస్సారెస్పీ బ్రిడ్జి వద్ద ఉన్నాడని తెలుసుకొని ఎస్సై జి శ్యామ్ రాజు సిబ్బందితోపాటు అట్టి ప్రదేశానికి వెళ్లి నిందితుని పట్టుకొని అతడి వద్ద నుండి 190 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

సుమారు ఆ గంజాయి విలువ 9500/- ఉ



ంటుందని అట్టి గంజాయిని ఇద్దరు సాక్షుల సమక్షంలో సీజ్ చేశారు మరియు అట్టి వ్యక్తిని కూడా పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి అప్పజెప్పగా తదుపరి కేసు విచారణలో భాగంగా కోరుట్ల సీఐ బి సురేష్ బాబు అట్టి వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు ఎవరైనా వ్యక్తులు గంజాయిని అక్రమంగా కలిగి ఉన్న లేదా అమ్మిన లేదా గంజాయి సేవించిన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడునని అంతేగాక యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని , భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని , పిల్లలను, వారి ప్రవర్తనను తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలని సి.ఐ బి సురేష్ బాబు గారు గారు సూచించినది.

# కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం..

## - కీలక ఖనిజాల లో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం
## - కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం
## - జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్




గోదావరిఖని, ఫిబ్రవరి 21 : (ప్రజా కలం ప్రతినిధి) బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత "నెట్ జీరో" దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయుటం ఎంతో అవసరమని,ఈ సవాల్ ను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో-ఆర్డినేషన్ శ్రీ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు శ్రీ మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



గొల్లపెల్లి 21 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ఇటీవల ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల ను ప్రకటించగా ప్రస్తుతం నిర్మాణ పనులను కలెక్టర్ సత్య ప్రసాద్ క్షేత్ర స్థాయిలో పరిలించారు .ఇంకా నిర్మాణ పనులు చేయనివారు త్వరగా చేపట్టాలని అన్నారు అనంతరం గ్రామ శివారులో ఉన్న ఆయిల్ పామ్ ను సందర్శించి నర్సరీలో నీ వివిధ రకాల ఆయిల్ పామ్ మొక్కల గురించి ,సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి. ఓ రఘువరన్, తహశీల్దార్ వరంధన్, ఎంపిడిఓ రాంరెడ్డి,ఎంపీఓ సురేష్ రెడ్డి, ఏ ఈ పి ఆర్ శ్రీ కళ్యాణ్ రెడ్డి, వేణు ,ఏపీఓ , హార్టికల్చర్ అధికారి ఏ ఓ తదితరుల పాల్గొన్నారు

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

భీమారం ఫిబ్రవరి 21 (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్ష 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఓసిపి-5 క్యాంటిన్ లో జీఎం లలిత్ కుమార్ ఆకస్మిక తనిఖీ..

గోదావరిఖని, ఫిబ్రవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)



రామగుండం ఏరియా-1 పరిధిలోని ఓసిపి-5 క్యాంటిన్ లో శుక్రవారం డి. లలిత్ కుమార్ జీఎం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉద్యోగులకు పెడుతున్న భోజనము, అల్పాహారాన్ని రుచి చూసి పరిశీలించారు. అనంతరము నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిఎం వెంట ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమౌళి, వెల్ఫేర్ ఆఫీసర్ ఫిరోజ్, గుర్తింపు సంఘము నాయకులు అరెల్లి పోశం, మహేష్, ప్రభు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ-1 లో క్వార్టర్ కౌన్సిలింగ్..



గోదావరిఖని, ఫిబ్రవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి రామగుండం ఏరియా-1 లో విధులు నిర్వహిస్తున్న అన్ని గనులు, డిపార్ట్ మెంట్ లలో వివిధ క్యాటగిరిలలో పని చేస్తున్న (ఎన్.సి.డబ్ల్యూ.ఏ) క్యాటగిరి-1 నుండి క్యాటగిరి-6 వరకు గల ఉద్యోగులకు శుక్రవారం ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు క్వార్టర్ అలాట్ మెంట్ కమిటి ఆద్వర్యంలో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జి.1 యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్ హాజరై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో గాంధీనగర్, శారదానగర్, మిలీనియం, పవర్ హౌజ్ కాలని, విఠల్ నగర్, తిలక్ నగర్, బస్టాండ్ కాలని లలో లోని డి, టి-2, ఎంబి, ఎస్టీ-2 టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ కు మొత్తం 348 క్వార్టర్ లకు గాను 223 మంది అప్లై చేసుకున్నారు. ఈ కౌన్సిలింగ్ లో 74 మంది మాత్రమే క్వార్టర్స్ ను తీసుకున్నాను. ఇట్టి క్వార్టర్ లను అర్హత, క్యాటగిరిని, పదవిని బట్టి క్వార్టర్ లను ఇవ్వటం జరిగింది. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షం లో నిర్వహించటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారి హనుమంత రావు, సంక్షేమాదికారులు, ఇక్బాల్ షరీఫ్, రవీందర్ క్వార్టర్ సెక్షన్ సిబ్బంది శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్ పల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన అక్షర స్కౌట్ విద్యార్థులు

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 ( ప్రజా కలం)బస్ డిపో దగ్గర గల అక్షర హై స్కూల్ విద్యార్థులు స్కౌట్ శిక్షణలో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ టౌన్ టు ఎస్సై రాజు నాయక్ లు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతోపాటు సామాజిక బాధ్యత ఎలా ఉండాలి క్రమశిక్షణతో ఎలా ఉండాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొత్తూరి శ్రీనివాస్ ప్రిన్సిపాల్, విద్యార్థులు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, ఫిబ్రవరి 22, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న రెవెన్యూ అధికారులు..

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 21 (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలంలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా స్పెషల్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ పోలీస్ అండ్ మైనింగ్ డిపార్ట్మెంట్ సిబ్బందితో సహా స్పెషల్ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ ప్రసాద్ అన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఇలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు టాక్టర్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవంత్ పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వర్షకొండ గ్రామంలో ఒకటి. పకీర్ కొండాపూర్ గ్రామ శివారులో ఒకటి పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తాహసిల్దార్ వివరించారు. మండలంలో ఎవరైనా ఇసుక అనుమతి లేకుండా రవాణా చేస్తే మొదటిసారిగా 25వేల రూపాయల జరిమానా, రెండోసారి అయితే 50,000 జరిమాన, మూడోసారి అయితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు



## ఘనంగా మాతృభాషా దినోత్సవం



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 21 ( ప్రజా కలం) పట్టణం : పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ పి కల్యాణ మండపంలో లలితకళాసమితి మరియు రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం కార్యక్రమంలో తెలుగు భాషా(ఉపాధ్యాయులను) పండితులను ప్రశంశా పత్రం, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా భాషా పండితులు మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, లలితకళాసమితి అధ్యక్షులు మట్టెల గంగాధర్, తెలుగు అకాడమీ విశ్రాంత పరిశోధన అధికారి తుల రాజేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, సీనియర్ న్యాయవాది మగ్గిడి వెంకట నర్సయ్య, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ తునికి వేణు గోపాల్, గోధూరు కళాశక్తి ప్రతినిధి, న్యాయవాది కోటగిరి చైతన్య, స్రవంతి నృత్య కళానికేతన్ అధ్యక్షులు అందె మారుతి బాపూజీ, సప్తస్వర కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యాదర్శులు పరాంకుశం నర్సయ్య, మహ్మద్ షాబీర్, గుర్రాల గంగాధర్, పలువురు భాషా పండితులు, ఉపాధ్యాయులు కటుకం కవిత, ఎం. శారద, ఎర్రోజు నర్మద, కోటగిరి శిరీశ, తంగళ్లపల్లి నవీన్ కుమార్, సొప్పరి శ్రీనివాస్, శర్మ, పెండెం శివానంద్, విజయసేన్, వికాస్ కుమార్, మనోజ్ మరియు లలితకళా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల కొరకు పోరాడే

# ఎమ్మెల్సీ ని గెలిపిద్దాం..

### - ఖనిలోని 33వ డివిజన్ లో పట్టభద్రులతో సమావేశం మద్దెల దినేష్



గోదావరిఖని, ఫిబ్రవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్న సందర్బంగా పట్టభద్రుల సమస్యల పై పోరాడేవారిని, పట్టభద్రల, నిరుద్యోగులకు అండగ ఉండేవారిని గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లతో గోదావరిఖనిలోని 33వ డివజన్లో శుక్రవారం మద్దెల దినేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు.. రామగుండం నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. అగ్రవర్ణాలకు, అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపారమైన విద్యావేత్తను, జ్ఞానిగా పేరున్న వారిని మాత్రమే గెలిపించాలని స్పష్టం చేశారు. విద్యను వ్యాపారం చేసే వారిని ఎమ్మెల్సీగా గెలిస్తే చదువుకునే పరిస్థితులు ఇక ఉండవు అని పేర్కొన్నారు. విద్యావ్యవస్థ ను బలోపేతం చేసేవారిని, నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్లను, జాబ్ మేళలను ఏర్పాటు చేయాలన్నారు.

పట్టభద్రులైన ప్రయివేట్ ఉద్యోగుల ప్రాథమిక అవసరలైన కనీసం వేతనం, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే వారిని ఎన్నుకోవల్సిన అవసరం ఉందన్నారు. నీతికి నిజాయతికి కట్టు బడి ఉండే వారికే ఓటు వేయాలని ప్రతి ఒక్కరు ఓటు ఉన్న వారు ఫిబ్రవరి 27న ఓటు హక్కు వినియుగించుకోవాలి అని దినేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎం. శ్రీనివాస్, కె. రమేష్ కుమార్, పి. సుజాత శ్రీనివాస్, ఎం. మౌనిక, కె. రజిని, రవి కుమార్, ప్రసున్న కుమారి, అకాష్, అనూష, అభిలాష్, ప్రేమ లత, సౌజన్య, ఎస్. మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల బైక్ ర్యాలీ




పెద్దపల్లి,ఫిబ్రవరి 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

వక్ఫ్ సవరణ బిల్లుపై నిరసన వ్యక్తం చేస్తూ యునైటెడ్ ముస్లిం ఫోరం,పెద్దపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జామా మస్జిద్ నుండి ప్రారంభమై జండా చౌరస్తా,కమాన్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించి,అనతనం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం ముస్లిం ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం ముస్లీంలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, అందులో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చారని, ఈ బిల్లును భారతదేశంలోని ప్రతి ముస్లిం వ్యతిరేకిస్తున్నారని,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు పై పునరాలోచించి తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తమ నిరసన కార్యక్రమాలను ఉదృతంగా చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ర్యాలీలో పెద్దపల్లి పట్టణ ముస్లిం యునైటెడ్ ఫోరం సభ్యులు,ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ 'కగార్' పేరుతో..

# ఆదివాసులను చంపుతున్న ప్రభుత్వాలు..

### - బహుళజాతి సంస్థలకు అడవులను దోచిపెట్టేందుకు కుట్ర
### - ఆదివాసుల పోరాటాలకు ప్రజలు మద్దతివ్వాలి
### - అరుణోదయ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క




గోదావరిఖని, ఫిబ్రవరి 21: (ప్రజా కలం ప్రతినిధి)

ఆపరేషన్ కగార్ పేరిట అమాయక ఆదివాసీలను, విప్లవకారులను కేంద్ర ప్రభుత్వం అమానుషంగా ఎన్కౌంటర్ ల పేరిట హత్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అరుణోదయ సంస్థ గాయకురాలు విమలక్క అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలో విప్లవ యూనియన్ ఎఐ ఎఫ్ టి యూ మహాసభలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. సింగరేణి సంస్థలో ఎఐ ఎఫ్ టి యూ కు ఎనలేని చరిత్ర ఉందన్నారు. కాగా, ఆదివాసీ బిడ్డలు లేకుంటే అడవులు ఉండేవికావని ఆమె స్పష్టం చేశారు. దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరిట అమాయక ఆదివాసీ బిడ్డలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొట్టనపెట్టుకుంటున్నాయన్నారు. నిజమైన దేశభక్తులు విప్లవకారులు అన్న విషం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. అడవులను పరిరక్షిస్తున్న ఆదివాసీలను మట్టుబెట్టి బహుళజాతి కంపెనీలకు అటవీ సంపదను దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నిందన్నారు. విప్లవకారులకు ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులున్నమాట వాస్తవమేనని ఆమె స్పష్టం చేశారు. ప్రజల కోసమే పోరాటాలు చేస్తున్న విప్లవకారులకు ప్రజల మద్దతు అవసరమని ఆమె ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం సరికాదన్నారు. అడవులు అంతరించిపోయినట్టయితే మానవ మనుగడకు ఎంతో ప్రమాదం వాటిల్లనుందన్నారు. ఎక్కడో అడవుల్లో పోరాటాలు జరిగితే మనకేందుకు అనుకోవడం సరికాదన్నారు. అడవుల సంరక్షణ కోసం ఆదివాసీలు తమ రక్తాన్ని దారపోస్తున్నారని, అలాంటి ఆదివాసీలకు ప్రజల మద్దతు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి - ఓటర్లను ప్రలోభ పెట్టకుండా పకడ్బందీ నిఘా
### డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు
### ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
### పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కేమేరా లేదా వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు
### ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ







పెద్దపల్లి, ఫిబ్రవరి 21:(ప్రజాకలం ప్రతినిధి)పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ,ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని,డబ్బు,మద్యం,ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని,క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహి స్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని,పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని,అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని,ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి,పోస్టల్ బ్యాలెట్ పత్రాలు,పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని,వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని,సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని,పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు కరీంనగర్ తో సమన్వయం చేసుకుంటూ అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య పోలింగ్ సామాగ్రి కరీంనగర్ కు తరలించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా,వెబ్ టెస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి.శ్రీరాములు,కలెక్టరేట్ సూపరెండెంట్ విజయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్



రాయికల్, ఫిబ్రవరి 21 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ సూచించారు. శుక్రవారం రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఫార్మసీ,ల్యాబ్, వాక్సిన్ స్టోరేజ్ రూమ్ తదితర విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు చికిత్సల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వైద్య సేవలను అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరు కచ్చితంగా సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి సతీష్ కుమార్, డిపిఓ రవీందర్, సబ్ యూనిట్ ఆఫీసర్ అవారి శ్రీధర్, సూపర్ వైజర్ శ్రీనివాస్, ఫార్మాసిస్ట్ దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోసం యుద్ధభేరి




(రాయికల్ ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి)

సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 2 న హైదరాబాద్ ధర్నా చౌక్ లో యుద్ధభేరి నిర్వహిస్తున్నమని టి ఎస్ సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ అన్నారు. రాయికల్, మైతాపూర్, తాట్లావాయి, ఆలూరు లలో శుక్రవారం ధర్నా గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్, జిల్లా కోశాధికారి గొల్లపెల్లి మహేష్, భోగ శ్రీనివాస్, మండల నాయకులు వేల్పుల గంగారాజం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ సభ్యుడు సురేష్ కు

# మంథని ప్రెస్ క్లబ్ సన్మానం




పెద్దపల్లి,పిబ్రవరి 21:(ప్రజాకలం ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ నాన్-అఫీషియల్ సభ్యుడిగా నియమితులైన మంథని సురేష్‌ను మంథని ప్రెస్ క్లబ్ సన్మానించింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి మంత్రి శ్రీధర్ బాబు సహకరించారని,అందరి సహకారంతో బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని,ఆర్టీఏ కార్యాలయానికి భూమి సేకరణ,భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ సురేష్ 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిస్వార్థంగా పనిచేయడం వల్లే ఈ పదవి లభించిందని, నాయి బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి జిల్లా స్థాయిలో పదవి చేపట్టడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## 26వ డివిజన్ లక్ష్మిగణపతినగర్

# అభివృద్ధి కి సహకరించిన ఎమ్మెల్యే..

### - థాంక్స్ "రాజ్ ఠాకూర్ "పేరిట కృతజ్ఞతలు తెలిపిన డివిజన్ ప్రజలు



గోదావరిఖని, ఫిబ్రవరి, 21: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం ఎమ్మెల్యే గా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గెలిచిన ఒక సంవత్సర కాలంలోనే 26వ డివిజన్ లక్ష్మీగణపతినగర్ లో సుమారు రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశారు. దాంతో కృతజ్ఞతగా "రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ "అని వినూత్న కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్, డివిజన్ ఇంచార్జ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి ఉమాదేవి. సాంబమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్బంగా దాసరి సాంబమూర్తి మాట్లాడుతూ గెలిచిన మొదటి సంవత్సరంలోనే ఇచ్చిన మాటను నెరవేర్చుతూ కాలనీలోని 70శాతం అభివృద్ధి పనులు పూర్తి చేయించారు. అభివృద్ధికి అంబాసిడర్ రామగుండం పునర్నిర్మాణ అభివృద్ధి ప్రధాత మక్కాన్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గుంపుల తిరుపతి, కాలనీ అధ్యక్షులు గోలి సతీష్, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంబు సత్యనారాయణరెడ్డి. చింతల రాజిరెడ్డి, రఘుపతి, లక్ష్మణ్, సాంబమూర్తి, ఐలయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్రావు. సాగర్, సమ్మయ్య గౌడ్, ప్రశాంతి, లక్ష్మి, పుష్ప, చిత్రసుధా, విజయలక్ష్మి, నిర్మల, లహరిక, వేదలక్ష్మి, శ్రావణి, పాతపెల్లి రవి, పదాల శంకర్, పాతపెల్లి రాయమల్లు, తోకల మధుసూదనరెడ్డి, కైలాసం, కొమురయ్య, జనార్దన్, శ్రీధర్, రజినీకాంత్, రాజయ్య, అధిక సంఖ్యలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులపై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సీఐ బి.రాజగోపాల్, అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్



ఫిబ్రవరి 21, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) పర్వతగిరి మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం పర్వతగిరి సీఐ బి. రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ గారితో కలిసి సంయుక్తంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఎక్స్పైరీ అయిన మందుల గురించి, ఎటువంటి అనుమతులు లేకుండా అమ్ముతున్న పెస్టిసైడ్స్, బయో కెమికల్స్ తనిఖీ చేయడం జరిగింది. అలాగే ఫర్టిలైజర్ షాపుకు సంబంధించిన అనుమతి పత్రాలను చెక్ చేయడం జరిగింది. మండలంలోని ఫర్టిలైజర్ వ్యాపారులు ఇల్లీగల్ గా అనుమతి లేని మందులను, విత్తనాలను రైతులకు విక్రయించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

## పాల ఉత్పత్తి కేంద్రమును సందర్శించిన గురుకుల విద్యార్థినిలు



ఫిబ్రవరి 21, ప్రజాకలం ప్రతినిధి.(వరంగల్ / పర్వతగిరి ) పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన 60 మంది విద్యార్థినిలు శుక్రవారం ములకనూరులోని పాల డైరీ ని, సహకార సంఘాలను వీక్షించడం జరిగింది. పీఎం శ్రీ లో భాగంగా ఇండస్ట్రియల్, గ్రీన్ స్కూలు ఫీల్డ్ విజిట్ లో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లాలోని ములకనూరు గ్రామంలోని స్వకృషి మహిళా డైరీ ని, ములకనూరు సహకార గ్రామీణ బ్యాంకు ను సందర్శించారు. మహిళల చేత నడుపుతున్న పాల ఉత్పత్తి కేంద్రము గూర్చిన అవగాహనను పెంపొందించుకున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్నీ ఏర్పాటు చేయాలని తీర్మానం



మెదక్ జిల్లా, రేగోడే,ఫిబ్రవరి 21,ప్రజా కలం ప్రతినిధి

మండల పరిధిలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ లో శుక్రవారంనాడు గ్రామ సభ నిర్వహించారు. రైతులు పండించిన పంటలకు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అలాగే పంటలను నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామస్థులు రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కొండాపూర్ .జెగిర్యల. ఆర్ ఇటిక్యాల రైతులకు అందుబాటులో ఉంటుందని రైతులు అనడంతో వ్యవసాయ అధికారులు వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తీర్మానం చేశారు .రైతులు మండల వ్యవసాయ అధికారి జవేద్ కు ఫోన్ ద్వారా సంప్రదించగా డి సి ఓ కరుణాకర్ వచ్చారని వారికి వివారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అశోక్. మాజీ సర్పంచ్ పండిరి. ఫీల్డ్ అసిస్టెంట్ దశరత్ నాయక్. రైతులు బస్వరాజు. మచ్చే%శీ%దర్ రావు. లింగప్ప. నర్సింహులు. నర్సప్ప. సుభాష్. ఆంజనేయులు. వీరప్ప. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు...

### - ఘనంగా మాతృభాషా దినోత్సవం నిర్వహణ



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సాంస్కృతిక పోటీలలో భాగంగా సాంప్రదాయ వస్త్రాలంకరణ పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు దేశంలోని వివిధ రాష్ట్రాల కు చెందిన సంప్రదాయ అలంకరణలతో హాజరై అలరించారు. తెలంగాణ, కేరళ, రాజస్థానీ, గుజరాతి, మరాఠీ బెంగాలీ, బంజారా సంస్కృతులను ప్రతిబింబించేలా అలంకరించుకొని పోటీలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల స్త్రీల అలంకరణ విశేషాలు కూడా వివరించారు. కళాశాల తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ వి. శంకరయ్య మాట్లాడుతూ భారతదేశం అందమైన పూల తోటని విభిన్న సంస్కృతులు ఆ తోటలోని రకరకాల పువ్వులని, పరస్పర గౌరవంతో సామరస్యంగా జీవించాలని కోరారు.

**ఘనంగా మాతృభాషా దినోత్సవం....**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ వి శంకరయ్య అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. బంగ్లాదేశ్ విద్యార్థులు తమ మాతృభాష కోసం ప్రాణాలర్పించిన సంఘటన స్ఫూర్తితో ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం వహించాలని యునెస్కో ప్రకటించింది. ప్రపంచంలోని వేరువేరు జాతుల సంస్కృతి, అస్తిత్వం తమ మాతృభాషలు కాపాడుకోవడం ద్వారానే పరిరక్షించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చంద్రకాంత్, టీఎస్ కేసి ఇన్చార్జ్ జె .శివకుమార్, డా.నాగనిక, డాక్టర్ బి అరుణ్ కుమార్, డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దిరాజు, డాక్టర్ గోదావరి, చంద్రకాంత్, శశిధర్, రాణి, మోహిన్, సంగీత, దశరథ్ మహమూద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలందరికి అందే విధంగా కృషి చెయ్యాలి

### - స్థానిక ఎన్నికలల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు చురుగ్గా పాల్గొనాలి

### - యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్

పర్వతగిరి : శుక్రవారం పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ, పదేళ్ల తర్వాత వచ్చిన పేదల ప్రభుత్వం పది కాలాలపాటు మనుగడ సాధించాలంటే ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి. మీ గ్రామంలో మీరే మంత్రి, ఎమ్మెల్యే, కదా నాయకుడిగా భావించి మూడు రంగుల జెండాను ముందుకు తీసుకువెళ్లాలి. అధికారంలో లేని పదేళ్లలో పడిన ఇబ్బందులు గుర్తు చేసుకుంటూ చేతికి అంది వచ్చిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులకు చేర్చేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తిరుగులేని ఆదిపత్యాన్ని కనబరచాలి. మొదటి ఏడాదిలోనే ఎవరి ఊహకందని పథకాలు ప్రతిగడపకు చేర్చాం. అవినీతి, అక్రమం అనే మాట తలెత్తకుండా ప్రభుత్వం ముందుకు పోతుంది. ప్రజా ప్రభుత్వం పనితీరుతో ప్రతిపక్షాల ఆర్తనాదాలు ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదు. వారి ఆశలు ఆవిరి ఆవిరి అయిపోయాయి. పార్టీ గెలుపులో యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకమని రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ



కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల మాజీ అధ్యక్షులు నీరటి ప్రశాంత్, మైనార్టీ నాయకులు యాకూబ్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పిట్టల లోకేష్, నూనె మణికంఠ, వంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానవంతుడు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి

# పేరాబత్తులకు పట్టం కడదాం



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 21:

ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ లో పాలమడుగు గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం చేస్తూ కణితి మధు మాట్లాడుతూ ఈనెల 27 న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి విజ్ఞాన వంతుడైన పేరాబత్తుల రాజశేఖరానికి పట్టం కట్టాలని కణితి మధు పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూటమి అభ్యర్థిగా పోటీలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖరం మంచి ఆలోచనపరులని, నిరుద్యోగుల సమస్యల పట్ల గళం వినిపిస్తారని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల విజయమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని.. క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని... కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని పట్టభద్రులను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో. మీడియం రాజు, కంగాల ప్రసాదు, మీడియం సురేష్, తదితరులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి లోపు అంబేద్కర్ భవనం నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 21

స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీ నందు మహాజన మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఈ సమావేశ ఉద్దేశించి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.... వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణ పనులను వేగవంతం చేసి భవనాన్ని ప్రారంబించే విధంగా భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు తగిన చొరవ చూపాలని కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణంలో సంవత్సరాల తరబడి పనులు జరగడంలో జాప్యం కనిపిస్తుందని, ఇంత వరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ (ఎస్సీ కమ్యూనిటీ హాల్) నిర్మాణం పూర్తిస్థాయిలో వినియోగం లోనికి రాకపోవడం దురదృష కరమని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న మంత్రులు మారుతున్న కలెక్టర్లు మారుతున్న అంబేద్కర్ భవన్ నిర్మాణంలో మాత్రం అభివృద్ధి లేదని వాపోయారు. వందలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద ప్రజలకు ఉపయోడవడే అంబేద్కర్ భవన నిర్మాణాన్ని ఎందుకు అలా వినియోగం లోనికి రాకుండా ఎందుకు జాప్యం



చేస్తున్నారు అర్థం కాని పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి లోపు అంబేద్కర్ భవన (ఎస్సీ కమ్యూనిటీ హాల్ )నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గారికి, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ గారికి భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు చేరువయ్యే విధంగా చొరచూపాలని విజ్ఞప్తి చేశారు. మహాజన మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి మాదిగ, కొప్పుల నాగమణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో

## తల్లాడలో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి కి ఘన స్వాగతం...



తల్లాడ, ఫిబ్రవరి, 21, (ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ లో మాజీ ఎమ్మెల్సీ పొంగులేటీ సుధాకర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన తల్లాడ బిజెపి శ్రేణులు.. ఈనెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి నలగొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం పర్యటన లో తల్లాడ బిజెపి మండల అధ్యక్షుడు చల్ల నాగులు ఆధ్వర్యంలో పొంగులేటి సుధాకర్ రెడ్డి కి భారీ సంఖ్యలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రైతులు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల తో సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తల్లాడ మండల పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలతో కృషి చేయాలని ఆయన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గం కన్వీనర్ నున్న రవి, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, గోలమందలు నరేష్, నున్నపనేని శారద, ఆపత్తి వెంకట రామారావు, సంగీతం సాయి చందు, మల్లెడు, వెంకటేశ్వర్లు చల్లా నరసింహారావు, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, కామేపల్లి వీరయ్య, వీరేందర్, వేము అశోక్, ఉదయగిరి రామారావు, వేమిరెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మెదక్ జిల్లా, పెద్ద శంకరంపేట్, ఫిబ్రవరి 21, ప్రజా కలం ప్రతినిధి




పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.. ఎంఈఓ గా సాత్విక హెచ్ఎం గా అద్వీత ఆధ్వర్యంలో మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.. స్వయం పరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా మారి ప్రతిభతో పాఠాలు బోధించిన విద్యార్థులకు పాఠశాల హెచ్ ఎం శేఖర్ గౌడ్.. ఉపాధ్యాయులు అనురాధ.. నవనీతలు అభినందించారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్..



తల్లాడ ఫిబ్రవరి 21( ప్రజా కలం న్యూస్ ) తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రెంటపల్లి మరియన్న మనవళ్లు అన్నప్రశన్న వేడుక శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుగ్గినేని గోపయ్య, మల్లిడి వెంకటేశ్వర్లు, రెంటపల్లి ఏసోబు, స్థానికులు పాల్గొన్నారు.

## ఇద్దరిని హతమార్చిన మావోయిస్టులు

బీజాపూర్ : మావోయిస్టులు టీచర్ బామన్ కశ్యప్, గ్రామస్తుడు అనీష్ రామ్ ను గొంతు కోసి హత్య చేశారు. ఇంటి నుండి కొద్ది దూరంలో ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి గొంతు కోసి చంపారు. హత్యానంతరం ఇద్దరి మృతదేహాలను తీసుకువచ్చి గ్రామం సమీపంలో వదిలి వెళ్లారు. వారిద్దరూ పోలీసు ఇన్ఫార్మర్లనే నెపంతో హత్య చేసినట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ తూర్పు బస్తర్ డివిజన్ కమిటీ ఈ హత్యలకు పాల్పడ్డట్టు సమాచారం. ఈ సంఘటన గురించి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు.

## వైభవంగా అయిజ జాతర

జోగులాంబ : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి..బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడానికి పెద్ద సంఖ్యలో వేలాదిగా జనాలు తరలివస్తున్నారు.. ఈ ఉత్సవాలు మహాశివరాత్రి వరకు కొనసాగుతాయి.. జాతర ఉత్సవాల పురస్కరించుకొని ప్రజలను ఆకట్టుకునేలా ప్రతిరోజు ఒక్కో కార్యక్రమం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి నిర్వహిస్తున్నారు.. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చేతి రాళ్ళు, గుబ్బలు గుబ్బల గుండ్లు ఎత్తు పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలలో 10 మంది పాల్గొన్నారు.

## మంచు దుప్పట్లో యాదాద్రి దేవాలయం

యాదాద్రి : ప్రకృతి అందాలు సప్త శిఖరాలను తాకుతూ వెళ్లడం ఎంతో కనువిందు చేసింది యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం ప్రకృతి ఒడిలో ఊయలలోకింది ఉదయాన్నే మంచు దుప్పటి కప్పేసింది ప్రధాన ఆలయం అందాలు రెండు కన్నులతో చూడాలంటే ఎంతో పుణ్యం చేసుకొని ఉండాలి.. మహా విమాన రాజగోపురం బంగారు తాపడం పూర్తి కావడం జరిగింది. మహా కుంభాభిషేకానికి వేల సమయం ఈనెల 23వ తేదీన జరగనుంది.. ఆలయ మాడవీధులు పూర్తిగా మంచుతో కప్పుకపోవడంతో పర్యాటకులు ఆ అందాలను వారి సెల్ఫోన్ లో బంధిస్తున్నారు.. మంచు పర్వతాలు గోపురాలను తాకి వెళ్లే విధంగా మంచు కురవడం జరిగింది.

## మైనారిటీలకు పెద్ద పీట వేస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

విజయవాడ : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లాహ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నారు. ఇమామ్, మౌజమ్ ల గౌరవేవతనాలకు నిధులు విడుదల చేసినందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ముస్లిం మస్జీదు కమిటీ ల తరుపున ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు. ఇమామ్ లకు రూ. 10 వేలు, మౌజమ్ లకు రూ. 5 వేలు పెంచినందుకు సీఎం, డిప్యూటీ సీఎం కు , చొరవ చూపించిన ఎంపి కేశినేని శివనాథ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు. కూటమి ప్రభుత్వంలో మైనారిటీ ల అభివృద్ధికై రూ 4,376 కోట్లు బడ్జెట్ కేటాయింపు జరిగింది ..మైనార్టీల అభివృద్ధికి టిడిపి కట్టుబడి వుంది. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్నా మైనారిటీ లకు పెద్ద పీట వేస్తున్న ఎన్డీయేయ కూటమి ప్రభుత్వం. జగన్ పాలనలో మైనారిటీ ల పథకాలు నిలిపివేసి విదేశీ విద్య, దుల్హన్ పథకాలను జగన్ నీరుకార్చాడని అన్నారు.

## పంట కాలువలో వ్యక్తి మృతి

సత్తెనపల్లి : ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు శివారు పంట కాలువలో వ్యక్తి అనుమానస్పద మృతి చెందాడు. ముప్పాళ్ల మండలం తురకపాలెం కు చెందిన మక్కెన ఇన్నయ్య(40) గా గుర్తించారు. తలపై తీవ్రగాయాలు, మృతి పై గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలం లో ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి బలవన్మరణం

మదనపల్లె : అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలంలో గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని బలవన్మరణం చెందడం కలకలం రేపుతోంది. మండలంలోని బసినికొండ పంచాయితీ, మొలకలదిన్నె క్రాసులో గుర్తు తెలియని వ్యక్తి గురువారం చెట్టుకు ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడు. స్థానికులు గుర్తించి మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సీఐ కళా వెంకటరమణ ఘటన స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

## నర్సింగ్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్..

### - విద్యార్దులు ఆసుపత్రికి తరలింపు

విశాఖపట్నం : పెందుర్తి నర్సింగ్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ కలకలం. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన విద్యార్థుల్లో భయాందోళనకు కారణమైంది. బుధవారం రాత్రి హాస్టల్లో నిర్వహించిన పార్టీ సమయంలో తీసుకున్న ఆహారంతో అనేక మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో లో ఐదుగురు నర్సింగ్ విద్యార్థులు తీవ్రమైన అస్వస్థతను అనుభవించడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు.

# రేషన్ కార్డుల పంపిణీకి అధికారుల చర్యలు




హైదరాబాద్ : తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీనికి అధికారులు చర్యలు చేపట్టారు. ఒకట్రెండు రోజుల్లో కీలక నిర్ణయం కూడా రానుంది. ఇప్పటికే కార్డు ఎలా ఉండాలనే విషయంపై ప్రభుత్వం ఓ క్లారిటీకి వచ్చినట్టు సమాచారం. డిజైన్‌ను ఓకే చేశారని టాక్ నడుస్తోంది. బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నట్టు ప్రధానమంత్రి ఫొటో మాత్రం పెట్టలేదని సమాచారం. చివరి నిమిషంలో ఏదైనా నిర్ణయం తీసుకుంటే తప్ప ప్రస్తుతానికి మాత్రం మోదీ ఫొటో లేకుండా కేవలం రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై బీజేపీ నేతలు ఎలా ఫైట్ చేస్తారో అన్న ఆసక్తి నెలకొంది. కార్డును కూడా చాలా భిన్నంగా డిజైన్ చేసినట్టు చెబుతున్నారు. గతంలో చేసినట్టు పెద్దగా చేయకుండా చిన్న ఏటీఎం కార్డులా డిజైన్ చేశారని అంటున్నారు. అందులోనే అందరి పేర్లు వచ్చేలా అని వివరాలు ఉండేలా స్మార్ట్ కార్డు మాదిరిగా ఉంటుంది. దీనిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని బోగట్టా. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. అందుకే లక్షల్లో జనం ఈ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. అందరికీ ఒకేసారి కార్డులు ఇవ్వాలంటే సమయం పడుతుంది. స్మార్ట్ కార్డులు అయితే త్వరగా ఇవ్వొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతోపాటు ఈ రేషన్ కార్డు వినియోగించుకొని మోసాలు చేసే వారికి చెక్ పెట్టాలని చూస్తోంది. నకిలీ బెడద లేకుండా, పక్కదారి పట్టకుండా తప్పు జరగకుండా ఈ స్మార్ట్ యూజ్ అవుతుందని అంచనా వేస్తోంది. వీటన్నింటికీ తోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కీలక ముందడుగు వేశామని కూడా చెబుతోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఆయా జిల్లాల్లో కాకుండా కోడ్ లేని జిల్లాల్లో పంపిణీనికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతానికి తెలంగాణలో కోడ్ లేని జిల్లాలు మూడే ఉన్నాయి. ఉమ్మడి హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో లేదు. అందుకే ఆ జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. మొదటి విడతలో ఒక్కో జిల్లాకు లక్ష కార్డులు పంపిణీ చేయబోతున్నారు. ఈ మేరకు ప్రింటింగ్ పనుల?లో అధికారులు బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మూడు జిల్లాలు అయ్యేసరికి ఎన్నికల కోడ్ తొలగిపోతుందని ఆ తర్వాత మిగతా రాష్ట్రమంతటా కార్డులు పంపిణీ ముమ్మరం చేస్తామని చెబుతున్నారు. రేషన్ కార్డుల అప్లికేషన్లు, రద్దీ, పంపిణీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పౌరసరఫరాల అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభలు, మీ సేవా కేంద్రాలు, కుల గణన ద్వారా వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా ప్రోసెస్ చేయాలని చెప్పారు. ఎక్కడా డూప్లికేషన్‌కు అవకాశం లేకుండా జాప్యం జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. అదే టైంలో అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వాళ్లు మరోసారి అప్లై చేయకుండా అవగాహన కల్పించాలని చెప్పారు.

**జిల్లాకు లక్ష చొప్పున పంపిణీకి సిద్ధం**

తెలంగాణలో త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పంపిణీ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్త కార్డులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా జిల్లాకు లక్ష కార్డులు చొప్పున పంపిణీ చేయనున్నారు. కొత్తగా రూపొందించి రేషన్ కార్డులు ఏటీఎం కార్డు మాదిరిగా ఉండబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేవంత్ రెడ్డి ఫొటోతో ఈ కార్డులు వస్తాయని అంటున్నారు. ఈ కార్డులు చాలా స్మార్ట్‌గా ఉంటుందని దానిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్ వల్ల ఆ కార్డు వివరాలు వెంటనే తెలుసుకునే వీలుంటుందని అంటున్నారు. ఏటీఎం కార్డులా ఉంటే క్యారీ చేయడం సులభం అవుతుందని చెబుతున్నారు. జేబులో పెట్టుకొని క్యారీ చేయడానికి వీలు అవుతుందని వెల్లడించారు. త్వరగా చినిగిపోదని మన్నిక ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఆ కార్డు వివరాలు త్వరగా తెలుసుకునేందుకు దానిపై క్యూఆర్ కోడ్ కలిగి ఉంటుమంది. ఈ కార్డులో ఎడమ వైపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో ఉంటుంది. కుడివైపున పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటో ఉంటుంది. మధ్యలో తెలంగాణకు చెందిన లోగో ఉంటుంది. ఇందులో ముందు వైపు కుటుంబ సభ్యులు వివరాలు ఉంటాయి. వారి పేర్లు, వయసు, పుట్టిన తేదీలు ఉంటాయి. అంతేకాకుండా దాని వెనుకాల లబ్ధిదారుడి పేరు చిరునామా, రేషన్ దుకాణం వివరాలు కూడా ముద్రిస్తారు. డీలర్ కాంటాక్ట్ నెంబర్, రేషన్ షాపు సమయాన్ని ముద్రిస్తారు. దీన్ని బయోమెట్రిక్‌తో అనుసంధానించనున్నారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు అంశంపై రివ్యూచేశారు. గతంలో చాలా వేదికపై దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇస్తే ఇంకా ఎందుకు మీ సేవ కేంద్రాల వద్ద జనం ఎగబడుతున్నారని అధికారులను ప్రశ్నించారు. అప్లై చేసిన వాళ్లే పదే పదే చేస్తున్నారని అందుకే మీ సేవ కేంద్రాల వద్ద పరిస్థితి గందరగోళంగా ఉందని తెలిపారు. మీ సేవ కేంద్రాల వద్ద రద్దీ తగ్గించి ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారులకు కార్డుల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాటిని తప్పించాలని సూచించారు. కోడ్ అమలులో లేని జిల్లాల్లో పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తైనందున ఆయా గ్రామాలకి కూడా లిస్టులు వెళ్లిపోయాయి. ఆన్‌లైన్‌లో కూడా లిస్ట్‌లో పేర్లు చూసుకునే వెసులుబాటు కల్పించారు. ఒకసారి పంపిణీ ప్రక్రియ ప్రారంభమైతే... ఇంకా అర్హులు ఉంటే అప్లై చేసుకుంటారు. అప్పుడు ఇంత రద్దీ ఉండబోదని ప్రభుత్వం భావిస్తోంది.

# చిక్కుల్లో మోనాలిసా..

ముంబై : యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతోంది. ఈ కుంభమేళాకు వచ్చిన చాలామంది సామాన్యులు ఓవర్‌నైట్‌లోనే వైరల్‌గా మారారు. అలా వచ్చి సెలబ్రిటీగా మారిపోయింది మోనాలిసా. కుంభమేళాలో పూసల దండలు అమ్ముకునేందుకు వచ్చిన మోనాలిసా ఒక్కసారిగా నెట్టింట వైరల్ అయిపోయింది. ఈ నీలికళ్ల సుందరి ఓవర్ నైట్‌లోని సోషల్ మీడియా క్వీన్‌గా మారింది. ఆమె ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈమె రిస్క్‌లో పడ్డట్టు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఇటీవల మోనాలిసా క్లారిటీ ఇచ్చింది. కుంభమేళా మోనాలిసాను చూసిన డైరక్టర్ సనోజ్ మిశ్రా ఆమె ఇంటికి వచ్చి సినిమా ఆఫర్ ఇచ్చారు. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' పేరుతో ఓ సినిమా చేస్తున్నానని.. అందులో కుంభమేళా మోనాలిసా హీరోయిన్‌గా నటిస్తోందని తెలిపాడు. ఇది విన్న వారంతా ఓవర్‌నైట్‌లోనే మోనాలిసా దశ తిరిగిపోయిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ఆమె న్యూ లుక్‌లో దిగిన ఫోటోలు బయటకు వచ్చాయి. అలాగే తాజాగా మోనాలిసా ఓ బ్రాండ్ ప్రమోషనల్ ఈవెంట్‌కు హాజరయ్యింది. ఇదిలా ఉంటే.. తాజాగా నిర్మాత జితేంద్ర నారాయణ్ మోనాలిసా రిస్క్‌లో ఉన్నట్టు చెప్పాడు. మోనాలిసా దర్శకుడు సనోజ్ మిశ్రా ట్రాప్‌లో పడిందని ఆరోపించాడు. అతడి దగ్గర సినిమాను నిర్మించేందుకు సరిపడా డబ్బులు లేవని, ఫేమ్ కోసమే అతడు మోనాలిసాను తిప్పుకుంటున్నాడని ఘాటైన వ్యాఖ్యలు చేశాడు. ఇక తాజాగా వీటిపై మోనాలిసా క్లారిటీ ఇచ్చింది. సనోజ్ మిశ్రాపై వస్తున్నా వార్తల్లో నిజం లేదని.. అవన్నీ వట్టి పుకార్లేనని కొట్టిపారేసింది. తానెవ్వరి ట్రాప్‌లో పడలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం తను మధ్యప్రదేశ్‌లోని యాక్టింగ్ స్కూల్‌లో నటన నేర్చుకుంటున్నానని.. తనతో తన కుటుంబం కూడా ఉందని స్పష్టం చేసింది. సనోజ్ ఎప్పుడూ తనను కూతురులా చూసుకుంటారని.. ఆయన చాలా మంచి మనిషి అని చెప్పుకొచ్చింది కుంభమేళా మోనాలిసా.

# ఏడాదికి రెండు సార్లు సీబీఎస్ఈ పరీక్షలు

న్యూఢిల్లీ : విద్యార్థులకు సెంట్రల్ బోర్ట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్సీ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్సీ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట. ఏడాదికి రెండుసార్లు నిర్వహించే బోర్డు పరీక్షల్లో.. విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధిస్తే, వాటినే పరిగణనలోకి తీసుకొంటారు. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లోనే ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో తమ మార్కులను మెరుగుపర్చుకోవడానికి పాసైన విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విధానం అమలులో ఉంది. అయితే తాజా విధానం అమల్లోకి వస్తే రెండు బోర్డు పరీక్షల మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) ప్రవేశాలపై దీని ప్రభావం ఏ మాత్రం పడకుండా నూతన విద్యా క్యాలెండర్‌ను రూపొందించే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవడానికి తగిన సమయం లభిస్తుంది. ఏడాదికి 2 సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించే విధానం 2026 నుంచి అమలు చేసేందుకు కేంద్రం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది.

# కేసీఆర్ పై కేసు పెట్టిన వ్యక్తి... రాజాలింగం... దారుణ హత్య

కరీంనగర్ : తెలంగాణలో దారుణం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ భర్త రాజ లింగమూర్తిని కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేసి చంపేశారు గుర్తు తెలియని వ్యక్తులు. ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు ఆయన మృతి చెందాడు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు పలువురిపై భూపాలపల్లి కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి రాజలింగమూర్తి. దీంతో మూర్తి హత్య వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కేసు వేసిన భూపాలపల్లికి చెందిన 47 ఏళ్ల రాజలింగమూర్తి. కోర్టు అప్పట్లో కేసీఆర్, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. దీంతో లింగమూర్తి పేరు తెలుగులోకి వచ్చింది . రాజలింగమూర్తి దారుణహత్యకు గురయ్యాడు. ఆయనను హత్య చేయడానికి కారణమేంటి? రాజకీయ కక్షలే కారణమా? ఏమైనా భూతగాదాలు ఉన్నాయా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. ఈ వ్యవహారంపై రకరకాల వార్తలు వెలుగులోకి వస్తున్నాయి ఏడున్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రాజలింగమూర్తిపై దాడి చేశారు. తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో ఆయన్ని అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈయనపై గతంలో భూతగాదాల కేసులు నమోదయ్యాయి. హత్యకు సంబంధించి రకరకాల కారణాలు బయటకు వస్తున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. రాజలింగమూర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ భర్త. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి ఆమె బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఏం జరిగిందో తెలీదుగానీ కొద్దినెలల తర్వాత నాగవెల్లి సరళను కారు పార్టీ బహిష్కరించారు. బాధితుడి కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాజలింగమూర్తి తన స్వగ్రామం జంగేడులో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లాడు. టూ వీలర్స్‌పై భూపాలపల్లికి తిరిగి వస్తున్నాడు. అయతే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డును దాటుతున్న సమయంలో దాదాపు ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు క్యాంపులు ధరించి ఆయన్ని చుట్టుముట్టారు. పలు ప్రశ్నలు లేవనెత్తారని తెలుస్తోంది. ఈ క్రమంలో వాళ్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పట్టరాని కోపంతో తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో రాజలింగమూర్తిని నరికి చంపేశారు దుండగులు. రక్తపు మడుగులో ఆయన పడిపోయాడు.

బలమైన కత్తిపోట్ల కారణంగా పేగులు బయటకు వచ్చాయి. తలకు బలమైన గాయం అయ్యింది. హత్య విషయం తెలియగానే స్థానికులు ఆయన్ని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు. రాజలింగమూర్తి హత్యపై ఆయన కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక మాజీ ఎమ్మెల్యే , మాజీ సర్పంచి , వార్డు మాజీ కౌన్సిలర్ కారణమని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని రాజలింగమూర్తి భార్య సరళ, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో రాత్రి బైఠాయించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. రాజలింగమూర్తి హత్యకు భూ తగాదాలే కారణమనే వాదన సైతం లేకపోలేదు. రెండు దశాబ్దాలుగా వరంగల్‌కు చెందిన ఓ న్యాయవాది ద్వారా భూ సమస్యలను పరిష్కరించేవాడు రాజలింగమూర్తి. గతంలో ఆయనపై పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాలతో పర్యావరణం దెబ్బతింటోందని సింగరేణిపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి రాజలింగమూర్తి.

# కేశవ్ కుంజ్ ప్రారంభించిన మోహన్ భగవత్

న్యూఢిల్లీ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కొత్త కార్యాలయం 'కేశవ్ కుంజ్'ను చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. ఝండేవాలన్‌లోని కార్యాలయంలో నిర్వహించిన 'కార్మికుల సమావేశం'లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే కూడా పాల్గొన్నారు. ఆయనతో పాటు సంస్థలోని ఇతర సీనియర్ అధికారులు, ఆర్ఎస్ఎస్‌తో అనుబంధ సంస్థల అధికారులు, స్వచ్ఛంద సేవకులు కూడా హాజరయ్యారు. కొత్త ఆర్ఎస్ఎస్ కార్యాలయం సాంప్రదాయ భారతీయ నిర్మాణ శైలిని ఆధునిక సౌకర్యాలతో మిళితం చేస్తుంది. ఇందుకు తగ్గట్టుగా వైభవం చాటి చెప్పాలే ప్రతి ఒక్క ఆర్ఎస్ఎస్ సేవకులు నడుచుకోవాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండి, కులం, ప్రాంత, భాష బేధం లేకుండా హిందువులందరినీ ఒకటిగా చూడాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందూ ధర్మంలో ఎవరూ గొప్పవారు, ఎవరు తక్కువవారు కాదన్నారు. ప్రస్తుతం వివిధ కోణాల ద్వారా సంఘ్ విస్తరిస్తోందని ఆయన అన్నారు. సంఘ వాలంటీర్ ప్రవర్తన సమర్థవంతంగా, స్వచ్ఛంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు సంఘ్ పరిస్థితి మారిపోయిందని, దిశను మార్చకూడదని భగవత్ అన్నారు. శ్రేయస్సు అవసరం, అవసరమైనంత సంపద ఉండాలి. కానీ అది పరిమితుల్లోనే చేయాలి. శ్రీ కేశవ్ స్మారక కమిటీ పునరుద్ధరించిన ఈ భవనం చాలా గొప్పది, దాని గొప్పతనానికి అనుగుణంగా పని జరగాలని మోహన్ భగవత్ ఆకాంక్షించారు. సర్ సంఘ్‌చాలక్ జీ సంఘ్ ప్రారంభం నుండి మొదటి సర్ సంఘ్‌చాలక్ ఎదుర్కొన్న వివిధ ఇబ్బందులను ప్రస్తావించారు. నాగ్‌పూర్‌లో మొదటి కార్యాలయం 'మహల్' ప్రారంభం గురించి మాట్లాడారు. ఢిల్లీ దేశ రాజధాని కాబట్టి, ఇక్కడి నుంచే సమాచార వనరులు పనిచేస్తున్నందున, ఇక్కడ ఒక కార్యాలయం అవసరం ఉందని, ఆ అవసరం మేరకు ఇక్కడ ఒక కార్యాలయం నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ గొప్ప భవనం నిర్మాణంతో సంఘ వాలంటీర్ పని పూర్తి కాదని ఆయన అన్నారు. నిర్లక్ష్యం, వ్యతిరేకత మనల్ని జాగ్రత్తగా ఉంచుతాయని గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుతం అందుకు అనుకూలమైన వాతావరణం ఉంది. మనం మరింత అప్రమత్తంగా ఉండాలని మోహన్ భగవత్ సూచించారు. ఈ సందర్భంగా హాజరైన స్వచ్ఛంద సేవకులను ఉద్దేశించి సర్ సంఘ్‌చాలక్ జీ, కార్యాలయం మనకు పని చేయడానికి స్ఫూర్తినిస్తుందని, కానీ దాని పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ప్రతి స్వచ్ఛంద సేవకుడి విధి అని అన్నారు. కొత్త ఆర్ఎస్ఎస్ కార్యాలయం సాంప్రదాయ భారతీయ నిర్మాణ శైలితోపాటు ఆధునిక సౌకర్యాల కలయికను నిర్మించారు. ఈ భవనం దాదాపు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇందులో ఒక టవర్, ఆడిటోరియం, లైబ్రరీ, ఆసుపత్రి, హనుమాన్ ఆలయం కూడా ఉన్నాయి. ఈ అద్భుతమైన భవనం ప్రజా విరాళాల ద్వారా నిర్మించారు.

దీనికి 75,000 మందికి పైగా ప్రజలు విరాళాలు ఇచ్చారు. నిర్మాణ పనులు దాదాపు ఎనిమిది సంవత్సరాలు పట్టాయి. దాని మొత్తం ఖర్చు దాదాపు రూ. 150 కోట్లు. ఈ కొత్త ఖీూ కార్యాలయాన్ని గుజరాత్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ అనుప్ దేవ్ రూపొందించారు. ఇందులో, గాలితో కూడిన నిర్మాణం, సహజ కాంతి కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ మూడు స్తంభాలకు 'సాధన', 'ప్రేరణ', 'అర్చన' అని పేర్లు పెట్టారు. సంఘ్ కార్యాలయంలోకి అడుగుపెట్టగానే, ముందుగా గుర్తుకు వచ్చేది 'సాధన' టవర్, తరువాత 'ప్రేరణ', చివరకు 'అర్చన' టవర్.

# ఇల్లందు డిపో చెత్త బస్సులు..

## ప్రయాణికుల బేజారు.. - గర్భిణిలు, వృద్ధులు, వికలాంగుల పరిస్థితి దారుణం

**ఊగిపోతున్న దారిలో బ్రేక్ డౌన్ - అయిన పట్టింపు లేని ఆర్టీసీ - డిపో చెకప్లకే పరిమితమౌతున్న ఆర్ఎం, డీఎం**

**తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టాలి : సీపీఐ(ఎం) - మేము ఉద్యోగులమే ఏమీ చేయలేం అంతా హెడ్ ఆఫీసే: డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్...**











భద్రాద్రి కొత్తగూడెం : ఆర్టీసీ ప్రవేశపెట్టిన చెత్త బస్సులు ఎక్కలేక ప్రయాణికులు బేజారవుతున్నారు. బస్సు విరిగిపోతుందా అన్నంత భయం వేస్తోందని ప్రయాణికులు తెలుపుతున్నారు. బస్సు రన్నింగ్లో బాడీ అంతా ఊగిపోతోంది. బస్సు అద్దాలు, టాప్, బడబడా టప టప శబ్దాలతో చెవులు చిల్లులు పడుతున్నాయి. రోడ్లమీద గుంతలు, స్పీడ్ బ్రేకర్లు దాటుతున్న సందర్భాలలో ప్రయాణికులను లేపి ఎత్తేస్తోంది. దీంతో గర్భిణీలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తల, కడుపు, బాడీ నొప్పులు వస్తున్నాయి అని అంటున్నారు. ప్రయాణికులు. చెత్త బస్సులు, డొక్కు బస్సులు ఎక్కిన సందర్భాలలో కొందరికి తల తిరుగుతూ వాంతులు కూడా చేసుకుంటున్నారు. దీనికి తోడు బస్సులు మధ్యలో బ్రేక్ డౌన్కు గురై మోరాయిస్తున్నాయి. ఇల్లందు బస్సు డిపో నుండి బస్సు రిపేర్ చేసే వరకు కొన్ని గంటల పాటు ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఈ డొక్కు చెత్త బస్సులకే ఎక్స్ప్రెస్ బోర్డులు. కొత్త బస్సులు ప్రవేశపెట్టాలని సీపీఐ(ఎం)తో పాటు ఇతర రాజకీయ పార్టీలు బస్ డిపో ఎదుట ధర్నాలు చేసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. డిపో చెకప్కే పరిమిత మౌతున్న ఆర్ఎం, డిఎం నెలకోసారి ఇల్లందు బస్సు డిపోకు వస్తూ చెకప్లకే ఖమ్మం ఆర్ఎం కొత్తగూడెం డిఎంలు పరిమితం అవుతున్నారని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు అంటున్నారు. ఏడాది పొడవునా డిపో ఆదాయ వ్యయాలు, సిబ్బంది పని విధానం, రికార్డుల పరిశీలనకేనా సందర్శనలు అంటున్నారు పట్టణ ప్రజలు, కొత్త బస్సులు, కొత్త రూట్లు, బస్సు డిపోలో డీజిల్ బంక్ ఏర్పాటు, ప్రయాణికులు, మహిళా కండక్టర్లు సిబ్బందికి సౌకర్యాల ఏర్పాటుపై శ్రద్ధ పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టాలి**

**- సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ**

పాత చెత్త, డొక్కు బస్సులు తొలగించి తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్ డిపో ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమస్యలు తీర్చడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. ఊగిపోతున్న బస్సులకు కనీసం రిపేరు కూడా చేయడం లేదని ఈ డొక్కు బస్సులే అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయన్నారు. మేము ఉద్యోగులమే ఏమీ చేయలేం మూడు నెలలు ఓపిక పట్టండి కొత్త బస్సులు వస్తాయి డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్ పాత చెత్త, డొక్కు బస్సులు, ప్రయాణికుల అవస్థలపై ఆర్ఎం సరిరాం నాయకన్ను నవతెలంగాణ ఫోన్లో సంప్రదించగా మీటింగ్లో ఉన్నాను సమస్యలు డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళమని చెప్పారు. సమస్యల వారి దృష్టికి తీసుకువెళ్లగా సమస్యలు ఉన్నాయి. మేము ఏమి చేయలేం, మేము ఉద్యోగులమే. రాజకీయ నాయకులం కాదు. అర్జెంటుగా బస్సులు కొనలేము పెట్టలేము. పాతవి రిప్లేస్మెంట్ చేసి కొత్త వాటికి ప్రతి పాదనలు పంపాం. అంతా ఆర్టీసీ హెడ్ ఆఫీస్ నుంచే నిర్ణయాలు కావాలి, మూడు నాలుగు నెలలు పడుతుంది. ఓపిక పట్టాలని అన్నారు.

# 22 లక్షలకే టెస్లా కార్..

న్యూఢిల్లీ : దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం. భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ సమయంలో ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లతో భేటీ అయ్యారు. దీంతో భారత్ లోకి టెస్లా ఎంట్రీ ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని వివిధ విభాగాల్లో ఆ కంపెనీలో పని చేసేందుకు ఉద్యోగుల కోసం టెస్లా అన్వేషణ మొదలు పెట్టింది. అందుకు ఉద్యోగ ప్రకటనలను కూడా చేసింది. ప్రస్తుతం టెస్లా ఎప్పుడెప్పుడు భారత్ లోకి అడుగు పెడుతుందా అని చాలా మంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నెల నుంచి కార్ల ప్రియులకు టెస్లా కార్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రకటించింది. దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మె?దటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం. టెస్లా కంపెనీ తన కార్ల ఆవిష్కరణ, అద్భుతమైన పనితీరు, పర్యావరణానికి హాని తలపెట్టకుండా ఉండడం, అత్యాధునిక డిజైన్, ఫీచర్ల కారణంగా అమెరికాలో ప్రజాదరణ పొందింది. దాంతో పాటు అక్కడి ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలు, విస్తృతమైన సూపర్ చార్జర్ నెట్‌వర్క్ ల కారణంగా టెస్లా కార్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. కంపెనీ యజమాని అయిన ఎలోన్ మస్క్ తరచూ సోషల్ మీడియా ద్వారా టెస్లా కంపెనీ కార్ల గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తూనే ఉంటాడు. దీంతో జనాల్లో ఎప్పుడూ ఈ కారు గురించిన చర్చలు నడుస్తూనే ఉంటాయి. వాస్తానికి కొన్నేళ్లుగా భారత్ మార్కెట్లో తమ వాహనాలను అమ్మాలని టెస్లా చూస్తుంది. ఎట్టకేలను కంపెనీ నిరీక్షణకు తెరపడింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నుంచి దేశంలో టెస్లా కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే.. ప్రస్తుతానికి దేశీయంగా ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించడం, ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కండీషన్లను పక్కనపెట్టి.. బెర్లిన్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన వాహనాలను దేశంలో కంపెనీ విక్రయించనుంది. ఇందుకోసం ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబైలలో షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఢిల్లీలోని ఏరోసిటీలో షోరూమ్ లను ఏర్పాటు చేయనుంది టెస్లాటెస్లా తనకార్ల కోసం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడుతుంది. ఈ కార్లు ఒక్క సారి ఫుల్ చార్జీ చేస్తే ఎక్కువ దూరం ప్రయాణించగలవు. ఎలక్ట్రిక్ కార్లు కావడంతో పర్యావరణానికి కూడా హాని కలిగించవు. దీంతో పాటు కంపెనీ లాంగ్-రేంజ్ బ్యాటరీలు, సూపర్ చార్జర్ నెట్‌వర్క్‌లు, డ్రైవర్- ఫ్రెండ్లీ సిస్టమ్ ఏర్పాటు చేసింది. ఇవన్నీ ఉండడం వల్లే టెస్లా కార్లకు అంత క్రేజ్ ఏర్పడింది. సాధారణంగా భారత్ లో జనాభా ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. అందుకే ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మార్కెట్ విస్తృతంగా ఉంటుంది. పైగా ఇక్కడ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ గా తీసుకుని టెస్లా తన కార్లను ఇక్కడ ప్రవేశ పెట్టాలని భావిస్తోంది.

# కుక్కల దాడిలో జింకకు గాయాలు

నల్గొండ : మర్రిగూడెం మండలం దామెర భీమానపల్లి గ్రామ శివారులో ఓ రైతు వ్యవసాయ భూమిలో దారుణం చోటు చేసుకుంది. గురువారం ఉదయం 9 గంటల సమయంలో అక్కడ సంచరిస్తున్న వీధి కుక్కలు జింక ను వేటాడాయి. వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉన్న రైతులు ఘటనను చూసి జింకను కాపాడారు. కుక్కల దాడిలో గాయలపాలై కొట్టుకుంటున్న జింకను పరిశీలించి వెటర్నరీ డాక్టర్ కు సమాచారం ఇచ్చి వైద్యం అందించారు. మండల అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. జింకను అటవీ శాఖ అధికారులు అప్పగించారు. మెరుగైన వైద్యం కోసం ఆటో సహాయం తో మండల వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు.

## నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు అమర్చిన 250 సైలన్సర్ను సీజ్ చేసిన పోలీసులు

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆధ్వర్యంలో రోడ్డు రోలరుతో సైలన్సర్లను ధ్వంసం చేసిన ట్రాఫిక్ పోలీసులు

విజయనగరం : వాహనాలకు సైలన్సర్స్ ను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, చట్టాన్ని ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు, వాహనాదారులకు రూ. 10వేలు జరిమానా విధిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు అమర్చిన సైలన్సర్స్ ను తొలగించి, వాటిని మళ్ళీ వాహనదారులు వినియోగించకుండా వాటిని రోడ్డు రోలర్ ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ద్విచక్ర వాహనాలను సంబంధిక వాహన తయారీ కంపెనీలు ప్రత్యేకంగా డిజైన్ చేసి, సైలన్సర్స్ ను అమరుస్తారని, వీటిని మార్పు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటీవల కాలంలో యువత తమ ద్విచక్ర వాహనాలకు సైలన్సర్స్ మార్పులు చేస్తూ, పెద్ద శబ్దాలతో ఇతర వాహనదారులను, ప్రజలు, పాదచారులను, పిల్లలు, హృద్రోగులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వీటిని నియంత్రించుటలో భాగంగా గత ఆరు మాసాల్లో ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో పలుమార్లు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఇండోర్, పంజాబ్, రాకెట్ పేర్లుతో అమర్చిన 250 సైలన్సర్స్ ను మెకానిక్ సహకారంతో తొలగించామన్నారు. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా సైలన్సర్స్ ను అమర్చినందుకుగాను ఒక్కొక్కరికి రూ. 1000/- చొప్పున రూ. 2,50,000/- లను జరిమానా విధించామన్నారు. తొలగించిన సైలన్సర్స్ ను మళ్ళీ వాహనదారులు వినియోగించకుండా ఉండేందుకుగాను వీటిని రహదారిపై వేసి, రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భవిష్యత్తులో ఇదే తరహా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ప్రత్యేక డ్రైవ్లు చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు ఉన్న సైలెన్సర్లను తొలగిస్తామన్నారు. అంతేకాకుండా, కొత్త మోటారు వాహన చట్టం ప్రకారం ఈ తరహా సైలన్సర్స్ ను అమర్చిన వాహనాలను సీజ్ చేయడంతోపాటు, ఆయా వాహనదారులకు రూ. 10వేలు జరిమాన విధిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.

# తుంగభద్రలో మునిగి మహిళా డాక్టర్ మృతి

బెంగళూరు : ఆ మహిళా వైద్యుల బృందం చేసిన విహార యాత్ర విషాదయాత్రగా మిగిలింది. సరదాగా ఈతకు దిగితే వారిలో ఒకరు గల్లంతయ్యారు. సహాయక బృందాలు రంగంలోకి దిగినా అప్పటికే ఆలస్యమైంది. మృతదేహాన్ని మాత్రమే వెలికి తీయగలిగారు. కర్ణాటకలోని కొప్పల్ జిల్లాలోని తుంగభద్ర నది వద్ద ఈ విషాదం జరిగింది. మృతురాలు హైదరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల యువ వైద్యురాలు అనన్య రావు. అనన్య రావుకు ఈత అంటే సరదా. తన స్నేహితులు సాత్విన్, హాషితలతో కలిసి ఆమె హంపీ టూర్‌కు వెళ్లారు. అక్కడ పర్యాటక ప్రాంతాల్లో విహరించి.. మంగళవారం రాత్రి నణాపుర గ్రామంలోని ఓ అతిథి గృహంలో బస చేశారు. బుధవారం మధ్యాహ్నం ఈత కొట్టేందుకు తుంగభద్ర నదికి వెళ్లారు. ఈత కొట్టడాన్ని ఇష్టపడే అనన్యరావు ఏకంగా 25 అడుగుల ఎత్తు నుంచి నీళ్లలోకి దూకారు. ఆ సమయంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఆ ఉధృతిలో ఆమె కొట్టుకుపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

# బిఆర్ఎస్ తీరు, కేటీఆర్ వైఖరిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫైర్

రాజన్న సిరిసిల్ల : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్, కేటీఆర్ లపై మండిపడ్డారు. బిఆర్ఎస్ బరితెగించి వ్యవహరిస్తుంది. అధికారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ క్షమాపణ చెప్పాలి. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మీద అనేక ఆరోపణ చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని 1000 ఎకరాల భూముల ఆక్రమణకు గురయ్యింది. వాటిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో వ్యక్తిగత జీవితంలో తొంగి చూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ లో మీరు వ్యక్తిగతంగా సినిమా తొంగిచూడలేదా? కలెక్టర్‌పై ఎలాంటి కేసు లేదని నేను మీడియాలో చూశాను. కలెక్టర్ పై కేసులు లేనప్పుడు వ్యక్తి గతంగా అవమాన పరిచినదుకు క్షమాపణ చెప్పాలి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా టీ పాయింట్ ఫ్లెక్స్ లో కేటీఆర్ ఉంటే తొలగించినందుకు కలెక్టర్ పై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. పదేళ్ల అవినీతి అక్రమ పాలనలో అనేకమంది కార్యకర్తలపై కేసులు నమోదు చేసిన భయపడలేదు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది. డబుల్ బెడ్రూం లో జరిగిన అవినీతిని బయట తీస్తున్నందుకు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు.

# ఒకరితో ప్రేమ.. మరొకరితో పెళ్లి

**పోలీస్ కానిస్టేబుల్ భాగోతం - ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం**

సూర్యాపేట : మూడేళ్లుగా.. తనను ప్రేమించనని తాను లేకుంటే జీవించలేనని మాయమాటలు చెప్పాడు. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మన్నాడు.. మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు ఓ పోలీస్ కానిస్టేబుల్. ఇది తెలిసిన ప్రేమించిన యువతి.. ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురంలో చోటుచేసుకుంది. లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు . హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమలను నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి.. ప్రేమలోకి దించినట్లు బాధితురాలు అంటుంది. మనం ఇద్దరం పెళ్లి చేసుకుందామని యువతి అనడంతో.. పెళ్లికి ఇప్పుడెందుకు తొందర.. నేను ఉద్యోగం ఇప్పిస్తా.. కొన్ని డబ్బులు ఖర్చయితాయని చెప్పి.. యువతి దగ్గరి నుంచి డబ్బులు సైతం తీసుకున్నాడట. తీరా నాగరాజు వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి.. ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో.. గ్రామస్తుల సహకారంతో ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తోంది సదరు యువతి. తనకు న్యాయం చేయాలని బాధితురాలు అంటుంది.

# పరికి చెరువు ఆక్రమణలు తొలగింపు

### - చెరువు ఎఫ్టీఎల్ పరిధి కబ్జాలపై హైడ్రా కొరడా

మేడ్చల్ – మల్కాజిగిరి : కుత్బుల్లాపూర్ మండలంలోని పరికి చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న రెండు కట్టడాలతో పాటు.. పునాదుల దశలో ఉన్న మరో రెండు నిర్మాణాలను హైడ్రా తొలగించింది. పరికిచెరువు 60 ఎకరాలకు పైగా ఉండేదని.. ఇప్పటికే చాలావరకు కబ్జా అయ్యిందని హైడ్రాకు పరికి చెరువు పరిరక్షణ సమితి పిర్యాదు చేసింది. ఇక్కడ స్థానిక నాయకుడిగా చెలామణి అవుతున్న బాలకృష్ణ అనే వ్యక్తి ప్రభుత్వ భూమితో పాటు చెరువులోని ఎఫ్టీఎల్ పరిధిలోని భూమిని ప్లాట్లుగా నోటరీపై అమ్మేస్తున్నారని ఫిర్యాదు చేసింది. కొనేవాళ్లు, అమ్మే వాళ్లు ఇలా ఇరుపక్షాల ఆధార్ కార్డుల ఆధారంగా నోటరీ చేసి బాలకృష్ణ అతని అనుచరులు ఇక్కడ దందాలు చేస్తున్నారంటూ ఫిర్యాదులు అందాయి. అక్కడ పాఠశాల మైదానం పేరుతో వెయ్యి గజాలకు పైగా బాలకృష్ణ అక్రమించారని.. మైదాన నిర్మాణాలు కూడా అక్రమమని స్థానికులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పరికిచెరువు పరిధిలో జరుగుతున్న కబ్జాలన్నిటిపైనా హైడ్రా పూర్తి స్థాయి విచారణ చేపట్టింది. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులతో పరిశీలించిన దరిమిలా.. పరికి చెరువులోని ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణ దశలో వాటిని గుర్తించి గురువారం కూల్చివేతలను హైడ్రా చేపట్టింది. పరికిచెరువుకు ఆనుకుని ఉన్న భూదేవి, షిరిడీ హిల్స్వైపు నుంచి ఆక్రమణల పర్వం కొనసాగింది. ఇప్పటికే నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి వెళ్లకుండా.. నిర్మాణదశలో ఉన్న వాటినే హైడ్రా తొలగించింది. 50 గజాల స్థలాన్ని రూ. 15 లక్షలకు కొన్నామని.. తక్కువ ధరకు దొరుకుతోందని.. ఇది ఎఫ్టీఎల్ పరిధిలోకి వస్తోందని తమకు తెలియదని బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు.



# అగ్రరాజ్యానికి కేసీఆర్

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా అడుగులు వేయకుంటే పార్టీ మటాష్ అవుతుందని భావించారట పెద్దాయన. ఆ విధంగా అడుగులు వేసినట్టు కనిపిస్తోంది. బీసీల అంశం పార్టీలో ఏ మాత్రం ప్రస్తావనకు రాకుండా జాగ్రత్త పడ్డారు. ఈ క్రమంలో పాత అంశాలను ప్రస్తావించినట్టు కొందరు నేతలు చెబుతున్నారు. పార్టీలో ఇప్పటివరకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒక్కరే ఉన్నారు. ఆ సంఖ్యను నాలుగుకు చేర్చాలని నిర్ణయం తీసుకున్నారట పార్టీ అధినేత. ఇప్పటివరకు కేటీఆర్ ఒక్కటే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండేవారు. కేటీఆర్‌తోపాటు మరో ముగ్గురికి అవకాశం కల్పించనున్నా రట. వారిలో మహిళలకు ఎక్కువగా ఛాన్స్ ఉందని పార్టీ వర్గాల మాట. ఒకరు బీసీ, మరొకరు ఎస్సీ, ఇంకొకరు టాప్ కమ్యూనిటీకి చెందిన మహిళ ఉండనున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఇంతలా దిగజారి పోవటానికి మీరే కారణమని కొందరు సీనియర్లు తప్పుబట్టారని తెలుస్తోంది. తొలుత ఇంటి సమస్యలు సరిదిద్దుకుంటే, ప్రత్యర్థులకు ధీటుగా బదులు ఇవ్వవచ్చని చెప్పినట్టు సమాచారం. ఒకానొక దశలో యువనేతపై కేసీఆర్ కాసింత ఆగ్రహం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల మాట. ఇంటిని చక్కదిద్దుకునే పనిలో భాగంగా హాజరైన నేతల నుంచి అభిప్రాయసేకరణ చేశారు. పార్టీలకు అనుగుణంగా బహిరంగ సభ నిర్వహణ, కొన్ని కమిటీలకు ఇన్‌ఛార్జ్‌గా హరీష్‌రావుకు బాధ్యతలు అప్పగించారు కేసీఆర్. ఆ విషయాన్ని మీడియా సమావేశంలో కేటీఆర్ వెల్లడించారు. గత ఎన్నికల్లో మహిళలు బీఆర్ఎస్‌ను చావదెబ్బ కొట్టారని కేసీఆర్‌కు పలు నివేదికలు అందాయి. ఈ నేపథ్యంలో పార్టీలో మహిళలకు పెద్ద పీట వేయాలని నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో ప్రత్యేకంగా మహిళా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దానికి అధ్యక్షురాలిగా కవితను నియమించే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు కేసీఆర్ అమెరికా టూర్ వెళ్లాలని నిర్ణయించినట్టు పార్టీ వర్గాల మాట. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదిక తుది దశకు చేరింది. రేపో మాపో రేవంత్ ప్రభుత్వానికి అందజేయనుంది. ఈ నేపథ్యంలో ఆయన అమెరికా టూర్‌కి శ్రీకారం చుట్టడంపై పలు అనుమానాలు మొదలయ్యాయి. ఇందులోభాగంగా ఫామ్ హౌస్ నుంచి పార్టీ ఆఫీసుకు వెళ్లకుండా కేసీఆర్ పాస్‌పోర్టు ఆఫీసుకు వెళ్లారని అంటున్నారు. ప్రభుత్వం మారిన వెంటనే డిప్లమాటిక్ పాస్‌పోర్టును అప్పగిస్తారు మాజీ ముఖ్యమంత్రులు. ఏడాది తర్వాత డిప్లమాటిక్ పాస్‌పోర్టు ఇవ్వరని అంటున్నారు. ఈ క్రమంలో ఏపీ జగన్ విషయాన్ని గుర్తు చేశారు. ఇక కేసీఆర్ అమెరికాలో ఉండేందుకు రెండునెలలుగా తెర వెనుక ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కేసీఆర్ ఫారెన్ టూర్ వెళ్లడం పక్కాగా ఖాయమన్నమాట.

# కాంగ్రెస్ అంటేనే కరువు, కన్నీళ్లు

### కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం
### రాష్ట్రంలో యూరియా కొరత దురదృష్టకరం
### జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల : కాంగ్రెస్ పాలన అంటేనే కరువు, కన్నీళ్ళకి కేరాఫ్ అని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత– సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ దేశానికి వెన్నుముక గా రైతును భావించే ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ పాలనలో రైతు దుస్థితి అత్యంత దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన ఎరువులు,నీరు లేక రైతులు అరిగోస పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరం అన్నారు. కేసీఆర్ పాలనలో సకాలంలో ఎరువులు, విత్తనాలు, నీళు , కరెంట్ అంద జేశారని గుర్తు చేశారు. జగిత్యాల సభలో ఎన్నికల సమయంలో కేసీఆర్ మాట్లాడిన పరిస్థితిలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గొచరిస్తున్నాయని కాంగ్రెస్ కు ఓటేస్తే గోస పడుతారని, రైతులకు రుణమాఫీ, రైతు బంధు రాదని పేర్కొన్నరన్నారు. ఉమ్మడి సారంగాపూర్ మండలంలో ఇటీవల ఎండిన పంటలను చూశామని, టేలెండ్ గ్రామాలకు నీరందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి, మోరపల్లి లో తూములు మారమ్మత్తు చేయక నీరండే పరిస్థితి లేకపోవడంతో నీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సహకార సంఘాల పాలకవర్గాలు రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని యూరియా ఇండెంట్ కోసం డబ్బులు కట్టిన యూరియా సరఫరా చేయడం లేదన్నారు. బఫర్ స్టాక్ నిల్వలు కూడా లేక పోవడం, ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. అధికారులకు పంటల సాగు వివరాలు అందుబాటులో లేకపోవడం వల్లనే యూరియా నిల్వల పై అవగాహనా,అంచనా లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమీక్ష జరిపి యూరియాను అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. కేసీఆర్ పై ఉన్న కోపాన్ని రైతులపై చూపించవద్దని వసంత విజ్ఞప్తి చేశారు. రైతు బంధావుడు రేవంత్ రెడ్డి అని చెప్పి పార్టీ మారిన ఎమ్మెల్యే, రైతులు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు అవసరం అయిన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు, పంటలు కాపాడుకునేందుకు అవసరం అయిన నీళ్లను విడుదల చేసి పంటలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, సందీప్ రావు జగిత్యాల బిఆరెస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద రావు, నాయకులు కమలాకర్ రావు ,కల్లూరి హరీష్,గంగారెడ్డి,ఆది రెడ్డి, తదితరులున్నారు.

# తెలంగాణలో రంజాన్ రచ్చ

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో మార్పులు కనిపిస్తున్నాయి. మతం హైలెట్ అవుతోంది. అదే పనిగా కుల, మతాలను వాడేసుకుంటున్నారు మూడు పార్టీల నేతలు. తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంటపాటు వెసులుబాటు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీజేపీ రచ్చ ప్రారంభించింది. నిన్నటి వరకు బీసీ కుల గణనలో ముస్లిం బీసీలు అని పేర్కొడంపై బీజేపీ నేతలు మండిపడ్డారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అయితే బీసీ ముస్లింలు ఏంటి అని, తొలగించాలని డిమాండ్ చేశారు. దానిని తొలగిస్తే బీసీ రిజర్వేషన్ల పెంపు విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఇక తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటుపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవకాశం హిందువులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సడలింపు విధానం మొదలు పెట్టింది. పదేళ్లు కొనసాగించింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా పాత ఉత్తర్వులనే ఇచ్చింది. వారు స్పెసిఫిక్‌గా ఆ సమయంలో ప్రార్థనలకు వెళ్లాలి కాబట్టి అవకాశం కల్పిస్తున్నారు. గతంలో ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. కానీ ఈసారి బీజేపీ దీనిని తప్పుపడుతోంది. ప్రభుత్వం తీరుపై విమర్శలు చేస్తోంది. అలాంటి ఛాన్స ఇవ్వడం కరెక్ట్ కాందటున్నారు ఆ పార్టీ నేతలు. ముస్లింలకు అవకాశం ఇస్తే మీకేం ఇబ్బంది అంటున్నారని, హిందువులకు ఇవ్వలేదు కదా అంటున్నారు. ఇక్కడే అసలు రాజకీయం మొదలైంది. బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు అధికార కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హిందువుల పండుగలకు కూడా అవసరమైనప్పుడు వెసులుబాటు ఇస్తున్నామని చెబుతోంది. అయినా బీజేపీ హిందువులకు ఇవ్వడం లేదని గట్టిగా వాయిస్ వినిపిస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ఛామల కిరణ్‌కుమార్‌రెడ్డి వివరణ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. దీంతో చర్చను మరింత పెంచింది. అయితే కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే తీరు ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ముస్లింలకు వెసులుబాటు కల్పించడం కొత్తేమీ కాదు. కానీ బీజేపీ నేతలు కలిసివచ్చే అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. వచ్చే ఎన్నికలనాటికి బీజేపీ కాంగ్రెస్ మధ్యే పోటీ ఉండాలని బీజేపీ భావిస్తోంది. అప్పటి వరకు బీఆర్ఎస్‌ను బలహీనపర్చాలని రెండు జాతీయ పార్టీలు పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు పార్టీలు వీలు దొరికినప్పుడల్లా.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నాయి.

# విమర్శల నుంచి ప్రసంశల వైపుగా హైడ్రా..!



హైదరాబాద్ : హైదరాబాద్‌లో దశాబ్దాల చరిత్ర కలిగిన చెరువులను ఆక్రమణ కోరల నుంచి రక్షించే మహా సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా యాక్షన్ మొదలైన తొలిరోజుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎంతలా అంటే హైడ్రా హైస్పీడ్ యాక్షన్ ఏకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవ్వడమే కాదు, ప్రతిపక్షాలకు పోరాట అస్త్రాలను ఇచ్చింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ నేతృత్వంలో మొదటి నుంచి వేసిన ప్రతీ అడుగూ వివాదమే అయింది. ప్రతీ కూల్చివేతలో రాజకీయ రాద్ధాంతమే జరిగింది. నాగార్జున ఎన్‌కన్వెన్షన్ మొదలు బడా బాబుల భవంతులు, పేరు మోసిన నిర్మాణాల వరకూ ఎవర్నీ వదల్లేదు హైడ్రా. మీడియా ఉతికి ఆరేసినా, ప్రతిపక్షాలు ఏకిపారేసినా.. డోన్ట్ కేర్ అంటూ హైస్పీడ్ బుల్డోజర్‌లా దూసుకెళ్లింది. హైడ్రాకు హైకోర్టు బ్రేక్‌లు వేసింది. సెలవురోజుల్లో కూల్చివేతలు ఎందుకంటూ నిలదీసింది. నలువైపుల నుంచి వచ్చిన విమర్శలు ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి కారణంగా హైడ్రా స్పీడ్ తగ్గింది. వ్యూహం మారింది. ఇప్పుడు ఆచి తూచి అడుగులేస్తూ యాక్షన్‌లోకి దిగుతోంది. హైడ్రా కూల్చివేతల వల్ల ఎంతో మంది ఇళ్లు కోల్పోయారు. భారీ భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా మాత్రం మా లక్ష్యం చెరువుల పునరుద్దరణ, భావితరాల భవితవ్యం అంటూ చెప్పుకొస్తోంది. నేటికీ అదే సంకల్పంతో ముందుకు సాగుతోంది. తాజాగా జరిగిన ఓ ఘటన హైడ్రా లక్ష్యం సరైనదే, విమర్శలను ఎదిరించిన చేసిన పనిలో న్యాయమైందే అని నిరూపించింది. బతుకమ్మ కుంట చెరువు హైడ్రా చర్యలను సమర్థించింది. అంబర్‌పేట మండలం లోని బాగ్ అంబర్ పేటలో ఉన్న బతుకమ్మ కుంట చెరువు దాదాపు ఎనభై శాతంపైగా ఆక్రమణకు గురైంది. 16 ఎకరాలు చెరువు కాస్తా 5 ఎకరాలకు వచ్చింది. అది కూడా పూర్తిగా ముళ్లకంచెలతో నిండిపోయి. దీన్ని కూడా కబ్జాదారులు హస్తగతం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో స్థానికులు సమస్యను హైడ్రాకు చేరవేశారు. మా బతుకమ్మ కుంటను బతికించండి అంటూ వేడుకున్నారు. రంగంలోకి దిగిన హైడ్రా బుల్డోజర్‌లు ఈసారి చెరువు ఆక్రమించి ప్రాంతాన్ని వదిలేసి మిగతా ప్రాంతంలో ముళ్లకంచెలు తొలిగించేందుకు రెడీ అయింది. అలా బుల్డోజర్లు భూమిని తాకగానే గంగమ్మ ఉబికి వచ్చింది. ఇన్నాళ్లు నన్ను మింగిన ఆక్రమణలు, కబ్జా తిమింగలాల నుంచి రక్షించడానికే వచ్చావా హైడ్రా అంటూ ఆనందంతో పరవళ్లు తొక్కింది. ఇక్కడ చెరువు లేదు అన్నవాళ్ల నోళ్లు మూయించేలా బతుకమ్మకుంటలో దాగిన నిజం వెలుగులోకి వచ్చింది. తొలిరోజుల్లో హైడ్రా అయితే చెరువు ఆక్రమించి కట్టిన ఇళ్లు కూల్చివేసి 16 ఎకరాల చెరువును వెలుగులోకి తెచ్చేది కానీ మారిన హైడ్రా అలాంటి సాహసం చేయలేదు. మిగిలిన 5 ఎకరాలు బాగుచేసి చెరువును సుందరీకరణ చేసే పనిలో నిమగ్నమైంది. ఈ బతుకమ్మ కుంట చెరువు వద్ద ఉబికి వచ్చిన నీరు అనేక ప్రశ్నలకు సమధానం మాత్రమే కాదు... హైడ్రాను తిట్టిపోస్తున్న గొంతుకులకు ఆనకట్ట కట్టింది. హైడ్రా అన్ని చెరువులను రక్షిస్తే, పాతాళంలో దాగిన భూగర్భ జలాలు పైకి ఉబికి కుంటలు, చెరుల కొత్త జీవం పోసుకుంటే ఓసారి ఊహించండి. భారీ వర్షాలకు ముంపు అనే మాట కనుచూపుమేరలో వినపడదు. తాగునీటి సమస్యకు సైతం పరిష్కారం చూపడమేకాదు, భావి తరాలకు బంగారు భవిష్యత్ ఇవ్వొచ్చు. ఇదే కదా హైడ్రా చెప్పింది అని కొందరు అభిప్రాయపడుతున్నారు. అదేకదా ఇప్పుడు బతుకమ్మ కుంటతో రుజువైందని అంటున్నారు. అందుకే విమర్శించిన గొంతులు సైతం ఇప్పుడు వారెవ్వా హైడ్రా అంటున్నాయి.

# ఏప్రిల్ 27న బీఆర్ఎస్ బహిరంగసభ

హైదరాబాద్ : ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్ రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వర లోనే మహిళా కమిటీ లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగు తుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్న ట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు. తెలంగాణ సమాజం సామాజిక చారిత్రక అవసరాల దృష్ట్యా తెలంగాణ చరిత్ర ప్రసవించిన బిడ్డ బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాజకీయ అస్తిత్వ పార్టీగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తన చారిత్రక బాధ్యతను నిర్వహించిన తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణ సమాజం లోని అన్ని వర్గాలను చైతన్య పరుస్తూ, తెలంగాణ అస్తిత్వ పటిష్టతకు కృషి చేస్తూ, గతం గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను తిరిగి అవే కష్టాల పాలు కాకుండా, గత దోపిడీ వలస వాదుల బారిన పడకుండా, తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయం అందించే దిశగా సమస్త పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా పటిష్ట నిర్మాణం చేసి అటు పార్టీ విజయాన్ని.. ఇటు తెలంగాణ ప్రజల శాశ్వత విజయం కోసం సమాంతరంగా పని చేయాలని సమావేశంలో పాల్గొన్న నాయకులకు అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు. పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరం లోకి అడుగిడుతున్న నేపథ్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏడాది కాలం పాటు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థి, మహిళా సహా పార్టీ అనుబంధ విభాగాలను మరింత పటిష్ట పరచాలన్నారు. అందుకోసం సీనియర్ పార్టీ నేతలతో కూడిన సబ్ కమిటీ లను ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రారంభించాలన్నారు. తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని కేసీఆర్ అన్నారు. గత గాయాల నుంచి కోలుకున్న రాష్ట్రాన్ని మళ్లీ అదే స్థితికి కాంగ్రెస్ నేతలు తీసుకు వెళుతున్నారని.. మరోసారి దోపిడీ, వలస వాదుల బారిన పడకుండా తెలంగాణను కాపాడాలన్నారు. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందన్న కేసీఆర్.. సీఎంపై ప్రజల్లో ఇంతలా వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందను కోలేదన్నారు. తెలంగాణలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడి పోతుందని.. మనం ఏటా ఆదాయం పెంచుకుంటూ వెళ్లామన్నారు. అదే అధికారులు ఉన్నారు కానీ.. ఈ ప్రభుత్వానికి పని చేయించుకోవడం రావడం లేదన్నారు..

# భారత్ లో 30 శాతానికి పైగా తగ్గిన ఆత్మహత్యల మరణాల రేటు

న్యూ డిల్లీ ;భారతదేశంలో ఆత్మహత్యల మరణాల రేటు 30 శాతానికి పైగా తగ్గిందని ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్ అధ్యయనం తాజాగా వెల్లడించింది. ఆత్మహత్య మరణాల రేటు 1990లో లక్ష జనాభాకు 18.9గా ఉండేదని పేర్కొంది. అయితే 2019లో అది లక్ష జనాభాకు 13.1 శాతానికి, 2021లో లక్ష జనాభాకు 13 శాతానికి పడిపోయినట్లు వెల్లడించింది. 1990 నుంచి 2021 వరకూ భారత్‌లో ఆత్మహత్యల మరణాల రేటు 31.5 శాతానికి తగ్గినట్లు పేర్కొంది. లాన్సెట్ అధ్యయనం ప్రకారం.. ఆత్మహత్యల ద్వారా మరణాల రేటు తగ్గడం మగవారి కంటే ఆడవారిలోనే ఎక్కువగా కనిపించింది. 1990లో స్త్రీలలో ఆత్మహత్య మరణాల రేటు లక్ష జనాభాకు 168 శాతంగా ఉండగా.. అది 2021లో లక్ష జనాభాకు 103 శాతానికి తగ్గింది. ఇక 1990లో పురుషుల ఆత్మహత్యల రేటు లక్ష జనాభాకు 20.9 శాతంగా ఉంది. 2021 నాటికి అది లక్ష జనాభాకు 15.7కు తగ్గింది. '2020లో భారతదేశంలో అత్యధిక ఆత్మహత్యల మరణాల రేటు విద్యావంతులైన మహిళల్లోనే కనిపించింది. ఇందుకు కారణం కుటుంబ సమస్యలే' అని యూఎస్ వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్ పరిశోధకులు తెలిపారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఏటా సుమారు 740,000 ఆత్మహత్యలు నమోదవుతున్నాయి. అంటే సగటున ప్రతి 43 సెకన్లకు ఒకరు సూసైడ్ చేసుకుంటున్నారన్నమాట. గత మూడు దశాబ్దాల్లో వయస్సు- ప్రామాణిక మరణాల రేటు దాదాపు 40 శాతానికి తగ్గింది. లక్ష జనాభాకు 15 మరణాల నుంచి లక్ష జనాభాకు 9 మరణాలకు చేరింది.

# మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

నల్గొండ : మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు నల్లగొండ జిల్లా పోలీసులు. ఇటీవల హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారి వెంట ఓ దాబా ముందు ఆగిన ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికుడి బ్యాగ్ నుంచి 25 లక్షల దొంగతనం జరిగింది. ఈ కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు, హోటల్ లోని సిసి కెమెరాలను పరిశీలించగా.. ఓ కారులో వచ్చిన నలుగురు దుండగులు.. ట్రావెల్స్ బస్సులోకి వెళ్లి.. రెండు నిమిషాల్లోనే బ్యాగు తో తిరిగి కారులో ఎక్కి పరారైన దృశ్యాలు కనిపించాయి. ఇది అంతర్:రాష్ట్ర దొంగల ముఠా పని అని పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

# ఏపీలో హాట్ పాలిటిక్స్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్‌ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి.? జూతిఇ.బిలితిబిబివతీ.ఇనీఎ/ని99బిజీటూబ0ఈకొత్తప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్. టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్లు కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బందు పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్దాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కుపని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసంజగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

# మిర్చి ధర ఎందుకు పడిపోయింది

గుంటూరు : ధరల చదరంగంలో మిర్చి రైతులు నిలువునా దగా పడ్డారు. కాచుకొని కూర్చున్న వ్యాపారులు.. అదును చూసి దెబ్బకొట్టారు. నిరుడు ఇదే సీజన్‌లో క్వింటాకు రూ.22 వేల చొప్పున వెచ్చించిన ఖరీదుదారులు.. ఈ ఏడాది సీజన్ నాటికి ధరలను అమాంతం తగ్గించారు. ఖరీదుదారుల వ్యూహానికి ధరలు నేలచూపులు చూస్తుండడంతో ఎర్ర బంగారం రైతులు బోరుమంటున్నారు. నిరుడు క్వింటా మిర్చిని రూ.22 వేల నుంచి రూ.23 వేల మధ్య కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఈ పంట సాగుకు ఆశలు పెంచుకున్నారు. ఈ ధర మరికొంత పెరుగుతుందేమోనని కొందరు రైతులు కోల్డ్ స్టోరేజీల్లో భద్రపర్చుకున్నారు. ఇప్పుడు ధరలు దారుణంగా తగ్గడంతో నెత్తీనోరూ బాదుకుంటున్నారు గత సీజన్ వరకు మిర్చి ధర 21వేలకు పైగా పలికింది. అయితే.. సడెన్‌గా 13 వేలకు పడిపోవడం రైతులకు షాకిచ్చింది. అంతేకాదు క్వాలిటీ లేదంటూ కొన్ని చోట్ల తొలి కోత కాయ కూడా 10 వేలు నుంచి 12 వేలకే అడుగుతున్నారు. దాంతో మహమ్మారి తెగుళ్ల నుంచి పంటను కాపాడుకున్న మిర్చి రైతులు లబోదిబోమంటున్నారు. ధర పతనంతో ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే.. వైసీపీ అధినేత జగన్.. గుంటూరు మిర్చి యార్డ్‌ను సందర్శించడం కాకరేపింది. మిర్చి రైతులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరాకు సుమారుగా రూ.లక్ష పైగా పెట్టుబడి పెట్టారు. స్థానికంగా కూలీల కొరత ఏర్పడటంతో ఇతర రాష్ట్రాల నుంచి వాహనాల్లో కూలీలను తెప్పించుకొని మరీ మర్చి పంటలు కోశారు. మిర్చి తోటల వద్ద కూలీలకు అన్ని సౌకర్యాలూ కల్పించారు. ఇలా మిర్చి కోతలకే ఎకరానికి సుమారు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. కానీ.. ఇంతలా శ్రమించి మిర్చిని కోసి మార్కెట్‌కు తీసుకెళ్తే ధరలు మాత్రం దారుణంగా పతనమై కన్పిస్తున్నాయి. నాణ్యతను బట్టి బహిరంగ మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో మిర్చి రైతుకు కంటతడి తప్ప మరేమీ లేకుండా పోతోంది. మరుసటి ఏడాది వరకూ కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచుదామంటే ఇప్పుడు పెట్టుబడులు పూడే మార్గం కన్పించడం లేదు. పైగా నిరుటి అనుభవం దృష్ట్యా అప్పటి ధర ఎలా ఉంటుందోనన్న అనుమానాలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు రైతులు ఇదే ధరలకు తెగనమ్ముకుంటుండగా.. మరికొందరు రైతులు మాత్రం తమ పంటను కల్లాల్లోనే నిల్వ ఉంచుకొని ధరల పెరుగుదల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా.. మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జగన్. 13వేల ధరతో మిరప రైతులకు పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పంటలకు మద్దతు ధరలు కల్పించాలని.. లేనిపక్షంలో రైతుల తరపున పోరాటాలకు దిగుతామని జగన్ హెచ్చరించారుఇక.. రైతుల ఆందోళనలతో మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. మిర్చి రైతులను ఆదుకోవాలంటూ కేంద్రానికి లేఖ రాశారు. ధరల స్థిరీకరణ నిధి కింద రేటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ఏపీలో మిర్చి పంటలు దెబ్బతిన్నాయని.. మిర్చి రైతుల సమస్యను ప్రత్యేక కేసుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే.. ఢిల్లీ పర్యటనలో మిర్చి రైతుల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. మరోవైపు.. మిర్చి రైతుల విషయంలో జగన్ కామెంట్స్‌పై ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రియాక్ట్ అయ్యారు. జగన్ తీరు కరెక్ట్ కాదని.. మిర్చికి మద్దతు ధర పెడితే అంతకుమించి రేటు పలకదని గుర్తుంచుకోవాలన్నారు. మిర్చి రైతుకు ఎక్కువ మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని.. కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు.

# అరెస్టులకు సిద్ధంగా ఉండండి

విజయవాడ : వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ నేతలకు కీలక సందేశం ఇచ్చినట్లయింది. మిగిలిన నేతలు కూడా జైలుకు వెళ్లే అవకాశాలు లేకపోలేదని, మానసికంగా సిద్ధమవ్వాలని కూడా ఆయన పరోక్షంగా చెప్పినట్లయింది. నిన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించేందుకు విజయవాడ జిల్లా జైలుకు వచ్చిన ఆయన మాట్లాడిన మాటలు ఈ సంకేతాలు పంపినట్లయింది. కొడాలి నాని, దేవినేని అవినాష్ పేర్లను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించి చంద్రబాబు, లోకేష్ లు వీరి అరెస్ట్ లకు కూడా సిద్ధపడతారని చేసిన కామెంట్స్ ఇప్పుడు పార్టీలోనే కాదు బెజవాడ రాజకీయాల్లోనూ చర్చనీయాంశమయ్యాయి. సొంత సామాజికవర్గం నేతలు తమకు మద్దతు ఇవ్వకపోతే చంద్రబాబు ఊరుకోరని, అరెస్ట్ చేస్తారని జగన్ అన్నారంటే తర్వాత లిస్ట్ లో వీరిద్దరూ ఉన్నట్లేనని పార్టీ నేతలు కూడా దాదాపుగా ఫిక్స్ అయినట్లే కనపడుతుంది.. అయితే అరెస్ట్ అవ్వడం వంటివి సాధారణంగానే చూడాలని జగన్ పర్యటనలో కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు కూడా అదే అర్థం చెబుతున్నాయి. అంటే తాము అరెస్ట్ కు సిద్ధంగా ఉన్నామని వారు చెబుతున్నారు. తాను యాక్టివ్ గా లేనని ప్రచారం జరుగుతుందని, అజ్ఞాతంలోకి వెళ్లానని కొందరు పనిగట్టుకుని సోషల్ మీడియాలో, ప్రధాన మీడియాల్లో వార్తలు పోస్టు చేస్తున్నారని, కానీ అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా ఎలా ఉంటామని ఆయన ప్రశ్నించారు. తన చుట్టూ ఉన్న న్యాయవాదులను చూపించి వీరున్నారుగా వారు చూసుకుంటారులే అని అన్నారు. రెడ్ బుక్ అనేది తాను చూడలేదని, అయినా ఏ బుక్కు తమను ఏం చేయలేమని, తాము జగన్‌ను వదిలి వేరే పార్టీలోకి అడుగు పెట్టే ప్రసక్తి లేదని కొడాలి నాని స్పష్టం చేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్ కూడా నిందితుడిగా ఉన్నారు. అవినాష్ పై కేసు నమోదు చేసిన పోలీసులు లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు. దేవినేని అవినాష్ గత ఎన్నికలకు ముందు టీడీపీ నుంచి వైసీపీలోకి చేరి విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అవినాష్ తండ్రి దేవినేని నెహ్రూ పేరిట ఉన్న రహదారికి తిరిగి మహానాడు రోడ్డుగా ప్రభుత్వం నామకరణం చేసింది. ఇలా దేవినేని అవినాష్ విషయంలో కొంత అధినాయకత్వం ఆగ్రహంతో ఉందని, త్వరలోనే ఆయన కూడా అరెస్ట్ అవుతారని జగన్ చెప్పకనే చెప్పినట్లయింది. దీంతో బెజవాడ వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పడంతో దేవినేని కూడా రెడీ అవ్వాల్సిందే. . వీరే కాదు వైసీపీలో కీలక నేతలు, గత ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారితో పాటు సామాజికవర్గంగా బలంగా ఉన్న నేతలను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేస్తుందని వైసీపీ నేతలు ముందుగానే అంచనా వేసుకున్నారు. అందుకు తగినట్లుగానే వారు మానసికంగా సిద్ధమయ్యారు. నందిగం సురేష్ తో మొదలయిన అరెస్ట్ ల పర్వం ఇక ఆగదని కూడా తెలుసు. అందుకు రెడీ అయిపోవడం మంచిదన్న భావనకు వచ్చారు. అరెస్టయి జైలుకు వెళ్లి వస్తే సానుభూతి వస్తుందని, తమకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఆ నియోజకవర్గంలో ఖచ్చితంగా దక్కుతుందని కూడా నేతలు సిద్ధమవుతున్నారు. అందుకే నాలుగు గోడల మధ్య నాలుగైదు నెలలు ఉంటే పోయేదేముంది? అన్న భావనకు వచ్చినట్లే కనపడుతుంది.

# ఎట్టకేలకు ప్రభల తీర్థానికి గుర్తింపు

కాకినాడ : నాలుగు శతాబ్దాల నాటి ఉత్సవమది. ఎన్నో తరాల నుంచి సంప్రదాయంగా కొనసాగిస్తోన్న మహోత్సవం. నేటికీ ఏ మాత్రం తగ్గని భక్తిపారవశ్యం. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా జరిగే తీర్థమహోత్సవం. అదే జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే ఈ ప్రభల తీర్థమహోత్సవం ఎంతో ప్రత్యేకం. పచ్చని తీవాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమ నేలపై జరిగే ఈ వేడుక చూసేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలి వస్తారు. అద్భుత ఘట్టం కోసం ఎదురు చూస్తు ఉంటారు. ఇప్పుడు ఈ ఉత్సవం రాష్ట్ర పండుగగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్మన్ పి.తేజస్వి ఈ మధ్య సమావేశమయ్యారు. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించాలని ఓ నివేదిక అందించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు ఆమె తెలిపారు. దీనిపై కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంబాజీపేట మండల పరిధిలోకి వచ్చే జగ్గన్నతోట కేవలం ఖాళీ కొబ్బరి తోట మాత్రమే. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కనుమ రోజున జరిగే ఈ వేడుకకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. ఏకాశ రుద్రులుగా పిలిచే ప్రభలు అక్కడికి తరలిరాగా వారిని సమావేశపరిచి తిరిగి వెళ్లిపోవడమే ఈ తీర్థమహోత్సవంలోని ప్రధాన ఘట్టం. కేవలం తీర్థమహోత్సవం రోజునే అక్కడ ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు తరలి వస్తారు. ఇది నాలుగు శతాబ్దాలుగా జరుగుతుండగా ఇక్కడికి తీసుకువచ్చే ప్రభలను భుజాలపై మోసుకురావడం, పంటచేలు, కౌశిక కాలువలను దాటించుకుంటూ రావడం మరో ప్రత్యేకం.. మకర సంక్రమణ ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో కనుమ నాడు కోనసీమలోని మొసలిపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల సమాగమం ప్రాచీనమైనది. ప్రాచీన కాలంలో మొట్టమొదటిగా ఈ తోటలోనే ఈ పదకొండు గ్రామాల రుద్రులు సమావేశమయ్యారని ప్రతీతి. ఈ తోటలో ఏ విధమైన గుడి గానీ, గోపురం గానీ ఉండదు. ఇది పూర్తిగా కొబ్బరితోట. ఈ ఏకాదశరుద్రులు సంవత్సరానికి ఒకసారి ఇక్కడ సమావేశం అవ్వడంతో ఈ తోట విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఏకాదశరుద్రుల కొలువు. హిందూధర్మశాస్త్రాల ప్రకారం.. ఏకాదశరుద్రులు ఒక్కచోటకొలువు తీరేది ప్రపంచం మొత్తం మీదా ఒక్కచోటే అదీ వేదసీమ అయినటువంటి కోనసీమలోనే అంటారు. లోక కల్యాణార్థం ఈ పదకొండు గ్రామాల శివుళ్లు జగ్గన్నతోటలో సమావేశమై లోక విషయాలు చర్చిస్తారని ప్రతీతి. సుమారు 425 సంవత్సరాల క్రితం నుంచి ఈ సంప్రదాయం ఉందనీ తీవ్రమైన పరిస్థితులు వచ్చిన 17వ శతాబ్దంలో ఈ 11 గ్రామాల రుద్రులు ఈ తోటలోనే సమావేశమై లోక రక్షణ చేపట్టారని అంటారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతీ ఏటా కనుమ రోజు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ రుద్రులను ఒక్కచోట చేర్చుతారు ఈ గ్రామస్తులు. సంస్థానదీశులైన శ్రీరాజావత్సవాయి జగన్నాథమహారాజుకు చెందిన ఈ తోట జగ్గన్నతోట అనే పేరుతో స్థిరపడింది. జగ్గన్నతోట ప్రభల తీర్థానికి అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ఉత్సవ్' విభాగంలో ఈవెంట్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో స్థానం దక్కింది. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభల తీర్థం విశిష్టతపై ప్రధాని నరేంద్ర మోదీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ శెఖావత్‌కు లేఖ రాయగా, కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఈ గుర్తింపునిచ్చింది. 2023 జనవరి 26న గణతంత్ర వేడుకల్లోనూ ఏకాదశ రుద్రప్రభల నమూనాను ఏపీ తరపున శకటంగా ప్రదర్శించారు.

# జగన్ ధైర్యం ఏమిటో...

గుంటూరు : వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు మళ్లీ ఇబ్బందులు తప్పవా? ప్రజల్లో సానుభూతి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారా? ఏదో విధంగా జైలుకి వెళ్లాలని నిర్ణయించుకున్నారా? కావాలనే పోలీసులను ఆయన బెదిరించారా? బెయిల్‌పై వున్న జగన్ ఈ విధంగా మాట్లాడడం కరెక్టేనా? ఎందుకు జగన్ సహనం కోల్పోయారు? దీనిపై కూటమి సర్కార్ ఆలోచన ఎలా ఉంది? కేసు నమోదు చేసేందుకు రెడీ అవుతోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ అధినేత జగన్ గురించి పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేదు. ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. ఏదైనా విషయంపై రియాక్టు అయ్యేటప్పుడు కాస్త ఆలోచించి మాట్లాడాలి. తేడా వస్తే ఆయనకు ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే అక్రమాస్తుల కేసులో బెయిల్‌పై ఉన్నారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ వేస్తే, తక్షణమే బెయిల్ రద్దవుతుంది. అందుకే మీడియా ముందుకొచ్చిన ప్రతీసారీ జగన్ జాగ్రత్తగా మాట్లాడాలని చెబుతున్నారు కొందరు నేతలు. వైసీపీ వ్యవహారాలను గమనించిన కొందరు నేతలు, ఏదో విధంగా జైలుకి వెళ్లాలనే ఆలోచనలో జగన్ ఉన్నట్లు చెబుతున్నారు. జైలుకి వెళ్తే దాని ద్వారా సింపథీ క్రియేట్ అవుతుందని, ప్రజలు తమవైపు మొగ్గు చూపుతారని అంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు ఆయన ఓపెన్ వార్నింగ్ ఇస్తున్నారని అంటున్నారు. బెంగుళూరు నుంచి విజయవాడ వచ్చారు వైసీపీ అధినేత జగన్. ఆ తర్వాత ములాఖత్‌లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కలిశారు. వారిద్దరి మధ్య ఏం జరిగిందన్న విషయం కాసేపు పక్కనబెడదాం. బయటకు వచ్చిన తర్వాత జైలు బయట మీడియాతో మాట్లాడారు జగన్. ఈ క్రమంలో పోలీసు అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. తమ టోపీపై ఉండే మూడు సింహాలకు పోలీసులు సెల్యూట్ చేస్తే బాగుండేదన్నారు. నాయకులకు అధికారులు తలవంచడం సరైన పద్ధతి కాదన్నారు జగన్. తమ నాయకులపై అక్రమ కేసులు పెట్టిన అధికారులను.. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బట్టలూడదీసి నిలబెడతామన్నారు. ఏ ఒక్కర్నీ వదలబోమని పలుమార్లు పదే పదే హెచ్చరించారు. రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతలున్నా లాక్కొస్తామని వ్యాఖ్యానించడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలుస్తోంది. వల్లభనేని వంశీ కేసు విచారణ జరుగుతోంది. ఇలాంటి సమయంలో అధికారులను మాజీ సీఎం ఈ విధంగా వార్నింగ్ ఇవ్వడం అధికారులకు బెదిరించడమేనని అంటున్నారు. దీనిపై కొందరు పోలీసు అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారులను బెదిరింపుల కింద జగన్‌పై కేసు నమోదు చేస్తే ఎలా ఉంటుందని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు టీడీపీ నేత ఒకరు చెప్పారుగతంలో వైసీపీ కార్యాలయంలో మీడియా మాట్లాడిన జగన్, అప్పటి తిరుపతి ఎస్పీని సుబ్బరాయుడ్ని ఇదే విధంగా హెచ్చరించారని అంటున్నారు కూడా. జగన్ బయటకు వచ్చిన ప్రతీసారి ఈ విధంగా వార్నింగ్ ఇస్తే తాము ఉద్యోగాలు చేయలేమని అంటున్నారు. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. న్యాయ నిపుణులతో ప్రభుత్వం సంప్రదింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. రేపో మాపో జగన్‌పై కేసు నమోదు చేయడమా అనే దానిపై క్లారిటీ రావచ్చని అంటున్నారు. జగన్ మాటలపై సీబీఐ సైతం ఫోకస్ చేసిందని అంటున్నారు.

# పల్లె సీమల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట

రాయచోటి : పల్లె సీమల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాలలో ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. గురువారం సంబేపల్లి మండలం, దుద్యాల గ్రామం, పెద్దజంగంపల్లెలో 10, లక్షలతో మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించి వారి సంక్షేమానికి బాటలు వేయడం జరుగుతోందన్నారు. గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. పెద్దజంగంపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నేడు భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పెద్ద జంగంపల్లి గ్రామ ప్రజలు మంత్రివర్యులకు పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రివర్యులు కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సంబేపల్లి మండలం, దుద్యాల గ్రామం, పెద్ద జంగంపల్లికు చెందిన రమణయ్య ప్రమాదవశాత్తు కాలు ఫ్యాక్చర్ కావడంతో ఆయన వైద్య ఖర్చులకు సంబంధించి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూరమణయ్య మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ఆయనకు తెలిపారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రామాపురం మండలం, నడిగడ్డపల్లెలో 14 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని దీంతో రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. రామాపురం మండలంలోని నడిగడ్డపల్లెలో 14 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రామాపురం మండలం, రామాపురం టౌన్ కు చెందిన టిడిపి నాయకులు అయోధ్యపురం పట్టాభిరెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లి తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు రామాపురం టౌన్ కు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఇందులో భూ సమస్యలు ఎక్కువగా రాగా అక్కడే ఉన్న తాసిల్దార్ కు సమస్యలు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని ఆయనకు సూచించారు. అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను మంత్రి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రామాపురం మండలం, రామాపురం టౌన్ లో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఇందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు రామాపురం మండల ప్రజలు పూల బొకే లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా అన్నమయ్య జిల్లాలో ప్రజలు వివిధ సమస్యలపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

# వైసీపీ నేతల అసంతృప్తి రాగం

అనంతపురం : మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఫస్ట్ టైమ్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి టార్గెట్‌గా తమ పార్టీ నేతలు చేసిన కామెంట్స్‌ను..టీడీపీ అస్త్రంగా మల్చుకుందని అన్నారు. చంద్రబాబు కంటతడి పెట్టుకోవడంతో ఆ ఇష్యూను సానుభూతిగా మల్చుకోవడంలో కూటమి సక్సెస్ అయిందని కేతిరెడ్డి చెప్పుకొచ్చారు. ఇక మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ వేళ మరో నేత వాయిస్ రేజ్ చేశారు. ఏకంగా బ్లాసింగ్ కామెంట్స్ చేశారు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వాసుపల్లి గణేష్. తమ పార్టీ నేతలు ప్రత్యర్థులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం వల్లే గత ఎన్నికల్లో ఓడిపోయామంటున్న వాసుపల్లి..విజయసాయిరెడ్డి మాదిరిగా వల్లభనేని వంశీ, కొడాలి నాని కూడా పార్టీని వీడి వెళ్లిపోతే మంచిదన్నట్లుగా మాట్లాడారు. మాజీమంత్రి రోజా ఆచితూచి మాట్లాడితే బెటర్ అని సూచించారు. విజయసాయిరెడ్డి పార్టీని వీడటం శుభసూచకమన్న వాసుపల్లి..ఆయన ఇచ్చిన తప్పుడు సమాచారం వల్లే ఉత్తరాంధ్రలో పార్టీ ఓడిపోయిందంటున్నారు. పార్టీ కార్యకర్తల సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాల్సిన సాయిరెడ్డి..పార్టీకి సమస్యగా మారారని గుర్తు చేస్తున్నారు. సాయిరెడ్డి జగన్‌ను మిస్ గైడ్ చేశారని చెప్పారు. సాయిరెడ్డి వల్లే రుషికొండ ప్యాలెస్ కట్టాల్సి వచ్చిందన్నారు. కొడాలి నాని, వంశీ పార్టీకి డేంజర్‌గా తయారయ్యారని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి రోజా ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. వ్యక్తిగతంగా ఎవరినీ టార్గెట్ చేయొద్దన్నారు వాసుపల్లి. 9 నెలలుగా కూటమి ప్రభుత్వాన్ని చూస్తున్నామని, ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం లేదని చెప్పుకొచ్చారు. వల్లభనేని వంశీ అరెస్టు సమయంలో వాసుపల్లి చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ఇలా వైసీపీ లీడర్లు..సొంత పార్టీ నేతలపై చేస్తున్న వ్యాఖ్యలు సంచలనంగా మారుతున్నాయి. ఒకరి తర్వాత మరో నేత..అసంతృప్తి గళం వినిపించడం వెనుక చాలా కారణాలు ఉన్నాయట. వ్యక్తిగతంగా గతంలో తమకు పార్టీలో అన్యాయం జరిగిందనుకున్న నేతలు..ఇప్పుడు విపక్షంలో అపోజిషన్ వాయిస్ వినిపిస్తున్నారట. ఇక ఎంత చెప్పినా వినలేదని..అందువల్లే నష్టపోయామని బాధ పడుతున్నవాళ్లు ఉన్నారట. మరికొందరు నేతలు మాత్రం సొంత పార్టీ నేతల తప్పిదాలను ఎత్తిచూపి..కూటమికి దగ్గరయ్యే ప్లాన్ చేస్తున్నారట. ఈ లిస్ట్‌లో కేతిరెడ్డి, వాసుపల్లి ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. కేతిరెడ్డి జనసేనలోకి వెళ్తారన్న టాక్ వినిపించింది. ఆయన సూటిగా, సుతిమెత్తగా, సున్నితంగా అపోజిషన్ వాయిస్ వినిపించడంతో..జంపింగ్‌కు దారి వెతుక్కుంటున్నారన్న ప్రచారం జరిగింది. వాసుపల్లి గణేష్ కూడా అదే లిస్ట్‌లో ఉన్నారట. వైసీపీలో చేరినప్పటి నుంచి వాసుపల్లికి అవమానాలే ఎదరయ్యాయట. విశాఖ సౌత్ నియోజకవర్గంలో మరో నేతను విజయసాయిరెడ్డి ప్రోత్సహిస్తున్నారని గతంలోనే ఆగ్రహం వ్యక్తం చేశారు వాసుపల్లి. సాయిరెడ్డి రాజీనామాపై వైసీపీ సాఫ్ట్‌గా మాట్లాడితే వాసుపల్లి మాత్రం వైలెంట్‌గా రియాక్ట్ అయ్యారు. ఆయన కూడా బీజేపీ తీర్థం పుచ్చుకుంటారని టాక్ నడుస్తుంది. ఇలా వైసీపీ నేతలు మేలుకొలుపు రాగం ఎత్తుకోవడం వెనుక ఏదో ఒక ప్లాన్ ఉందన్న చర్చ నడుస్తోంది. తాము కష్టపడి పనిచేసినా..అధినేతతో పాటు కొందరు నేతల తీరు వల్లే ఓడిపోయామని బాధ పడుతున్నవాళ్లు కొందరు ఉన్నారట. ఇక అపోజిషన్‌లో ఉండలేక.. అధికార కూటమి వైపు మొగ్గు చూపుతున్న లీడర్లు మరికొందరు. అందుకే వైసీపీ నేతలు సరికొత్త రాగం ఎత్తుకున్నారన్న టాక్ వినిపిస్తోంది. అయితే వల్లభనేని వంశీ అరెస్ట్ వేళ వాసుపల్లి చేసిన కామెంట్స్ అయితే కాక రేపుతున్నాయి. వంశీని వెనకేసుకొస్తూ వైసీపీ నేతలు స్టేట్‌మెంట్లు ఇస్తుంటే..అదే పార్టీకి చెందిన వాసుపల్లి మాత్రం స్ట్రాంగ్ వాయిస్ వినిపించడం హాట్ టాపిక్ అవుతోంది. ఇలా స్టేట్‌మెంట్లు ఇస్తున్న నేతలను వైసీపీ అధిష్టానం కంట్రోల్ చేస్తుందా..లేక లైట్ తీసుకుంటుందా అనేది వేచి చూడాలి.

# పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- ప్రచారంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి : ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినే గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన మండలంలోని అల్మాజిపూర్, మల్కాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి సామెల్, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, అల్మాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మాధవిదత్తు, వెల్లుట్ల సంతోష్ కుమార్ తదితరులున్నారు..

# వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే మర్రి,కార్పొరేటర్



మల్కాజిగిరి,ఫిబ్రవరి21,(ప్రజా కలం ప్రతినిధి) గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి,గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు.శుక్రవారం మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ అధికారులతో వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని నీటి సరఫరా మరియు నీటి సమస్యలపై మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల, బస్తీలలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు మరియు పాడైపోయిన బోర్ లను మరమ్మతులు చేయాలని అధికారులకు తెలిపారు. వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్,డి జి ఎం ఆశ్రిత,మేనేజర్ నవీన్,రాము యాదవ్,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్,ఆకుల నర్సింగ్ రావు,నాయకులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేత



కూకట్ పల్లి, ఫిబ్రవరి 21, ప్రజా కలం ప్రతినిధి:కూకట్ పల్లి నియోజక వర్గంహౌవివేక్ నగర్హౌలో నివాసం ఉంటున్నహౌవనరస యాదగిర (50) మోకాళ్ళ నొప్పితో బాధపడుతు పంజాగుట్ట లోని నిమ్స్ హాస్పిటల్ లోహౌచేరారు. వైద్యులు మోకాలికి బైపాస్ సర్జరీ చేయవలసిందిగా సూచించడం తో వారు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యలయంలో సంప్రదించగా నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ద్వారాహౌముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయించారు. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ ఓ సి లక్ష యాభై వేల రూపాయలు మంజూరు అవగా ఆ లెటర్ ను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీహౌఇన్చార్జ్ బండి రమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు (జీవీఆర్) చేతుల మీదగా యాదగిరి మనవరాలు రీతు కి అందించడం జరిగింది. ఈ సందర్భంగాహౌరీతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హౌబండి రమేష్ మరియు జీవీఆర్ లకుహౌకృతజ్ఞతలు తెలియజేశారు.

# వందల సంఖ్యలో కోళ్లు మృతి

- ఆదుకోవాలని రైతు వేడుకోలు

రాజన్న సిరిసిల్ల : చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో రమేష్ రావు అనే వ్యక్తి 14 ఏళ్లుగా కోళ్ల ఫారం తో జీవనోపాధి పొందుతున్నాడు. రైతుకు చెందిన కోళ్లు వారం క్రితం ఫామ్లో మూడు రోజుల వ్యవధిలో 2500 కోళ్లు మృత్యువాత పడ్డాయి. వారం రోజుల క్రితం రైతు రమేష్ రావు రోజు మాదిరిగానే కోళ్ల ఫారం కు వెళ్లి చూడగా వందల సంఖ్యలో కోళ్లు మృతి చెంది కనిపించాయి. దీంతో వాటిని ట్రాక్టర్ లో తీసుకెళ్లి గ్రామానికి దూరంగా పడేసినట్లు పేర్కొన్నారు. 35 రోజుల వ్యవధిలో కోళ్లు మొత్తం మృతి చెందడంతో నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. మండలంలోని ఇతర గ్రామంలో కూడా కొన్ని కోళ్ల ఫామ్ లో కూడా కోళ్లు మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. భారీ స్థాయిలో కోళ్లు చనిపోతుండడంతో ఇవి బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోతున్నాయా లేక ఇంకా ఏదైనా వైరస్ సోకిందా అన్నట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే కాప్రా ప్రెస్ క్లబ్ లక్ష్యం

- ప్రతి సభ్యునికి 5 లక్షల వ్యక్తిగత భీమా
- ప్రతి నెల జర్నలిస్టుల సాధక బాధకాలపై సమావేశం
- అధ్యక్ష కార్యదర్శులుగా పటేల్ నరసింహ,కిరణ్ కుమార్



మల్కాజిగిరి,ఫిబ్రవరి21,(ప్రజా కలం ప్రతినిధి)

జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్(489/2020)కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ,కిరణ్ కుమార్ లు అన్నారు. సీనియర్ జర్నలిస్టులు బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్ ల అధ్యక్షతన శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకొని సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పడిన కాప్రా ప్రెస్ క్లబ్ ను కొందరు తమ వ్యక్తిగత,స్వార్థ ప్రయోజనాలకి వినియోగించుకుంటున్నారని పలువురు జర్నలిస్టులు విమర్శించారు.ఈ సమావేశంలో కాప్రా ప్రెస్ సభ్యులై ఉండి పనిచేస్తున్న జర్నలిస్టులకు ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత భీమా తీసుకు రావాలని నిర్ణయించారు.అదే విధంగా కాప్రా ప్రెస్ క్లబ్ కు 5 లక్షల రూపాయల వరకు కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించారు.కాప్రా ప్రెస్ క్లబ్ పరిధిలోని జర్నలిస్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని,ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని సాధక బాధకాలపై చర్చించుకోవాలని పలువురు జర్నలిస్టులు నూతన కమిటీకి సూచించారు.కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీలో అధ్యక్షులు పటేల్ నరసింహ యాదవ్ (నవతెలంగాణ),ఉపాధ్యక్షులు జి.రోజారాణి, వెంకటాపురం రవి,దిలీప్ కుమార్,ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్ రావు (విజన్ ఆంధ్ర),సహాయ కార్యదర్శిలు డి.శ్రీనివాసరావు,జి.కె.ఆంజనేయులు,కోశాధికారి యాటరాజు,కార్యవర్గ సభ్యులుగా గంగికృష్ణ,వి.రామచంద్ర మూర్తి,ఎన్.నరేష్ నాయి,సలహాదారులుగా బెలిదే అశోక్, ఎంపల్లి పద్మారెడ్డి,గుమ్మడి హరిప్రసాద్,ముత్యం ముఖేష్ గౌడ్,జి.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా సర్వసభ్య సమావేశం ఎన్నుకున్నారు.త్వరలోనే కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన కమిటీని ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం చేపట్టాలని అందుకు అతిధులుగా ఎంపీ,ఎమ్మెల్యే,పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల సభ్యులు,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులను ఆహ్వానించాలని నిర్ణయించారు

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి

- రాష్ట్ర డిప్యూటీ సీఎం కు డిబిఎఫ్ నేత శంకర్ వినతి



గజ్వేల్:21ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని రాష్ట్ర డిప్యూటి సిఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కు బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారంనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూడి సియం ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు 2024- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని చెప్పారు .అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాల లో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో, సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు.

# జర్నలిస్టులు దేశాభివృద్ధిలో భాగం కావాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్



గజ్వేల్:21 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

జర్నలిస్టులో దేశ అభివృద్ధిలో భాగం కావాలని జర్నలిస్టులు ఎప్పుడు నిజాలే చెప్పాలని కేంద్ర హెూం సహాయం మంత్రి బండి సంజయ్ అన్నారు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ 2025 డైరీ క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడినా ఆయన నిజాలు మాట్లాడిన జర్నలిస్టులను కెసిఆర్ ప్రభుత్వం నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన సంగతి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన జర్నలిస్టును అధికారంలోకి రాగనే సహకారంతో కేసీఆర్ మాట్లాడడం వల్లే కెసిఆర్ కు తగిన శాస్తి జరిగిందన్నారు. రేవంత్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు రావలసిన హక్కుల ను ప్రభుత్వం కల్పించాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ జర్నలిస్టుల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల క్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు బిజెపి పాలిత ప్రాంతాల్లో చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులను ఎన్నికల్లో గెలిచే వరకే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని బిజెపి పార్టీ నాయకులు జర్నలిస్టులకు అండగా ఉండి జర్నలిస్టులకు రావలసిన హక్కులతో పాటు జర్నలిస్టుల శ్రేయస్ కొరకు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీనికి సవినయంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జర్నలిస్టులసంక్షేమం కొరకుఏ పోరాటానికైనా సిద్ధంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలిశెట్టి రమేష్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీగా మారిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

ఇల్లెందు : ఆయన ఒక మధ్యతరగతి సాధారణ కుటుంబంలో పుట్టారు. ఉన్నత చదువులు చదివి జిల్లా కలెక్టర్ అయ్యారు. విధి నిర్వహణలో భాగంగా ఉపాధి కూలీ పనులను పరిశీలించడానికి వచ్చారు. చూసి ఊరికే ఉండకుండా ఉపాధి కూలీలతో కలిసి పలుగు పట్టి మట్టిని తవ్వి, పారతో మట్టిని తట్టలో ఎత్తి మోశారు. ఆయనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ . గురువారం ఉదయం కలెక్టర్ జితేష్ పాటిల్.. టేకులపల్లి మండలంలోని సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి పలుగు పారా పట్టి పారం పాండు పనుల్లో పాల్గొన్నారు. స్వయంగా మట్టిని తట్టలోకి ఎత్తి దానిని మోశారు.


## వాటర్ వర్క్స్ డిజిఎంకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

మల్కాజిగిరి,ఫిబ్రవరి21,(ప్రజా కలం ప్రతినిధి)



నేరేడుమెట్ డివిజన్ పరిధిలోని సిబిఎన్ కాలనీలో మిషన్ భగీ రథ వాటర్ పైప్ లైన్ ద్వారా మంచినీరు వృధాగా పోవడంతో స్థానికులకు ఇబ్బందిగా ఉందని సమస్యను పరిష్కరించాలని కోరుతూ వాటర్ వర్క్స్ డిజిఎంను కలిసి శుక్రవారం వినతి పత్రం సమర్పించినట్లు బిఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు శివకుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మంచినీటి పైప్లైన్ ద్వారా నీ రు వృధాగా వెళ్ళడం,పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగా వారి సూచనల మేరకు అధికారులకు మెమోరండం ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ధరణి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీకాంత్,నరేష్ అనిల్,యాది తదితరులు పాల్గొన్నారు.

## జే ఎన్ టి యు హైదరాబాద్ నూతన వీసికి శుభాకాంక్షలు తెలియజేసిన ఓయూ విద్యార్థి నాయకులు




హైదరాబాద్,ఫిబ్రవరి21,(ప్రజా కలం ప్రతినిధి) ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి,ప్రొ.కిషన్ కుమార్ రెడ్డి హైదరాబాద్ జే ఎన్ టి యు నూతన వీసిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఆఫీసులో విద్యార్థి సంఘా నాయకులు కలసి పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఓయూ విద్యార్థి నాయకులు,రీసెర్చ్ స్కాలర్స్.. ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, టి ఎస్ పి జే ఎస్ సి ఫౌండర్ ప్రెసిడెంట్,వలిగొండ నరసింహ,తెలంగాణ నాయి బ్రాహ్మణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల రవి కుమార్,ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దుప్పల్లి అనీల్ మాదిగ,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌట గణేష్, ఎమ్మెస్ ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,జేఎన్టీయూ జేఎన్టీయూ ఎస్ ఎఫ్ విద్యార్థి నాయకులు కూరపాటి చందు తదితరులు.ఈ సందర్భంగా వీసీ.కిషన్ కుమార్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ కార్యక్రమం

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి21(ప్రజా కలం )

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శివ స్వాములు 41రోజు శివ దీక్షా పూర్తి చేసుకొని శివాలయం ఆవరణలో గురు స్వామి నూక%శీ% నగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. శివాలయం ఆవరణలో శివ నామ:స్వరణంతో మారు మ్రోగింది శివస్వాముల ఆటల పాటలతో జ్యోతిర్లింగ ఇరుముడి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ స్వాములు వెంకట రమణారెడ్డి రెడ్డి ని జంగయ్య గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ పడి పూజ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వాణి విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు

గజ్వేల్:21 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో వాణి విద్యాలయం వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మండల విద్యాధికారి కృష్ణ, ఆర్య సమాజ్ నల్ల సత్యదేవ్ పండిత్, ప్రముఖ మెజీషియన్ టీవీ ఆర్టిస్ట్ కొత్తపల్లి అర్జున్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాణి విద్యాలయం డైరెక్టర్ మధుబాబు విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ,వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాదృక్పథంతో పాఠశాలను కొనసాగిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడని, పాఠశాల యాజమాన్యం సిబ్బందికి అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత టీచర్ దేవగనిక శ్రీనివాస్, మాట్లాడుతూ వాణి విద్యాలయం 1986 లో స్థాపించబడి అందులో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని, అలాగే వాణి విద్యాలయం అప్పటినుండి దినదిన అభివృద్ధి చెందుతూ ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం వివిధ క్రీడలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వాణి విద్యాలయం డైరెక్టర్ సంగని మధు బాబు, ప్రిన్సిపాల్ సరళ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



## దోపిడి, ఆర్థిక, అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయం

- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ప్రపంచ మానవాళికి విముక్తి చూపించేది ఎర్ర జెండా మాత్రమేనని ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా షాపూర్ నగర్ పార్టీ కార్యాలయంలో పార్టీ 24వ జాతీయ మహాసభ రాజకీయ తీర్మానం ముసాయిదాను, పఠనం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ... చదువుతూ సమాజాన్ని మార్చాలని ప్రపంచంలో దోపిడి, పీడన ,వివక్షత, అణచివేత, ఆర్థిక సమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయంగా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది, అసమానతలు లేని సమాజం కమ్యూనిస్టు ప్రభుత్వంలో మాత్రమే ఉంటుందని వివరించారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనన్నారు, ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దేవదానం, పార్టీ నాయకులు మల్లారెడ్డి, ఆంజనేయులు, కే శీను, యాదవరెడ్డి, తిమ్మప్ప, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను నిర్లక్ష్యం చేయొద్దు

- నలంద కళాశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి : మాతృభాష అయిన తెలుగును నిర్లక్ష్యం చేయొద్దని నలంద కళాశాల ప్రిన్సిపాల్ సంగ్రామ్ నాయక్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని నలంద జూనియర్, డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషను నేర్చుకోవాలి కానీ, మన మాతృభాష అయిన తెలుగును నిర్లక్ష్యం చేయొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో ఎన్నో భాషలున్నా.. అందులో మాతృభాషా చాలా గొప్పదన్నారు. మాతృభాష తల్లితో సమానమని, పసికందుకు తల్లిపాలు ఎంత ముఖ్యమో.. విద్యార్థులకు మాతృభాష అంతే అవసరమని వివరించారు. మాతృభాషను మరువనంత వరకు విద్యార్థులు విజయాల బాటలో విహరిస్తారని అన్నారు. అనంతరం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాల విద్య సంస్థల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సరళిపై సమీక్ష

- పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ హైమారెడ్డి

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి : కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి ఎన్నికల ప్రచార సరళి పై శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జ్ హైమారెడ్డి పార్టీ శ్రేణులతో సమీక్ష






సమావేశం నిర్వహించారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆవెు మాట్లాడుతూ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమలై అంజి రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. పట్టభద్రులను కలుస్తూ ప్రచారం నిర్వహిస్తూ ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట్, లింగంపేట్, ఎల్లారెడ్డి పట్టణం, ఎల్లారెడ్డి రూరల్ లకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రతి మండలంలో నియమించిన 25 మంది ప్రబారీలు, పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మర్రి బాలకిషన్, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు నర్సింలు, పట్టణ అధ్యక్షులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకి, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, మహిళ మోర్చా అధ్యక్షులు సుజాత, బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, ప్యాలాల రాములు, జెపి, శంకర్,రమేష్, గణేష్, గజానంద్, సత్యం, బాలయ్య, అల్లం పండరి తదితరులు పాల్గొన్నారు...

## టీఎన్జీఓస్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్డీవో

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి : టీఎన్జీవోఎస్ ఎల్లారెడ్డి తాలూకా యూనిట్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం స్థానిక ఆర్డీవో మన్నే ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఎల్లారెడ్డి అధ్యక్షులు లచ్చిగారి మహిపాల్ కార్యదర్శి వి. శరణ్, కోశాధికారి యు.రవీందర్, వైస్ ప్రెసిడెంట్ లు రాజా గౌడ్, శ్రీకాంత్, మహిళా విభాగం అధ్యక్షులు వసంత లక్ష్మి, జాయింట్ సెక్రెటరీలు సంతోష్ రెడ్డి, అభినవ్ కుమార్, మహిళా సంయుక్త కార్యదర్శి స్వాతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, పబ్లిక్ సెక్రెటరీ శంకరయ్య, ఈసీ మెంబర్ లు ప్రశాంత్ కుమార్, శారద, శరత్ చంద్ర ప్రసాద్, రవీందర్, ముఖిద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లే జోన్, మదర్ ఫీడింగ్ రూము ప్రారంభించిన సైబరాబాద్ కమిషనర్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో శుక్రవారం ప్లే జోన్ అలాగే మదర్ ఫీడింగ్ రూము సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ మదర్ ఫీడ్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏందంటే కంప్లైంట్స్ గాని పోలీస్ స్టాఫ్ గాని ఎవరైనా తమ బిడ్డలకు పాలిచ్చే పరిస్థితి ఉన్నప్పుడు ఓపెన్ గా పాలు ఇవ్వడం కొంచెం ఇబ్బందికరంగా ఉంటుంది. కాబట్టి వారి కోసం ప్రత్యేకంగా ఒక రూమ్ లో ఏర్పాటు చేసి అక్కడ వారికి సౌకర్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దీని ద్వారా తల్లిని తల్లితనాన్ని గౌరవించడం, తల్లికి ప్రత్యేక స్థానం కల్పించడమే అన్నారు. ఈ ప్లేయర్ జోన్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏందంటే భార్యాభర్తల గొడవలు జరిగినప్పుడు అలాగే వేరే వివాదాలు జరిగినప్పుడు వారితోపాటు వారి పిల్లల్ని తీసుకొని వస్తారు, పోలీస్ స్టేషన్ కి వారు కంప్లైంట్ ఇస్తున్న సందర్భంలో విచారణ జరుగుతున్న సందర్భంలో పిల్లల అల్లరి జరగడం కావచ్చు లేకపోతే వాళ్ళ పేరెంట్స్ ను కౌన్సిలింగ్ చేస్తున్నప్పుడు ఆ పిల్లలు అక్కడే ఉన్నట్లయితే వారి ముందు వాళ్ళ పేరెంట్స్ ని మందలిచ్చినప్పుడు ఆ చిన్న లేత మనసులు ఇబ్బందులకు అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి ఆ సమయంలో వారిని ప్రత్యేకంగా ప్లే జోన్ లో పెట్టడం వల్ల వాళ్ళు ఆ ప్లేస్లో ఎంగేజ్ అయినప్పుడు వారి యొక్క తల్లిదండ్రులు విచారించడానికి వాళ్ల తల్లిదండ్రులతో మాట్లాడడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. కౌన్సిలింగ్ కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఇవి రెండూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో వీటి వల్ల మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమాల్లో బాలానగర్ జోన్ డిసిపి కే.సురేష్ కుమార్, ఏసిపి బాలానగర్ హనుమంతరావు, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, జీడిమెట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

- తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు

భూదాన్ పోచంపల్లిబీ ఫిబ్రవరి 21,( ప్రజా కలం ప్రతినిధి) పురపాలక కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పేరు ప్రఖ్యాతలు గాని నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే పోచంపల్లి మండల కేంద్రంలో కనీసం అత్యవసర వైద్య సేవలు లేవని అన్నారు పోచంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆరు పడకలు మాత్రమే ఉన్నాయని వైద్యులు సాయంత్రం సమయంలో అందుబాటులో ఉండకపోవడం వల్ల అత్యవసర వైద్య సేవల కోసం హైదరాబాద్ కు ప్రాణాలను వారి చేతిలో పట్టుకొని వెళ్లాల్సి వస్తుందని పోచంపల్లి లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండకపోవడం వల్ల మండల వ్యాప్తంగా ఉ



న్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ హైదరాబాద్ కు ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లి లక్షల రూపాయలను దారపోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .వెంటనే పోచంపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య ,వడ్డేపల్లి యాదగిరి, నాయకులు జంగారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతనంగా

## 8 శాఖలకు అనుమతులు మంజూరు

భూదాన్ పోచంపల్లి బీఫిబ్రవరి 21,( ప్రజా కలం ప్రతినిధి) పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు నూతనంగా ఎనిమిది శాఖల ఏర్పాటు కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతులు మంజూరు చేసిందని అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ సీఈవో సీత శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి, నల్గొండ , వనపర్తి, నకిరేకల్, నాగూర్ కర్నూల్, కోదాడ ,బడంగ్పేట్, జనగాం, శాఖల కోసం అనుమతులు మంజూర య్యాయని వారు తెలిపారు. దీంతో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ శాఖలు 22 గా మారనున్నాయని వారన్నారు. ప్రారంభించిన అనతి




కాలంలోనే ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు విస్తరణ కాబోతుందని అన్నారు. ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ బ్యాంకు అభివృద్ధి పదంగా ముందుకు తీసుకెళ్లడానికి సహకరిస్తున్న ఖాతాదారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నూతన శాఖల ఏర్పాటు కోసం పనులు మొదలు పెడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాల సుబ్రమణ్యం ,ఏల హరిశంకర్ , సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి ,కొండమడుగు ఎల్ల స్వామి ,బిట్టు భాస్కర్ , మాక్తల, తదితరులు ఉన్నారు.

## తగ్గుతున్న భూగర్భ జలాలు..

# ఎండుతున్న పంటలు..

### - వేసవి ప్రారంభంలోనే రైతన్నకు దెబ్బ

- సాగునీరందక ఎండుతున్న వరి, మొక్కజొన్న పంటలు - ఆందోళనలో రైతన్నలు







ఎల్లారెడ్డి ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి : వేసవి ప్రారంభంలోనే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయి. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంటలకు సరిపడా నీరు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి కళ్ళముందే సాగునీరు అందక పంటలు ఎండిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా కొందరు రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు 500 ఫీట్ల వరకు బోరుబావులు తవ్విస్తున్న నీరు రావడంలేదని వాపోతున్నారు. దీంతో అటు పంటలు ఎండిపోయి ఇటు నీళ్లు రాక బోరుబావులు ఫెయిల్ అయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు పుష్కలంగా వర్షాలు కురిసినా అకస్మాత్తుగా భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోరుబావులు సరిగా నీరు పోయడం లేదు. దీంతో రైతులు సాగు చేసిన పంటలకు సరిపడా నీరు అందక ఎండిపోతున్నాయి. ఎల్లారెడ్డి మండలంలో చాలా గ్రామాల్లో రైతులు రోజంతా బోరుబావుల వద్ద ఉంటూ గుంట గుంటకు పైపులు పెట్టి పారిస్తూ తమ పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయినా బోరు బావుల నుండి సరిపడా నీరు రాక చాలా పంట పొలాలు ఎండిపోతున్నాయి. దీనికి తోడు విద్యుత్ సమస్య కూడా తీవ్రంగా ఉందని పలువురు రైతులు వాపోతున్నారు.

**తగ్గుతున్న భూగర్భ జలాల వల్ల కలిగే సమస్యలు...**


భూగర్భ జలాలు అడుగంటడంతో జలాశయాలలో నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. చాలా గ్రామాల్లో ఇప్పుడే తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. మరోవైపు నీళ్లు లేక పంట పొలాలు ఎండు తున్నాయి. వ్యవసాయ బోర్లలో భూగర్భ జలాలు వేగంగా పడిపోతున్నాయి. అలాగే చెరువులు, కుంటల్లో నీరు అడుగంటి రోజురోజుకూ భూగర్భ జలాలు తగ్గుతున్నాయి.

## జగదీష్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి, ఫిబ్రవరి 21(ప్రజా కలం ప్రతినిధి) తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొల్లారం జగదీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయనను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యం, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు



## శామీర్ పేట్ తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజేయందర్రెడ్డి



శామీర్ పేట, ఫిబ్రవరి 21 ( ప్రజా కలం ప్రతినిధి ) : ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులను బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి తహాశీల్దార్ సూచించారు. శుక్రవారం శామీర్పేట తహాశీల్దార్ కార్యాలయాన్ని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే రికార్డు రూమ్ ఎలా ఉందని, పనితీరు ఎలా ఉందని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మండలం లోని రెవెన్యూ రికార్డుల వివరాలను తహాశీల్దార్ యాదగిరిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ రికార్డులను సక్రమంగా మేయింర్టెన్ చేయాలని, రెవెన్యూ ఫైళ్ళను పెండింగ్లో పెట్టకుండ ఎప్పటికప్పుడు క్లీయర్ చేయాలని అదనపు కలెక్టర్ తహాశీల్దార్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడిఎం శ్రావణ్, మండల డిప్యూటీ తహాశీల్దార్ సంయుక్త, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- పహిల్వాన్ పురంలో బేటీ బచావో,బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు




వలిగొండ ఫిబ్రవరి 21ప్రజాకలం:'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళ సాధికారత బృందం సభ్యులు అన్నారు. మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం బేటీ బచావో,బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలను మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ హర్ష,జెండర్ స్పెషలిస్ట్ నిఖిత మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లులు శ్రద్ధ వహించి లింగవివక్ష లేకుండా చూడాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట ప్రకారం నిషేదమని తెలిపారు. మహిళా హక్కులు,బాలిక విద్యపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో మహిళలకు ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ 1098 నెంబర్ పై అవగాహన కల్పించారు. అనంతరం జన్మనిచ్చిన చిన్నారి పేరు పైన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బాలమణి,ఆశ వర్కర్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 21 ప్రజా కలం ప్రతినిధి : ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ పట్టాపరుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామంలో ప్రచారం నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు చూడ సంజీవులు తెలిపారు.



తమ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పట్టభద్ర ఓటర్లైన చౌడేకరి రమేష్, పాలకుర్తి భార్గవ్ కుమారులను కోరారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

Corporate .Office : 1-7-998/3, 2nd floor, Dwarakamani Complex, Ram nagar, near Ramnagar 'X' Roads, Hyderabad-500020, Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com